
ఆధునిక పద్ధతిలో డిష్‌వాషింగ్ గురించి అన్ని విషయాలూ తెలుసుకోవాలని మీ కోరిక... కాని ఎవరిని అడగాలో తెలియదు.

పాత్రల్ని మరింత సులువుగా తోముకునే మార్గమేదైనా వుందా?




తప్పక వుంది చూడండి కొత్త **విమ్ డిష్‌వాష్ లిక్విడ్** తో, తోముకోవలసినవాటి సంఖ్యని బట్టి మూడు సులభమైన పద్ధతులున్నాయి

1) రోజు తోముకునేందుకు మోతాదు
ఒక గిన్నెడు నీటిలో, ఒక చెంచాడు లిక్విడ్ క్లీనర్ కలపండి ఆ మిశ్రమంలో ఒక స్పాంజ్‌గాని, స్క్రబ్బర్‌గాని ముంచండి పాత్రల్ని దాంతో తోమి, కడగండి



2) బోలెడు తోముకునేందుకు మోతాదు.
ఒక టబ్ లేదా బకెట్ నీటిలో (వెచ్చగా ఉంటే మంచిది) రెండు పెద్ద చెంచాల లిక్విడ్ క్లీనర్ కలపండి. మీ పాత్రలన్నీ అందులో ముంచండి. కాస్సేపటి తర్వాత వాటిని బయటికి తీసి, స్పాంజ్‌తో లేదా స్క్రబ్బర్‌తో తోమి, కడగండి



3) పరిమితంగా తోముకునేందుకు మోతాదు.
ఒకసారికి ఒకటి రెండు పాత్రలు తోముకోవాలంటే, ప్రతి పాత్రకీ **ఒకటి లేదా రెండు చుక్కల** లిక్విడ్ క్లీనర్, స్పాంజ్ లేదా స్క్రబ్బర్ మీద నేరుగా వేసి, దాంతో తోమి కడగండి

మరి పొదుపు మాట?



విమ్ డిష్‌వాష్ లిక్విడ్ లో, ఇతర క్వాలిటీ లిక్విడ్ క్లీనర్లకన్నా ఎంతో ఎక్కువ శుభ్రపరిచే శక్తివుంది పరీక్షల్లో తేలినదాని ప్రకారం, కేవలం **ఒక్క లీటర్ 10,000 కి పైగా పాత్రల్ని** శుభ్రపరుస్తుంది... తళతళలాడేలాగ!

మా పనిమనిషి వృధా చేస్తే?




విమ్ డిష్‌వాష్ లిక్విడ్ **అతి చిక్కటిది.** అంచేత మీరు చేయవలసిందల్లా, మీ పనిమనిషికి ఒక చెంచాడు లిక్విడ్ క్లీనర్ ఇచ్చి, దాన్ని పదింతల నీటిలో కలపమని చెప్పడమే నమ్మండి నమ్మకపోండి, మీరు రోజూ తోముకునేవాటి కోసం ఈ మాత్రం చాలు! పైగా ఈ పద్ధతిలో వున్న హాయి ఏమిటంటే, మీ పనిమనిషికి దీన్ని వృధా అవుతుందన్న బెంగ లేకుండా (ఒక చెంచాడు కాన్సంట్రేటెడ్ లిక్విడ్ గాని, లేదా మీరే దాన్ని నీటిలో కలిపిగాని) నిర్భయంగా ఇవ్వచ్చు!

ఇది కడిగితే సులభంగా వదిలిపోతుందా?




విమ్ డిష్‌వాష్ లిక్విడ్ చెదిరిపోయి, సులభంగా వదిలిపోతుంది— ఏమాత్రం మిగలదు అంచేత మీరు కొద్దిపాటి నీటితో ఎన్నో పాత్రలు కడుక్కోవచ్చు **నీటికి కొరతగా వున్న ప్రాంతాల్లో ఇదొక వరం!**

ఇది అన్ని రకాల పాత్రల్నీ శుభ్రపరుస్తుందా?




విమ్ డిష్‌వాష్ లిక్విడ్ ఎంత అనువైనదంటే, ఇది ఏ రకం **పాత్రనైనా** సరే శుభ్రపరుస్తుంది— విలువైన టేబుల్‌వేర్ మొదలుకొని పెద్దపెద్ద పాత్రల వరకూ అయితే, వాటిని శుభ్రపరిచే పద్ధతి మాత్రం వేరువేరుగా ఉంటుంది

విలువైన టేబుల్‌వేర్ కోసం: మీ చైనా, గాజు, పోర్సెలెయిన్, మెలామైన్, థెర్మోవేర్, నాన్-స్టిక్‌వేర్, స్టెయిన్‌లెస్ స్టీల్ కట్లరీ, డిషెస్ మొదలైనవాటి మీద విమ్ డిష్‌వాష్ లిక్విడ్ ని ఒక స్పాంజ్‌తో ఉపయోగించండి దీనిలోని శక్తివంతంగా శుభ్రపరిచే చర్య, వాటిని ఏమాత్రం గీతలు పడకుండానే తళతళలాడేలా చేస్తుంది




పెద్దపెద్ద పాత్రల కోసం: మీ ప్రెషర్ కుక్కర్, మూకుడు, ఫ్రయింగ్ పేన్, పాల కుక్కర్ మొదలైనవాటి మీద విమ్ డిష్‌వాష్ లిక్విడ్ ని ఒక స్క్రబ్బర్‌తో ఉపయోగించండి దీనిలోని శక్తివంతంగా శుభ్రపరిచే చర్య, స్క్రబ్బర్ రాపిడి— ఈ రెండూ కలిసి మాడుమరకల్ని, జిడ్డుని, అడుగంటి మాడిపోయిన ఆహారపు మిగుళ్లని వదలగొడతాయి

మీరు విమ్ డిష్‌వాష్ లిక్విడ్ గురించి ఇంకా ఏమైనా తెలుసుకోవాలనుకుంటే, మీ ప్రశ్నలని ఈ అడ్రస్‌కి పంపండి
విమలా సమజ్‌దార్, విమ్ డిష్‌వాష్ ఎడ్వయిజరీ సర్వీస్, పోస్ట్ బాక్స్ నం .409,
బొంబాయి-400 020



విమ్
డిష్‌వాష్ లిక్విడ్



ఒక్క చెంచాడు... తోమే పాత్రలు బోలెడు

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS VL 18 2317 TL

కాంచనమాల

31–8–90 నాటి సంచిక జయప్రద ముఖచిత్రంతో అత్యంత సుందరంగా వెలువడింది. ఆల్బరేషన్ కవిత, వేలుగారికి నచ్చిన జోకులు, అలాగే కాంచనమాల గురించిన వ్యాసం చాలా బాగున్నాయి. సంపాదకీయం ద్వారా హిందీ, ఇంగ్లీషుకు మధ్య పేచీలు చాలా చక్కగ తెలియచేసారు. మంచి కథలను అందించినందుకు మీకు నా అభినందనలు.

కొరబండి శ్రీనివాసరావు, ఒంగోలు.

ఇంగ్లీష్–హిందీ

31–8–90 సంచికలోని సంపాదకీయం– ఇంగ్లీష్ హిందీల మధ్య "పేచీ" లెందుకు? హిందీ భాషను బలవంతంగా

వీక్లీ పోస్ట్

దక్షిణ ప్రాంతవాసుల మీద రుద్ది 'భాషా జులుం' చేయవద్దన్న హెచ్చరిక నెహ్రూజీ కాలంలో నే స్పష్టంగా వినపడటంతో మన తొలి ప్రధానమంత్రి హిందీని, ఇంగ్లీష్‌ని అవసరమైనంత కాలం– ప్రజలు కావాలి అనుకున్నంత కాలం అధికార భాషలుగా కొనసాగిస్తామన్న హామీనీ అమలు చేసారు! చూశారా! ఆ నాటి నాయకులకు ప్రజలంటే ఎంత గౌరవం!– చక్కని సంపాదకీయం చదివామన్న తృప్తి కలిగింది.

కె. సి. బాబు,
నెల్లూరు.

(74 వ పేజీ చూడండి)

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా నొరులకునవి సేయకునికి పరాయణము పరమధర్మపథములకెల్లన్

THE ANDHRA PATRIKA
GROUP OF
MAGAZINES

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు

సంపుటము 83 సంచిక 4

14-9-1990

విడిప్రతి వెల నాలుగు రూపాయలు

శక సం.1912 భాద్రపదమాసం 23వ తేదీ



పదండి లోపలికి

ముఖచిత్రం :
వర్ధమానతార : "రమ్యకృష్ణ"

ఈ వారం ప్రత్యేకం:

పై వారం:
అందానికి అడ్డదారులున్నాయా? (వ్యాసం)

EDITORIAL ADVISER:
S RADHAKRISHNA

PRINTER & PUBLISHER
S NAGESWARA RAO

EDITORS
VEERAJI
M MADHAVA RAO

ASSOCIATE EDITORS:
POTLURI VENKATA RAO
Dr GUMMANURU RAMESH BABU

SUB-EDITORS:
P PRAMEELA
K S B TILAK
BHISETTY LAXMANA RAO

ARTISTS:
KASI
CHALAM

PRODUCTION & ADMINISTRATIVE MANAGER:
M TYAGARAJ

CIRCULATION MANAGER
S APPADORAI

ADVERTISEMENT MANAGER:
A NANDA KUMAR

Printed and Published by S NAGESWARA RAO for Nageswara Rao Estates Ltd, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003
Editorial Adviser S RADHAKRISHNA
Editor VEERAJI
Phones Business 61247, 61248, Editorial 75667

సంపాదకీయం

రైతులకు సహకార ఋణాలు!

"రైతు దేశానికి వెన్నెముక"- కాని ఆ వెన్నెముకకి యింకా సొంత బలం మీద నిటారుగా నిలబడే బలం లేదు. అందుకనే యిన్ని రకాల నూతన విధానాలు ఆవిష్కరింపబడ్డా- రైతు మాత్రం సామెత చెప్పినట్లు యేడవ నేర్చినప్పుడే వ్యవసాయం చేయగలుగుతున్నాడు 'సహాయ సదుపాయాలు అందజేసే యంత్రాంగానికి- అన్ని వ్యవస్థలలో మల్లే కొన్ని బలహీనతలుంటాయి. చేతులు "తడిపి"తేగాని రైతులకి ఎరువులైనా విత్తనాల "గింజ"లైనా "రూక"లైనా, చేతికి అందవు. అది చాలక యీతి బాధలు అతన్ని ఏటా పలకరించే బలవంతపు చుట్టాలు-ఈ కారణం చేత కుప్పలు కుప్పలుగా పండించినా రైతు- ఆ కుప్పలన్నీ తెప్పలమీద- యెగుమతి అయిపోయాక- చేజాచి ఋణం అడిగే స్థితిలో వుంటాడు ఈ రైతు అవసరాలను బలహీనతలను- బాగా వాడుకున్న నేర్పరి, రాజకీయ దురంధరుడు "తావూజీ"గా వాసికెక్కిన హర్యానా దేవీలాల్ గారు ఎన్నికలముందు రైతులకు సదుపాయాలిస్తామన్న నినాదం కన్నా యిచ్చిన ఋణాలను "మాఫీ" చేస్తాం అన్న నినాదమే బాగా ప్రేలుతుంది అని ఫ్రంట్ భాగస్వామ్య పార్టీలు "తావూ" దగ్గరనే నేర్చుకున్నాయి మొన్నటి ఎన్నికలలో రైతులకు యివ్వబడ్డ ఋణాల మాఫీ (నినాదం) వాగ్దానం బాగానే పనిచేసిందని చాలా మందికి తెలుసు-

కాని తీరా యీ ఋణాల మాఫీ వాగ్దానాలు అమలు చేసే వేళ వచ్చేసరికి కేంద్రంలో నెలకొన్న "ఫ్రంటు" ప్రభువులకి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది- ఏదో "హాక" వెయ్యి కోట్ల రూపాయిలతో- కన్నీటి తుడుపుగా అమలుచేసి- తమ పబ్బం గడుపుకుందామనుకుంటే రైతుల ఋణాల బకాయిలు వేల కోట్ల రూపాయిలలో తేలాయి. పదివేల రూపాయిలలోపు ఋణాలనే గదా "తుడిచివేస్తాం" అనుకుంటే- అటువంటి బడుగు రైతులు వారి అంచనాకు మించిపోయారు పద్నాలుగు వేల కోట్ల రూపాయల దాకా యీ పద్దు తేలింది దాంతో కేంద్రంలో ఫ్రంటు ప్రభుత్వం నాలిక్కర్చుకుని కేవలం వాణిజ్య బ్యాంకుల ఋణాలకే తాము "మాఫీ" హామీ యిచ్చాము కాని- "సహకార ఋణాల భారం మేం మోయలేము" అంటూ గడుసుతనంగా తప్పుకోడంతో ఆ భారం రాష్ట్ర ప్రభుత్వాల మీద యేదో సామెత చెప్పినట్లు పడ్డది. జనతాదళ్ అనుయాయులు మిత్రులు యీ నిర్ణయాన్ని కాదనలేరు కనుక ఆయా పక్షాలు అధికారంలోగల రాష్ట్రాలలో అయిష్టంగానే అయినా యీ భారం నెత్తిన వేసుకోడానికి అంగీకరించాయి. అయితే వాగ్దానం చేసింది మీరు గనుక చెరి సగం భరిద్దాం అంటూ అవి మొరపెట్టుకున్నాయి- కాని కాంగ్రెసు ప్రభుత్వం గద్దె నెక్కిన ఆంధ్రప్రదేశ్‌లో యీ సూచనకు కూడా "మన్నన" రాలేదు. "మీ బిడ్డకి మేం మంత్రసాని ఖర్చులెందుకు పెట్టడం? అన్నట్లుగా దీన్ని డాక్టర్ చెన్నారెడ్డి తిరస్కరించారు. "వాగ్దానం చేసింది మీరు. లబ్ధి పొందింది మీరు- అటువంటిది- ఒక వెయ్యి కోట్ల రూపాయిల ఖర్చుతో మీరు చేతులు దులుపుకోడం ఏమిటి? ఖర్చుల భారం మా మీద నెట్టడం ఏమిటి?"- అన్న ధోరణిలో "రచ్చ" చేశారు దీంతో వోడిపోయిన తెలుగుదేశం మొదలుగా కేంద్రంలో వున్న కాంగ్రెసు వ్యతిరేక పక్షాల వారంతా యిదే సాకుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పార్టీని "రైతు వ్యతిరేక పక్షంగా, గ్రామీణ వికాస వ్యతిరేక పార్టీగా "ముద్ర" వేసి ప్రచారం చేయడానికి పూనుకొన్నారు- ప్రదేశ్ కాంగ్రెసు మంత్రి వర్గంలో లుకలుకలు- డా చెన్నారెడ్డి లేని తరుణంలో తలఎత్తిన అసమ్మతి వర్గాలు- యివన్నీ మరో ప్రక్క వేధించటంతో మం·చెన్నారెడ్డిగారికి యీ రైతు శత్రువులన్న చెడ్డ పేరును భరించగల శక్తి ధైర్యం రెండూ లేకుండా పోయాయి. ఋణాల మాఫీకి రాష్ట్రం అంగీకరించినట్లయితే "సగం" వాటాగా సుమారు 120 కోట్ల లోపు వ్యయం కాగలదు అన్నది తేలింది. ఈ మొత్తం కూడా సమకూర్చడానికి "ఋణదాత"గా రిజర్వ్ బ్యాంకు ముందుకు వచ్చింది. ఏటా ఒక 50 కోట్ల రూపాయిలు ఋణాల మాఫీ పద్దు క్రింద కేటాయించుకుంటే- వడ్డీతో సహా మూడేళ్ళల్లో బాకీ తీరిపోతుంది. ఈలోగా రైతులలో చిన్నకారువారు "పది వేల రూపాయిలకన్న తక్కువ ఋణాలు, సహకార సంస్థల ద్వారా పొందిన వారం"తా కనీసం తమ పార్టీకి "ఋణ" పడివున్నా; వుండకపోయినా వ్యతిరేకంగా తెలుగుదేశంతో పాటు కలిసి రోడ్ల మీద నినాదాలు చెయ్యరు అన్న ఆశ గూడా వున్నది. కాగా యిప్పుడు తప్పనిసరి పరిస్థితులలో రైతులను ఆదుకోడానికి మాత్రమే వొప్పుకున్నట్లు అయింది కనుక- కాంగ్రెసు పార్టీ, యీ "రైతు సేవ"ని వెంటనే ప్రచార రథం ఎక్కించ వీలుండదు- అదే యిట్లా "జాగు" చేయడం వలన కలిగిన నష్టం- ఆలస్యం అమృతం విషం అని ప్రత్యర్థులు నవ్వుకున్నా మించిపోయిందేమీ లేదు! రకరకాల తుఫానులు, వరదలు లాంటి ప్రకృతి దెబ్బలకు క్రుంగిపోయిన చిన్న రైతులకు మేలు జరుగుతున్నది కనుక- అందరూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని అభినందిస్తున్నారు. రైతులు కూడా యీ నిర్ణయం- యివాళ కాకపోతే రేపు అయినా రాగలదు అని ఎరుగుదురు కనుక- బాకీలను అట్లాగే అట్టే పెట్టుకున్నారని తెలుస్తోంది. మంచిదే- ఏటా 50 కోట్ల రూపాయల అదనపు వ్యయంతో బహుళ సంఖ్యలో రైతులకు సదుపాయం లభిస్తున్నది కదా! అప్పుచేసి అప్పులు మాఫీ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌కి దీనివల్ల రాగల కష్టం లేదు పెద్ద నష్టం కూడా లేదు- ఏమంటారు?

ఎవరు మనిషి?

- కొండవలస శ్రీనివాసరావు

ఉదయం పది గంటలయింది. మద్రాసు, హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ వచ్చి నౌపడా జంక్షన్‌లో ఆగింది.

పట్టు కదిపితే విజృంభించే తేనెటీగల్లా ట్రైన్ ఎక్కేవారు, దిగేవారితో మహా సందడిగా ఉంది

. "చాయేయ్ చా . !"

"కాఫీ వేడి వేడి కాఫీ "

"పాన్, బీడీ, చుట్టా, సిగరెట్ , "

వివిధ అమ్మకాలతో ప్లాట్ ఫారం హోరెత్తిపోతోంది

"టిక్ టిక్ . టిక్ " శబ్దం చేసుకుంటూ కర్ర కాలు సహాయంతో కుంటు కుంటూ టూ టైర్ కంపార్టుమెంటు దగ్గరకు నడిచాడు అగ్బరు

"ధర్మం చేయండి బాబూ పైసా దేదో బాబూ " అంటూ విండో పై చేతులాన్చి ప్రయాణీకులను యాచిస్తున్నాడు అగ్బర్

ఒకతను పది పైసల బిళ్ల అగ్బరు చేతిలో వేసాడు

"షుక్రియా సాబ్ " అంటూ మరో ముసలావిడ ముందు చేయిచాపాడు అగ్బరు

ముసలావిడ వణకుతున్న చేతులతో అగ్బరు చేతిలో పావులా కాసు రాల్చింది

"జీతేరహోమా " అంటూ పావలా కాసు కళ్లకద్దుకుని జేబులో వేసాడు అగ్బరు

మరికొంచెం కుంటుకుంటూ "ఫస్టుక్లాస్ కూపే" దగ్గరకు వెళ్లాడు అగ్బర్

"ధర్మం చేయండి బాబూ కుంటోడిని " కంపార్టుమెంటు విండో దగ్గర కూర్చున్న సూటువాలా కేసి అడిగాడు అగ్బరు

"మీ భార్యా బిడ్డల పుణ్యం ధర్మంచేయండి సాబ్ " తిరిగి అడిగాడు అగ్బర్

"రైల్వే స్టేషన్స్‌లో కూడా ముష్టివాళ్లే, ఈ దేశం ముష్టి వాళ్ల రాజ్యంలా ఉంది ." అంది సూటువాలా భార్య కాబోలు అతనికి ఎదురుగా సీట్లో కూర్చుంది.

ఆరేళ్ళ కొడుకుకు ఏదో తినిపిస్తోంది..

భార్య మాటపై "ఛోరా... ఛో...." అన్నాడా సూటువాలా.

చూడ్డానికి చాలా షరాబాగా ఉన్నాడు. ఫుల్ సూట్‌లో టైకట్టాడు

ఏదో ఆఫీసర్‌లా ఉన్నాడు

ఇక్కడ కూడా అగ్బరు మీద ఆఫీసర్ హోదా చెలాయిస్తున్నాడు

, అగ్బరు నిరసనగా సూటువాలా ముఖంలోకి చూశాడు

అంతే

సూటువాలాను ఎప్పుడో చూసినట్లనిపించింది

అగ్బరు తీక్షణంగా మరో సారి ఆ పెద్దమనిషి కేసి చూశాడు

అవును అతడే ఇతడు సందేహం లేదు ఆ గడ్డం క్రింద పుట్టుమచ్చ వంటి చిన్న మినపగింజంత కాయ, కళ్లకు రిమ్‌లెస్ అద్దాలు

ఆనాటి మనిషిని గుర్తించడానికి అవే సాక్షిగా నిలిచాయి

అలా అనుకోగానే ఆ సూటు వాలా గూర్చి పూర్తిగా జ్ఞాపకం వచ్చింది అగ్బరుకు

అలా జ్ఞాపకం తెచ్చుకున్న అగ్బరుకు సూటువాలా పై ఎనలేని కోపం వచ్చింది కానీ, అంతలో నే కోపాన్ని బలవంతంగా తమాయించుకొన్నాడు

తనీనాటి అవిటి తనానికి ఈ పెద్దమనిషే కారణం అలా అంచలంచెలుగా జ్ఞాపకం వస్తోంది అగ్బరుకు

★ ★ ★ ★ ★ ★

ఆగా అబ్బాస్, హసీనాలకు ఒకే ఒక్క కొడుకు అగ్బరు । అగ్బరంతటి పేరు ప్రతిష్టలు పొందాలని కాబోలు పాపం ఆ తల్లిదండ్రులు తన కుమారునికి అగ్బరు అని పేరు పెట్టుకున్నారు అగ్బరు చక్రవర్తి అంత గొప్పవాడు కాలేకపోయినా అతని విశాల హృదయం ఈ అగ్బరుకు ఇచ్చాడా భగవంతుడు

అగ్బరు ఈ స్టేషన్‌లోనే 'చాయ్'అమ్ముకొని బ్రతికేవాడు అంతకుముందు గుణపూర్‌లో పండా హోటల్‌లో పని చేసేవాడు

అబ్బాస్ హసీనాలు వంశధార వరదల్లో కొట్టుకుపోగా అనాథగా మిగిలాడు అగ్బరు అనాద అగ్బరును పండా హోటల్లో చేర్పించి బ్రతకమన్నారు ఆ ఊరి సహృదయులు

అలా పండా హోటల్లో నాలుగేళ్లు పని చేశాడు అగ్బరి

ఒకనాడు అగ్బరుపై యజమాని దొంగతనం అంటగట్టాడు. అది భరించలేని అగ్బరు వంశధారా నది ఒడ్డుకు వెళ్లి తనను కూడా తన తలిదండ్రుల దగ్గరికి తీసుకు పొమ్మని నదీమ తల్లితో చెప్పుకున్నాడు

అప్పుడే ఆ దిశగా వస్తున్న రైల్వే డ్రైవరు కాళీదాసు అగ్బరు పరిస్థితి గ్రహించి తనతో యింటికి తీసుకు వెళ్లాడు ఆ రాత్రి ఎంతో నచ్చజెప్పి మరుసటి రోజు ఉదయం తనతో నౌపడా తెచ్చి అక్కడ స్టేషన్‌లో 'చాయ్' అమ్ముకునేందుకు కుదిర్చాడు

అలా రెండేళ్లు గడిచింది

ఆవేళ హౌరా మద్రాస్ మెయిల్ వచ్చి ప్లాటుఫారం మీద ఆగింది

నేల ఈనినట్లు రకరకాల ప్రయాణీకులతో ప్లాటుఫారం సందడిగా ఉంది వివిధ జాతి మతాలకు కూడలి అయిన భారత దేశానికి గుర్తులా ఉందా ప్లాట్‌ఫారం

"చాయ్ " అంటూ ట్రైన్ ఈ చివర నుండి బయలుదేరాడు అగ్బరు

"ఏయ్ చా ఇలారా "

ఫస్టుక్లాసు కంపార్టుమెంటు నుండి పిలిచాడొక పెద్దమనిషి

గోల్డెన్ రిమ్ లెస్ గ్లాసెస్, ఫుల్ సూటులో ఉన్నాడా పెద్దమనిషి

గాభరాగా అగ్బరు 'టీ' కెటిల్ నుండి కప్పులో పోసి అందించాడా పెద్ద మనిషికి

"మరో కప్పు ఇయ్యి " అన్నాడా పెద్ద మనిషి

మరో కప్పు టీ ఇచ్చేంతలో ట్రైన్ కదలటానికి గార్డు విజిల్ ఊదాడు

ట్రైన్ భారంగా బయలు దేరింది

"బాబూ డబ్బులు, కప్పు !" అడిగాడు అగ్బర్

"ఎంత. ?" అడిగాడా పెద్ద మనిషి.

"అర్థ రూపాయి..." అన్నాడు అగ్బరు కదలుతున్న ట్రైన్‌తో పాటు గబగబా నడుస్తూ.

సూటు వాలా ఖాళీ కప్పు అందించి–

"చిల్లర ఇయ్యి. " అంటూ రెండు రూపాయల నోటు చూపించాడు అగ్బరుకు

ట్రైన్నప్పుడు అందుకుంది

అగ్గురు ట్రైన్ వెంట పరుగిడుతూ రూపాయిన్నర తీసి సూటు వాలా క్షందించి అతడచ్చె రెంతు రూపాయల నోటు అందుకోబోయాడు కాని కాలు జారి తూలాడు.

కదలుతున్న ట్రైను, ఫ్లాటుపారం మధ్యలో అగ్గురు కుడికాలు ఇరుక్కుంది

అక్కడే ఉన్న లైసెన్స్ కూలీ యాదగిరి ఒడుపుగా అగ్గురును ఎత్తుకున్నాడు ట్రైన క్రిందకు జారిపడి పోకుండా

అయినా మోకాలు వరకూ తెగిపోయింది అక్బరుకు

రక్తపు మడుగులో అలానే యాదగిరిపై సొమ్మసిల్లి పోయాడు అగ్గురు

ట్రైన్ కీచ్ .. మంటూ ఆగింది

కానీ, అప్పటికే అరగంట లేటయిందని గార్డు, స్టేషన్ మాష్టరు మాట్లాడు కొన్న తరువాత ట్రైన్ తిరిగి బయలుదేరి వెళ్లిపోయింది

తరువాత అగ్గురు రైల్వే ఆసుపత్రిలో కోలుకున్నాడు కానీ మోకాలు వరకూ అగ్గురు కుడికాలు లేనివాడయ్యాడు

దీనంతకూ కారణమైన సూటు వాలా సీటు కదలకుండా ఆ నాడు అలానే ట్రైన్‌లో వెళ్లిపోయాడు.



తిరిగి నాలుగేళ్లకు ఆ సూటువాలా ఇలా తారసపడ్డం దైవ ఘటన.

* * * * * *

జ్ఞాపకాల పొరల నుండి తేరుకున్న అగ్గురు తిరిగి ఆ పెద్దమనిషికై చూశారు:

కానీ, ఆ పెద్ద మనిషి సీటు నుండి లేచి కంపార్టు మెంటు ఎంట్రన్స్ దగ్గర తన కొడుకుతో నిలబడి రిలాక్సవుతున్నాడు.

ఇంతలో ట్రైన్ కదలటాని కన్నట్టు గార్డు విజిల్ ఊదాడు.

ప్లాట్‌ఫారం బ్రద్దలయ్యేలా 'భోం...' అని అరుస్తూ ట్రైన్ బయలు దేరింది.

ట్రైన్ కూతతో పాటు "అమ్మా. .." అనే పిల్లవాని కేక వినిపించింది.

ట్రైన్ నుండి తూలి పడబోయిన కుర్రాడిని ఒడిసి పట్టుకుని తన వైపు లాక్కుని గుండెకు హత్తుకున్నాడు అగ్గుర్

"ఒక్క తృటిలో కుర్రాడు ట్రైన్ క్రింద పడి ప్రాణాలు పోయేవే అగ్గురు రక్షించాడు ఆ కుర్రాడి పాలిట అగ్గురు దేవుడే అయ్యాడు..." అన్నాడు లైసెన్స్ కూలీ మరియదాసు

సూటు వాలా గతుక్కుపడి ఆతృతగా కదలుతున్న ట్రైన్ చైన్ పట్టి లాగేడు

ట్రైన్ ఔటర్ సిగ్నల్ వద్ద 'కీచ్' మంటూ ఆగింది.'

గార్డు డ్రైవరూ ట్రైన్ దిగి ఏం జరిగింది అనే ఆతృతతో స్పాటు వద్దకు వచ్చారు

"పిల్లల్ని ఇట్లా అశ్రద్ధగా ఎంట్రన్స్‌లో వదిలేస్తారే తల్లిదండ్రులు ." అన్నాడు స్టేషన్ మాష్టరు .

గాభరాగా ట్రైన్ దిగిన సూటువాలా, అతని భార్యా ప్లాటుఫారం పై గుమిగూడిన జనం వద్దకు వచ్చారు.

తండ్రిని చూసిన కుర్రాడు "డాడీ " అంటూ ఆతృతగా చేయి చాపాడు.

అగ్గురు ఒడి నుండి కుర్రాడిని తీసుకొని సూటువాలా గుండెకు హత్తుకున్నాడు.

ఎవరు మనిషి?

"ఇలాగేనటండీ పిల్లల్ని అశ్రద్ధ చేయటం... అగ్గురు సమయానికి ఉండబట్టి సరిపోయింది. లేకపోతే మీ కుర్రాడు ట్రైన్ క్రిందపడి చనిపోయేవాడే. " అన్నాడు మరియదాసు.

కుమారుని గుండెలకు హత్తుకున్న సూటువాలాకు నోట నుండి మాటరాక దోషిలా అగ్గురు వంక అలా చూస్తున్నాడు.

"ఏవండీ . ఇందాక మనం కసురుకున్న కుంటివాడేనండీ మన బాబును రక్షించాడు." అంది సూటువాలాతో అతని భార్య.

భార్య మాటలేవీ చెవికెక్కలేదు సూటువాలాకు.

చెవుల వెంబడి హోరు...
మనసులో గిల్టీనెస్ జోరు
ఎదురుగా అగ్గురు రూపం
సూటువాలాకు మైకం కమ్మినట్టయింది .

"ఏవండీ... కుంటోడికి ఏమైనా డబ్బులు ఇవ్వండీ...!" అంది భర్తతో

భార్య మాటతో ఈ లోకంలోకి వచ్చాడు సూటువాలా

"మన బాబు ప్రాణాలకు ఎంతని ధరకట్టివ్వాలి?"

సూటువాలా భార్యను అడగాలనుకున్నాడు. కానీ ఒక్కమాట బైటకు రాలేదు

"ఏమిటండీ ఇంకా ఆలోచిస్తున్నారు? ఏమైనా డబ్బు ఇవ్వండీ కుంటోడికి..."

తిరిగి తొందరపెట్టింది సూటువాలా భార్య.

భార్య మాటలకు యాంత్రికంగా పర్సునుండి వంద రూపాయల నోటుతీసి అగ్గురుకు ఇవ్వబోయాడు సూటువాలా

"కొద్ది క్షణాల క్రితం పదిపైసలు ధర్మం చేయటానికి ఇష్టపడని పెద్దమనిషి తన కుమారుని ప్రాణాలు కాపాడినందుకు వంద రూపాయల నోటు ఇస్తున్నాడు.." మనసులో అనుకుని చిన్నగా నవ్వుకున్నాడు అగ్గురు.

"ఫరవాలేదు తీసుకో అబ్బీ...! మా బాబు ప్రాణాలు కాపాడావు..." అంది సూటువాలా భార్య.

"కొన్ని క్షణాల క్రితం తనను చీదరించుకున్న ఈమె తన మానవత్వాన్ని రూపాయలతో వెలకడుతోంది. మానవత్వమనేది కొనడానికి దొరకదని పాపం ఈవిడకు తెలీదు కాబోలు..." మనసులో అనుకున్నాడు అగ్గురు.

"ఈ వంద రూపాయలు నేనేం చేసుకుంటాను సార్... నాకు కావలసింది పూటగడవటానికి ఐదు, పదిపైసల ధర్మం మాత్రమే... మీ అబ్బాయిని రక్షించటం నా ధర్మం, మనం మనుషులం సార్...! మనిషనేవాడు కార్పణ్యంతో కళ్ళు మూసుకొనక మానవత్వంతో మనిషిగా బ్రతకాలి. ఆ క్షణంలో మనిషిగా నాలో ఉన్న మానవత్వమే మీ బాబును కాపాడింది". అన్నాడు అగ్గుర్.

"అగ్గురు డబ్బుకు కక్కుర్తిపడే మనిషి కాదంతయ్యగారూ... ఆడు చాలా మంచి నిఖార్సయిన మనిషి. ఆడు ఇక్కడే 'టీ' అమ్ముకునేవాడు. కానీ నాలుగు సంవత్సరాల క్రితం మీలాంటి బడాబాబుకి 'టీ' అందించి డబ్బులు ఇవ్వక అతని నిర్లక్ష్యానికి గురై ఆ కాలుపోగొట్టుకొని కుంటోడయ్యాడు ఆనాడు ఇలాగే మీ అబ్బాయిలాగే ట్రైన్ క్రిందపడవలసిందే. కానీ ఈనాడు ఈ అగ్గురు మీ బాబును కాపాడినట్లే ఆనాడు అగ్గురును ఏసుప్రభువు కాపాడాడు బాబూ... అప్పటినుండి ఈ ప్లాటుఫారం మీద ఐదు, పదిపైసలు అడుక్కుంటూ తనకు చేతనయిన సహాయం చేస్తూ బ్రతుకుతున్నాడు బాబూ..." చెప్పాడు మరియదాసు.

అగ్గురు మానవత్వానికి సూటువాలా అతని భార్యా శిలా ప్రతిమలా అయ్యారు.

అంతలో ట్రైనుకూతతో బయలుదేరింది.

అగ్గురు మనుషుల్లో దేవుడు. అతని మానవత్వం ముందు తను అత్యంత క్షుద్రజీవిలా ఫీలయ్యాడు సూటువాలా

"ఏవండీ బండి బయలుదేరుతోంది. పదండీ" అన్న భార్య మాటతో యాంత్రికంగా భార్యాబిడ్డలతో ట్రైన్ ఎక్కాడు సూటువాలా.

"ఆనాడు నామూలంగా అవిటివాడైన అగ్గురుపై ఏమాత్రం మానవత్వం చూపించలేక పోయాను. అటువంటివాడు తిరిగి నాబాబు ప్రాణాలు కాపాడేడు .." నెర్వస్‌గా ఫీలయ్యాడు సూటువాలా.

"ఒరులేయవి యొనరించిన నరవర " అనే భారతపద్యం మనసులో మెదలింది సూటువాలాకు. తనకు అపకారం చేసినప్పటికి మానవత్వంతో తిరిగి అతనికే ఉపకారం చేసే గుణంకల అగ్గురు మనసుకు జోహార్లర్పించాడు సూటువాలా.

"మనం మనుషులం. మానవత్వం ఉన్న మనుషులుగానే మసలాలి ."

అగ్గురు మాటలే సూటువాలా చెవిలో గింగిర్లు కొడుతున్నాయి.

"అల్లాహో. . అగ్గురు. ." అంటూ వెళ్లిపోతున్న ట్రైన్‌వంక చూస్తూ నిలుచుండిపోయాడు అగ్గురు.



కొడుకు పుట్టాడు

డా. కూటికుప్పల సూర్యారావు

ఆదివారం సాయంకాలము దొండపండు రంగు చీర, నిమ్మపండు రంగు జాకెట్టు ధరించి అందంగా అలంకరించుకొని షికారుకు బయలు దేరిన సంధ్యకు చంకను ఓ చిట్టి పాపతో త్రోవలో ఎదురైంది సరోజ.

"హల్లో సరోజా!" నువ్విక్కడున్నావేంటి?

" హల్లో సంధ్యా!" నువ్వు ఇక్కడ కొచ్చావేంటి? అని ఒకర్నొకరు ఆశ్చర్యంగా ప్రశ్నించుకొన్నారు.

సంధ్య, సరోజా బి. యస్సి వరకు ఒకే కాలేజీలో చదువుకున్నస్నేహితులు. సరోజ తండ్రికి ఆ వూరునుండి బదిలీ కావడంతో వారిరువురు కొన్ని సంవత్సరాలుగా కలుసుకోలేక పోయారు. యింతకాలం తరువాత కలసిన సంధ్యను సరోజ ఆప్యాయంగా 'రా సంధ్యా' మా యింటికి వెళ్దాం అని తీసుకుపోయింది. ఇంటికి వెళ్లాక 'ఏంటే సంధ్యా? ఏం చేస్తున్నావ్? ఎలా ఉన్నావ్? ఏంటిలా మా వూరొచ్చావ్?' అంటూ పాత స్నేహంతో ఒక్కసారి ప్రశ్నలజల్లు కురిపించింది సరోజ.

'యేం మీ వూరు రాకూడదా? నన్ను పూర్తిగా మరచిపోయినావుగదూ- కనీసం నీ పెళ్లిక్కూడా పిలవలేదు, అని నిష్ఠూరంగా మాట్లాడుతూ. సరోజ వడిలో నున్న పాపను ముద్దు పెట్టుకుంది సంధ్య.

'నా బ్రతుక్కి పెళ్ళొకటా...? నిరాశ నిండింది సరోజ గొంతులో. 'యేంటే అలా అంటున్నావ్, నాతో హాస్యం ఆడటంలేదుగా?'

'నిజమేనే. నా కింకా పెళ్లి కాలేదు'' అంది సరోజ.

"మరి ఈ పాప నీ పాప కాదా? కళ్లల్లోకి చూస్తూ అడిగింది సంధ్య.'కాఫీ తీసుకో సంధ్యా' తరువాత చెబుతాను అంది సరోజ.

కాఫీలు పూర్తయ్యాక తల్లి పిలవడంతో 'అమ్మకు నిన్ను పరిచయం చేస్తాను రా సంధ్యా' అంటూ లోపలికి తీసుకు వెళ్లింది సరోజ. లోపలికి వెళ్లిన సంధ్యకు యింటినిండా పిల్లలు సందడి చూస్తూ కన్పించడంతో 'ఏమే సరోజా కాలక్షేపానికేదైనా ట్యూషను చెబుతున్నావా? అంటూ తన అనుమానాన్ని వెలిబుచ్చింది సంధ్య.

అంతలో ప్రక్కనేవున్న రేడియోలో 'జిల్లా కుటుంబ నియంత్రణ శాఖాధికారి డాక్టర్ ధృతరాష్ట్రగారి ప్రసంగం వింటారు' అని వినబడేసరికి ఏదో చెప్పబోతున్న సరోజను' ఆగవే సరూ! అంటూ ఆ ప్రసంగాన్ని ఆసక్తితో వినసాగింది సంధ్య.

'మహాజనులారా! మన దేశ జనాభా రోజు రోజుకి ఎలా పెరిగిపోతుందో మనకందరికీ తెలిసిన విషయమే. ఇలా పెరుగుతూవుంటే మరో పది సంవత్సరాల్లో జనాభా రెట్టింపై దేశం దారిద్ర్య దేవత కబంధ హస్తాలలో నలిగి, చితికి, అణిగి, కటిగిపోక తప్పదు. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బ తినకపోదు. దేశ సౌభాగ్యం క్షీణించి మహోదయం మసై పోతుందని మరచిపోకూడదు. జనాభా పెరుగుదల దేశ పురోభివృద్ధికి గొడ్డలిపెట్టు. కుటుంబ నియంత్రణ దేశ ప్రగతికి మంచి మెట్టని గట్టిగా చెప్పే మన ప్రభుత్వం వారి మాటలు చెవినిపెట్టి మీరంతా నడుంకట్టి, ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టి జయప్రదం చేసి దేశాభ్యుదయానికి తోడ్పడు తారని ఆశిస్తూ విరమిస్తున్నాను. అదే మాటలు విన్న సంధ్య 'ఎంత బాగా చెప్పారు ఆయన మాటలీనాడు దేశ ప్రజలంతా పాటిస్తే నిజంగా ఆ ఆదర్శ పురుషుని ఆశయం ఫలించినట్లే కదా...'

"ఆపవే. ఆయన్నెందుకలా పొగిడేస్తున్నావ్' ఆ ఆదర్శ పురుషు డెవరో కాదు. మా నాన్నగారే. ట్యూషను చెబుతున్నావా అని అడిగావుగా ట్యూషను కాదే, యిదంతా ఆయన సంతతే. మరి ఈ పాప ఎవరన్నావుగా? మా చెల్లాయేనే అని సరోజ చెప్పడంతో -

'ఆ యింకా యింత చిన్న చెల్లెలుందా నీకు' విస్తుపోతూ అడిగింది సంధ్య.

"ఊఁ ఈ చెల్లెలేం ఖర్మ! క్రిష్ణ క్రిష్ణ నే చెప్పకూడదుగానీ మళ్లీ మా అమ్మకు యిప్పుడు ఐదో నెల' అంది సరోజ చెవులు మూసుకుంటూ.

"ఐతే యింతకూ మీ నాన్న కెంతమంది పిల్లలు?" ఆసక్తితో అడిగింది సంధ్య.

"నువ్వా అదే అడిగావూ! చెబుతాను యిలా చాటుకురావే... ఎవరైనా వింటారు- అని అటు ఇటు చూస్తూ మా నాన్నకి ప్రస్తుతానికి డజను మందే " అని ఏడుపు ముఖం పెట్టింది సరోజ.

"అమ్మ బాబోయ్! యింతమంది పిల్లలే! ఎంతో బాగా అభ్యుదయం సాధించా రనుకుంటున్న ఈ రోజుల్లో రేయింబవళ్లు రేడియోలలో, సినిమాల్లో, పత్రికల్లో కుటుంబ నియంత్రణ, కుటుంబ నియంత్రణంటూ- భేరీలా మారుమ్రోగుతున్న ఈ రోజుల్లో




ప్రభుత్వం బొట్టు పెట్టి ప్రతివారిని కుటుంబ నియంత్రణ పాటించమని గట్టిగా చెబుతున్న ఈ రోజుల్లో కూడా మీ నాన్న ఓ డజను మంది పిల్లలకు తండ్రయ్యాడంటే నిజంగా చెప్పుకోదగ్గ విషయమే! కుటుంబ నియంత్రణ శాఖలో యింత పెద్ద పదవిలో వుండి కూడా చేతల్లో కాకుండా, చెప్పడానికే అంకిత మయ్యారంటే నాకు చాలా బాధగా వుంది సరూ! అని మనసులో వున్నది వున్నట్లు చెప్పేసింది నిర్మొగమాటంగా."

"ఏమిటే పెద్ద ఆరిందలా మాట్లా డేస్తున్నావ్. ఏదో ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసులో పని చేస్తున్నట్లు!"

"చేస్తున్నట్లేమిటే- అక్షరాలా చేస్తు న్నాను. అందుకేగా ఈ వూరు బదిలీ అయి వచ్చింది. అసలు నే ఉద్యోగం చేస్తున్నానన్నదే ప్రశ్నకాదు. యిది యీనాటి ప్రతీ యువతీ యువకుల కర్తవ్యం. ఈరోజు ఈ జనాభా పెరుగుదల్ని మనమంతా చేయి కలిపి, కృషి సలిపి అరికట్టకపోతే మన కళ్ల ముందరే మనిషిని మనిషే కొరుక్కుతినే తరుణం తరుముకొస్తుందనటంలో ఎట్టి సందేహం లేదు" అంటూ ఉద్రేకంగా పలికింది సంధ్య.

"ఆమె మాటలకు మనసులోనే మెచ్చు కుంటూ, తానిటువంటి తండ్రికి పుట్టినందులకు నొచ్చుకుంటూ- నిజమే కానీ మాటల్లో పడి అసలు మా అమ్మనే పరిచయం చేయడం మర్చిపోయాను. 'రా వెళ్దాం' అంటూ తల్లిని సంధ్యకు పరిచయం చేసింది సరోజ.

ఒడిలో ఒకరు, చేతిలో ఒకరు, కడుపులో ఒకరుండి కళ్లల్లో ప్రాణం కదలాడుతుందా అన్నట్లు బక్కచిక్కి డజను మంది పిల్లలకు తల్లియైన ఆమెను చూసి ఆ స్థితికి జాలి పడుతూ ఆ తరుణంలో ఆమె నెమనాలో తోచక అలా ప్రక్కగా నిల్చొని 'చచ్చినాసరే అసలు పిల్లల్ని కనకూడదు. ఒకవేళ కనినా ఆమెలా అంత అధ్వాన్నస్థితికి దిగజారి పోకూడదు–' అని మనసులో దృఢంగా నిశ్చయించుకుంది సంధ్య.

సరోజ కోరికపై సంధ్య ఆ రోజెలాగో వాళ్లింట్లోనే గడిపి మరుచటిరోజున తన పనిపైతాను వెళ్లిపోయింది.

కాలచక్ర భ్రమణములో రోజులు దొర్లి పోతున్నాయి. ఒకరోజు డాక్టర్ ధృతరాష్ట్ర భార్య కనకం నొప్పులని ఒకటే బాధ పడుతూ యేడ్వసాగింది. తల్లి బాధ చూసి పిల్లలంతా కలవరపడుతున్న సమయానికి ఆఫీసు నుండి వచ్చిన డాక్టరుగారు 'కనకం! ఏమైందే, పురిటి నొప్పులా నెలలింకా నిండలేదను కుంటాను. ఆ ఏమైనా హాస్పిటల్లో జాయిను చేస్తానంటూ గాబరాగా తన భార్యను హాస్పిటల్కు తీసుకు వెళ్లి స్పెషల్ వార్డులో జాయిను చేశారు. ఆమెను పెద్ద డాక్టర్లంతా పరీక్షచేసి "డాక్టర్ ధృతరాష్ట్ర! మీ భార్యకి కాన్పు రావడం కష్టమౌతుంది. బ్లడ్ ఇంప్రూవ్ చేయాలి. అందుచేత కొన్నాళ్లు హాస్పిటల్లో వుండాలండీ. ఈమె నీర్సంగా వుందే. ఎక్కువ కాన్పులు మూలంగా నేంటో! అయినా మీరు ఫ్యామిలీ ప్లానింగు ఆఫీసరు కనుక ఈపాటికి ఫ్యామిలీ ప్లానింగు పాటించే ఉంటారు. అలవాటులో అడిగేశాను./మీ కెంతమంది పిల్లలో తెల్సుకోవచ్చా?' అని చిరునవ్వులు చిందిస్తూ అమాయకంగా అడుగుతున్న సర్జన్ శాస్త్రిగారికి యేమి సమాధానం చెప్పాలో తెలియని అ అయోమయ స్థితిలో తెల్లమొగం వేసి బెల్లంకొట్టిన రాయిలా వూరుకున్నాడు డా. ధృతరాష్ట్ర. యింతలో శాస్త్రిగారికేదో 'ఫోన్ కాల్' రావడంతో వెళ్లిపోయారు శాస్త్రి.

తల్లిని చూడడానికి హాస్పిటలుకు వచ్చిన మూడోపిల్ల వల్లి అక్కడ వాంతులు చేసుకోసాగింది.

"వల్లీ! వల్లీ! ఈ మందుల వాసన నీకు కిట్టదుకదే. యిక్కడెందుకు? వాంతు లౌతున్నాయి యింటికి పోవే– అంటూ యింటికి పంపించేశారు వల్లిని. యింటికి వెళ్లాక కూడా అంతు లేకుండా వాంతులు చేసుకొంటున్న తన కూతుర్ని అను మానంగా చూస్తూ, 'వల్లీ ఎప్పటినుండే ఈ వాంతులూ?'అడిగారు డాక్టర్ ధృతరాష్ట్ర.

"మూడు నాల్గు రోజుల్నుండిలాగె అవుతున్నాయి నాన్నా!' అని బదులిచ్చిన కూతుర్ని తీక్షణ దృక్కులతో కోపంగా చూస్తూ,

"ఏమే ఏదైనా తప్పు పని చేశావా? చెప్పవే అంటూ గద్దించాడు తండ్రి.

ఎఱ్ఱబారిన అతని ముఖం చూసి యేడ్వసాగింది వల్లి. కూతురు ముఖం చూస్తూనే నెల తప్పిందని గ్రహించిన డాక్టరు హే! భగవాన్! ఎందుకు నాకీ పరీక్ష! అని ఏడుస్తూ కూతురు వైపు తిరిగి, 'వల్లీ నా కడుపున చెడబుట్టావు గదే. పెళ్లి కాకముందే నా కూతురు తల్లి కాబోతుందన్న అప్రతిష్ఠ నాకు రాక ముందే నిన్ను చంపేస్తాను' అని గాండ్రిస్తూ కూతుర్ని సమీపిస్తున్న తండ్రితో,

'నాన్నా! అక్కడే ఆగు. నన్ను చంపడానికి వస్తున్న ఆ చేతులు నాకో రెండు అక్షతలు వేయడానికి కెందుకు రాలేదు నాన్నా... నా నోటితో నే ననకూడదుగానీ, తల నెరిసిన మీరే యింకా మాకు చెల్లెల్ని ప్రసాదిస్తూ కూచొని పాతికేళ్లు పైబడినా మాకు పెళ్లి చేయకపోతే పరిస్థితు లెలా విష మిస్తాయో ఒక్కసారైనా ఆలోచించారా?తగిన వయస్సులో పెళ్లి చేసుంటే ఈ దౌర్భాగ్యపు స్థితి నాకు, ఈ దుర్గతి మీకు పట్టుండేదా? పిల్లల బాగోగులేమీ పట్టించుకోకుండా, పిల్లల్ని కనడంతోనే కాలం వెళ్లబుచ్చుకొన్న తమకు వచ్చేది అమంగళం కాకపోతే మంగళమను కున్నారా? నాన్నా?" అని ఎన్నాళ్లనుండో గుండెల్లో మండుతున్న అగ్ని పర్వతం ఈనాటికి బ్రద్దలైందా అన్నట్లు ఆవేశంతో తన తండ్రితో మాట్లాడుతున్నానన్నమాటే మరచిపోయి ఉబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక వెక్కి వెక్కి ఏడ్వసాగింది వల్లి.

'కూతురి మాటలు విన్న ధృతరాష్ట్రకు అరికాళ్ల మంటలు నెత్తికెక్కగా కోపంతో యింటి కప్పు ఎగిరేలా అరుస్తూ

'అప్రాచ్యూరాలా! చేసిన తప్పు చాలక నన్నే ఎదిరిస్తున్నావా? నీ పాపిష్ఠి ముఖం



నా కళ్ళతో చూడకూడదు నీ పీక నులిమేస్తాను' అని లేడి మిద పడ్డ పులిలా వుద్వేగంతో కూతురి కంఠాన్ని ఎట్టుక ౦ నాన్నా! నాన్నా!! అని ఉక్కిరిబిక్కిరై గిజగిజ లాడిపోతూ ఏడుస్తున్నా పట్టించుకోకుండా మూర్ఖంగా, పీక నులిమి నిర్దాక్షిణ్యంగా కూతుర్ని వెనక్కు నెట్టేసి వెళ్ళిపోతున్న ధృతరాష్ట్రకు, పోస్టుమాన్ ఒక కవరందించాడు కవరు చించి యిలా చదవడం ప్రారంభించారు

'నాన్నా! నమస్కారములు నే చేసిన పని మీకు తప్పులా కనిపించిన మీకు తెలియజేయడం నా కనీస ధర్మం కనుక తెలియచేస్తున్నాను రెండు మూడు సంబంధాలు వచ్చినా, కట్నం యివ్వుకోలేక నా పెళ్ళి మీరు జరిపించలేక పోయారు యిక ఈ జన్మకు పెళ్ళింతేనని ఆలోచించి, వేరే గత్యంతరం లేక మా ఆఫీసులోనే ప్యూనుగా పనిచేస్తున్న ప్రసాద్‌ను రిజిస్టరు మ్యారేజీ చేసుకున్నాను ఒక 'ఆడదానిగా నా తోడు నేనే వెదుక్కున్నాను ఎల్లలధికమై కట్నం ఇచ్చుకోలేని మీకు చిల్లి గవ్వైనా ఖర్చు లేకుండా పెళ్ళి చేసుకున్నాను ఈ నా సాహసానికి ఒడిగట్టినందుకు నన్ను మన్నించమని ప్రార్థిస్తూ యున్నాను శలవ్

ఇట్లు,

మీ కూతురు సరోజ

అని వ్రాసిన రెండో కూతురు సరోజ ఉత్తరం చదవగానే ధృతరాష్ట్రకు కళ్ళు చింతనిప్పుల్లా ఎఱుపెక్క, చేతులు వణుకు పుట్టగా, ఆ దుస్సంఘటనలను గుండెల్లో దాచుకొనే ధైర్యం లేక తనచే నెట్టివేయబడ్డ కూతురు స్థితైనా గమనించకుండా, ఈ విషయాన్ని తన భార్యకు చెప్పాలని హుటా హుటిగా హాస్పిటల్‌కు వెళ్ళారు అచట పూర్వమున్న స్థానంలో తన భార్య కనిపించక పోవడంతో 'కనకం, కనకం,' అని ఆవేదనతో పిలుస్తూ ఆందోళనతో వార్డంతా గాలించి అక్కడే వున్న స్టాప్ నర్సు నడిగారు డా ధృతరాష్ట్ర నొప్పులు సీరియస్‌గా వచ్చినా, కాన్పు ఎప్పటికి రాకపోవడంతో థియేటర్‌కు తీసుకు వెళ్ళడం జరిగింది సార్ అని చెబుతున్న స్టాప్ నర్స్ మాటలు పెదవులు దాటక ముందే థియేటరు వైపు పరుగెత్తారు డాక్టరు ధృతరాష్ట్ర

అచట అతని నిరీక్షణ అంతం కాక ముందే, తాను చెప్పాలనుకున్నది ఎవరికి చెప్పక ముందే ఆపరేషన్ థియేటరు నుండి సర్జను శాస్త్రిగారు రావడంతో 'డాక్టర్! డాక్టర్! నా భార్య ఎక్కడ? ఎలా ఉంది కాన్పు సుఖంగా వచ్చేసిందా?– అని ఆత్రంగా ప్రశ్నిస్తున్న ధృతరాష్ట్రతో

మీకు కొడుకు పుట్టాడండీ' అని చెప్పారు శాస్త్రిగారు తానెంత కాలం నుండో ఆశిస్తున్న కొడుకు కావాలనే వాంఛ నేటికి ఫలించినందులకు అమితానందభరితుడై అంతవరకు జరిగిన విషాద సంఘటనలన్నీ మరచిపోతూ 'డాక్టరు శాస్త్రిగారూ! తల్లీ కొడుకుల్ని ఒకేసారి చూడనిస్తారా?' అని ఉత్సాహంతో అడుగుతున్న డా ధృతరాష్ట్రగారి నవ్వు ముఖం చూసి అసలు విషయం చెప్పడానికి నోరాడక పోయినా చెప్పక తప్పదు కనుక 'బహు విధాల ప్రయత్నించినా మీ భార్యను బ్రతికించ లేక పోయానండీ' అన్నారు శాస్త్రిగారు దీనంగా


ఆ నా భార్య చచ్చిపోయిందా! అంటూ గుండె పగిలిన దుఃఖంతో రోదిస్తున్న ధృతరాష్ట్రకు వార్డు బోయిస్ తన భార్య శవాన్ని అప్పగించారు పిల్లల కాన్పులతో వేగి వేగి చివరకు మృత్యు కుహరంలోకి శాశ్వతంగా ఒరిగిపోయిన భార్య శవంపైబడి –

'కనకం నన్ను విడిచి వెళ్ళిపోయావా? ఈ పాపిష్టి వానితో వేగలేక కన్ను మూశావా? మగపిల్లలైతే మనల్ని ఉద్ధరిస్తారా? ఆడపిల్లలైతే అక్కర చెయ్యక పోతారా ఎవరైతే ఏమండి ఆపరేషన్ చేయించుకోండి, అని నెత్తి, నోరు బాదుకుని చెప్పినా వినలేదు కదే– అని బోరున ఏడుస్తున్న ధృతరాష్ట్రతో నెలలు నిండకుండానే పుట్టిన మీ కొడుకు చనిపోయాడండీ' అని చెప్పింది స్టాప్ నర్సు

ఆ విషాద వార్త విన్న ధృతరాష్ట్రకు, కునుకుడు నక్కపై తాటిపండు పడినట్టు, చితికిన గుండెపై సుత్తితో మోదినట్టై, హృదయ కంపనం చెంది మతి చలించినవాడై

'ఎక్కడ, నా కొడుకెక్కడ'? అని

నీలం కలవరింతలు



నీలం ఈ మధ్య తీయటి కలలు కంటోంది కలలు కనటం వరకు బాగానే వుంది కలవరింతలు కూడానట షూటింగ్ విరామ సమయంలో నిద్ర తీస్తూ బాబీ డియోల్ గురించి కలవరిస్తోంది నీలం యూనిట్‌లోని వాళ్ళు ఈ కలవరింతలు చూసి కంగారు పడి పోతున్నారు ఇంతకీ ఈ బాబీ డియోల్ ఎవరో కాదు ధర్మేంద్ర చిన్న కుమారుడట నీలం కలల వరకే పరిమితం చేయటంలేదు తన అపార్ట్‌మెంటుకు కూడా తీసుకుపోతోందట డియోల్‌ని అక్కడ దాకా వెళ్ళిందంటే యింక ఆలోచించాల్సిన పనేముంది? ప్ర

బిగ్గరగా అరుస్తూ వస్తున్న నర్సు చేతిలో నిర్జీవియై యున్న కొడుకును లాక్కొని, కనకాన్ని సమీపించి 'కనకం మనకు కొడుకు పుట్టాడే, యిదుగో తీసుకొచ్చానే ; చూడవే!.... నే తెచ్చి చాలా సేపయిందే... మన బాబును ముద్దాడవే!...

'యేం ముద్దాడవా? నా మీద కోపమా?....! 'పోనీలే, అందరూ నా కన్యాయం చేశారే. అందరికీ నే పగైపోయానే... నా వజ్రాల కూతురు సరోజ నా ప్యూనుతో లేచిపోయిందే... నా మూడో కూతురు వల్లి పెళ్ళి కాక ముందే తల్లౌతుందే, వీళ్ళంతా ఎంత పేరు తెచ్చారే నాకు– అని అప్పటికే తల్లి శవం చుట్టూ చేరి ఘొల్లుమని ఏడుస్తూన్న పిల్లల్ని చూసి నిర్జీవంగా నవ్వి 'వెయ్యి రూపాయలు జీతం తెచ్చుకొంటున్న నేను పిల్లల్ని కన్నా నన్నమాటే కాని ఒక్కనాడైనా సరిగా వారి అందం, చందం, ముద్దు, ముచ్చట, సుఖం, శోభ, ఏమీ చూడలేక పోయాను. దరిద్రుడను, కూతుళ్ళు పుడుతుంటే కొడుకు కోసం ఛాన్సులు పెంచుకుంటూ, పన్నెండు సార్లు పశువులా ప్రవర్తించి, పదమూడో సారి జీవంలేని కొడుకుని కన్నాను. ఏమి

కొడుకు పుట్టాడు

పొందాను? ఎవర్ని వుద్ధరించాను?'– అని పశ్చాత్తాప పడుతున్న' ధృతరాష్ట్రను శాస్త్రిగారు ఓదారుస్తూ.....

"చేతులు కాలేక ఆకులు పట్టుకుంటే లాభమేంటండీ? పదుగురికి ఆదర్శం కావలసిన విద్యాధికులమై, వివేకులమై, వైద్యులమై మనమే ఇలా ప్రవర్తిస్తే, యిక సామాన్యుల మాటిలా వుంటుం దండీ? కంచే చేను మేసినట్లు మీరో జిల్లా కుటుంబ నియంత్రణాధికారై యుండి, కొడుకు కోసం కర్తవ్యాన్నే విస్మరించి ఓ డజను పైగా పిల్లల్ని కని మీ బంగారు జీవితాన్ని బంజరు చేసుకొన్నారే?" అంటున్న శాస్త్రిగార్ని చూసి కించత వదనుడై తలవంచుకున్న ధృతరాష్ట్రను పోలీసులు వచ్చి 'డాక్టరు ధృతరాష్ట్ర గారూ! హత్యా నేరంపై మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం' అన్నారు. "హత్యా....! నే... ను.... చే... శానా?

'అవును నాన్నా! నేనెంత చెప్పినా వినకుండా కోపంతో మీరు తప్పటడుగు వేసిన చెల్లాయి పీక నులిమి వెనక్కు నెట్టగా అక్కడే వున్న కత్తి పీటపైబడి ప్రాణాలు కోల్పోయింది. అని చెప్పింది పోలీసులతో యింటి నుండి వచ్చిన తన పెద్ద కూతురు సరోజ.

'ఆఁ వల్లీ కూడా వెళ్ళిపోయిందా....' నేనే చంపేశానా'? అని అంటూ, హెచ్చరిక చేసి వచ్చినట్లు ఒక దానిపై ఒకటి ముసురు కొచ్చిన ఆ దుస్సంఘటనల పరిణామానికి తట్టుకోలేక కొట్టు మిట్టాడుతూ,

'అధముడను,' నాకు తగిన శాస్తి జరిగినది. నాకే కాదు నాలా ప్రవర్తించిన ఎవరైనా యిలా బలైపోవలసిందే. ఈనాడు దేశంలో నాలాగే ఎంతో మంది, అధికార్లు, అనధికార్లు, నాయకులు, నేతలు, సభల్లో నీతి పాఠాలు వల్లిస్తూ, మహాసభల్లో దొంగ ప్రమాణాలు చేస్తూ, చేతల్లో శూన్యం చూపుతున్నవాళ్ళు మానవజాతికి మనుగడలేదు. సమాజానికి క్షేమంకాదు. దేశానికి మహోదయం రాదు– అని ఉద్రేకంగా పలుకుతూ, ఆగి- "కాని నాలాంటి దుర్గతి శత్రువుల క్కూడా రాకూడదు". అని దుఃఖిస్తూ అప్పటికా చుట్టూ చేరిన జన సమూహానికి చేతులెత్తి జోడిస్తూ పోలీసుల్ని అనుసరించాడు డాక్టరు ధృతరాష్ట్ర.

'మరణించిన తల్లిని, తరలిపోతున్న తండ్రిని చూస్తూ 'అమ్మా నాన్నా, మీ కథలైతే నేటితో యిలా ముగిశాయి, కానీ మా కథ నేటితోనే ప్రారంభం. మీరు సుఖంగా పోయి మమ్మల్ని ఈ లోకంలో కాకుల్లా, కుక్కల్లా, దిక్కుమాలిన దీనుల్లా బ్రతకమని శపించారు. అంటూ వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగలేక, గుండె చెఱువై యేడుస్తూ చెల్లెల్ని తీసుకొని సాగిపోయింది పెద్దక్క సరోజ.

'ఇది కథ కాదు, ఒక జీవితం, హృదయ విదారకం. దీని ముగింపు విషాదం, అధిక సంతానాల వల్ల కలిగే అనర్థాలకు యిదొక చక్కని ఉదాహరణం. ఈ కథ జనతకు కనువిప్పు కాగలిగితే, భవితకు సోపానం కాగలదు, అంటూ భారంగా నిట్టూర్చారు సర్వను శాస్త్రిగారు.

(ఇందలి పాత్రలు ఎవర్నీ ఉద్దేశించి వ్రాసినవి కావు. కేవలం కల్పితాలే)

సోవియెట్ యూనియన్‌చే చంద్రమండల పరిశోధనలు

శాశ్వత చంద్రమండల పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశం సోవియెట్ యూనియన్‌కు యిప్పట్లో లేదు. చంద్రమండల ఉపరితలాన్నంతా సమగ్రంగా చిత్రీకరించేందుకై 1990 దశకంలో సోవియెట్ యూనియన్ ఒక ఉపగ్రహాన్ని చంద్రమండల కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది. ఈ ఉపగ్రహం చంద్రమండలానికి సంబంధించిన సవివరమైన చిత్రపటాలను తయారు చేస్తుంది.

"స్వయంచాలిక చంద్రమండల పరిశోధనా కార్యక్రమాన్ని" ఒక దానిని ఏర్పాటు చేయాలని సోవియెట్ యూనియన్ తలపెట్టింది ఈ కార్యక్రమం క్రింద . దీర్ఘకాలిక నిరంతరాయ ఖగోళ పరిశీలనలు, వ్యోమ వికిరణ కొలమానాలు జరుగుతాయి భూగోళాన్ని ఆవరించి వున్న వాతావరణపు పైపొరలలో జరిగే పరిణామాలను చంద్రతలం నుండి అధ్యయనం చేస్తారు. భూతలం నుండి జరపడానికి వీలుకాని, లేక దాదాపు అసాధ్యమయ్యే కొన్ని సాంకేతిక ప్రక్రియలను నిర్వహించేందుకై చంద్ర కక్ష్యలో మూడు కర్మాగారాలను, ప్రయోగశాలలను నిర్మించడం మంచిదనే తలంపు కూడా వుంది.

తొలి పద్మశ్రీ "నర్గీస్" కథ



"తక్‌దీర్"లో

భారతీయ సినిమా తారలలో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన మహానటీమణి నర్గీస్ మెహబూబ్ తీసిన "మదర్ ఇండియా" చిత్రంలో నర్గీస్ నటన పరాకాష్ఠ నందుకోవడంతో అమెరికాలో 1958 సం॥లో జరిగిన ప్రపంచ చిత్రోత్సవాలలో వివిధ దేశాల నుంచి వచ్చిన చిత్రాల్లో— నటీమణులలో 'ఉత్తమనటి'గా బహుమతి నర్గీస్‌కి రావడం (మదర్ ఇండియా ద్వారా) ఆనాడు కళాభిమానులందరూ మహదానందం పొందారు

భారత ప్రభుత్వం కూడా ఈమె నటనా కౌశలం గుర్తించి 'పద్మశ్రీ' బిరుదు ప్రదానం చేసి సత్కరించింది 'మదర్ ఇండియా' ఉత్తమ నటిగా 'ఫిల్మ్‌ఫేర్' పత్రిక వారి 'ఫేర్' బహుమతి అందుకుంది నటజీవితంలో మహోన్నత శిఖరాలను అధిగమించిన నర్గీస్ గురించి ఈతరం వారు తెలుసుకోవలసింది ఎంతో వుంది

తే 1–6–1929 దీన జన్మించిన బాలికకు తల్లి-తండ్రులు ఫాతిమా రషీద్ అనే పేరు పెట్టారు మోహన్ చంద్– జద్దన్ బాయిల ముద్దుల పుత్రిక ఫాతిమా అప్పుడు కలకత్తాలో మోహన్ చంద్ డాక్టర్‌గా మంచి పలుకుబడి సంపాదించాడు జద్దన్‌బాయి గాయకిగా, నటిగా ఖ్యాతి సంపాదించుకుంది

కలకత్తా నుంచి వీరి మకాం బొంబాయి మార్చి వేశారు. జద్దన్ బాయి కొన్ని చిత్రాల్లో ప్రధాన పాత్రలు నటించింది. తర్వాత సొంత చిత్రాలు నిర్మించి, నటించి, దర్శకత్వం వహిస్తుండేది. 1934 సం.లో జద్దన్ బాయి దర్శకత్వంలో వెలువడిన "తలాషేహక్"లో ఫాతిమా బాలనటిగా తొలిసారిగా నటించింది. ఆ తర్వాత "దిల్‌కీ పుకార్" అనే చిత్రంలో నటించింది. అప్పుడు 'బేబీరాణి' పేరుతో వ్యవహరింపబడేది.

"మిస్ ఇండియా"గా...



ఫాతిమాకి చదువు యందు శ్రద్ధ వుండుటతో నటించడం మాని, ఉన్నత విద్య నభ్యసించాలని ఆసక్తి ప్రబలింది, క్వీన్ మేరీ స్కూల్లో సీనియర్ క్రేంబిడ్జ్ పాసయింది స్కూల్ వార్షికోత్సవాల్లో ప్రదర్శింపబడే నాటకాల్లో, ఆటల్లో పాల్గొని బహుమతులు పొందుతుండేది స్కూల్లో వేసిన "రొమియో-జూలియట్" "ఎలిస్ ఇన్ వండర్ లాండ్" నాటకాల్లో ఈమె నటన అందరి ప్రశంసలందుకుంది

ఒకనాడు అకస్మాత్తుగా తమ కుటుంబానికి సన్నిహితుడైన మెహబూబ్ ఫాతిమాని స్టూడియోకి తీసుకువెళ్లి మేకప్ టెస్ట్ వగైరా చేశాడు సంతృప్తి చెందాడు "బేబీ! నా చిత్రంలో నీవే నాయిక పాత్రదారివి" అన్నాడు ఫాతిమా ఆనందించింది

నర్గీస్‌గా పేరు మార్పు

మెహబూబ్ తీస్తున్న "తక్‌దీర్"లో నాయికగా నిర్ణయించేక ఫాతిమా పేరుని నర్గీస్‌గా మార్చాడు । ఈ చిత్రంలో మోతీలాల్ నాయకుడుగా నటించాడు చిత్రం విడుదలయ్యాక నర్గీస్‌కి పేరు, ఇతర చిత్రాల్లో అవకాశాలు రా సాగాయి

16 ఏళ్ళ ప్రాయపు నర్గీస్ యవ్వనంలో అడుగిడింది తెల్ల సంపంగి లాంటి ముఖం, అమాయకపు కళ్ళు, గిలిగింతలు పెట్టే చిలిపి నవ్వులు ఎటువంటి వారినైనా ఇట్టే ఆకర్షించగలవు తక్ దీర్ (45) చిత్రం తన జీవితానికి తక్‌దీర్ (అదృష్టం) తెచ్చిపెట్టింది

అందాజ్ చిత్రం

మెహబూబ్ తీసిన హుమాయూన్,

అందాజ్‌లో నాయికగా నటించాక అటు చిత్రలోకంలో, ఇటు ప్రేక్షక లోకంలో నర్గీస్‌పై దృష్టి నిలిచింది ఎందరో నిర్మాతలు [illegible] తమ చిత్రాల్లో నటించమని కోరేవారు అయినా ఎక్కువ చిత్రాలు ఒప్పుకునేది కాదు

"అందాజ్"లో దిలీప్‌కుమార్, రాజ్‌కపూర్ నర్గీస్‌తో నాయకులుగా నటించారు ఈ చిత్ర నిర్మాణ కాలంలోనే రాజ్‌కపూర్ తొలి స్వంత చిత్రం "ఆగ్" నిర్మించ బూనుకున్నాడు అందులో ప్రధాన నాయికగా నర్గీస్‌ని నటించమని కోరాడు అందుకామె అంగీకరించింది

'ఆగ్' విడుదలయ్యాక నర్గీస్‌కి నటిగ మంచి పేరు వచ్చింది వాడియా వారి 'మేలా'లో దిలీప్ సరసన నటించింది ఈ చిత్రంలో నర్గీస్ అభినయం కన్నీరు కార్పించింది ప్రేక్షకుల చేత, ఈ చిత్రాన్నే కొద్ది మార్పులతో తెలుగులో 'చిరంజీవులు' అనే పేరుతో తీయడం జరిగింది

దీదార్, బాబుల్, అంగ్డాయి, దారోగాజి, మందిర్ నర్గీస్ హల్ చల్ రోమియో- జూలియట్ ప్యార్, బేవఫా, ఆశియానా, ప్యార్ కి బాతే, లాహోర్, చోరి

నర్గీస్

జాని పరదేశి, అన్‌హోని రాసి చోరీ చోరి, అధీరాత్, బిరహాకి రాత్, మదర్ ఇండియా, జోగన్, రాత్ ఔర్ దిన్ శీషా, ఇవిగాక రాజ్‌కపూర్ స్వంత చిత్రాలు ఆగ్ (49) బర్సాత్ (49) ఆవారా (51) ఆహ్ (53) శ్రీ చార్ సౌ బీస్ (55) జాగ్ తేరహో (56)లో నటించింది పై చిత్రాలు చూసిన సినీమా ప్రేక్షకులకు నర్గీస్ నటనలో గొప్పదనం తెలుసు! ఆయా పాత్రలకు చక్కని రూపకల్పన చేసి రాణించింది నాటి ప్రముఖ నటులైన మోతీలాల్, జైరాజ్ కరన్ దివాన్, అశోక్‌కుమార్ దిలీప్‌కుమార్ శ్యామ్ ప్రదీప్‌కుమార్ దేవానంద్ మొదలగు వారితో నర్గీస్ నాయికగా నటించింది అయితే రాజ్‌కపూర్- నర్గీస్ జంట [illegible]గా వెలుగొందడం జరిగింది

ప్రత్యేకించి మూడు చిత్రాల గురించి ముచ్చటించక తప్పదిప్పుడు ఈ మూడు చిత్రాలు నర్గీస్ శక్తి సామర్థ్యాలకు దర్పణం పట్టాయి అవి మదర్ ఇండియా, జోగన్, అన్‌హోని

ద్విపాత్రాభినయం

'అన్‌హోని'లో నర్గీస్ ద్విపాత్రాభినయం చేసింది ఒక తార రెండు పాత్రలు- రెండు మనస్తత్వాలను ఎలా భిన్నంగా వ్యక్తం చేయాలో అన్నది తేలికైన విషయం కాదు చతుర్విధాభినయాలు బాగా తెలిసుండాలి అన్‌హోని చిత్రం చూస్తే నర్గీస్ సాత్వికం ఆంగికం, వాచికం, ఆహార్యంలో ఎంత వైవిధ్యం కనపర్చిందో తెలుస్తుంది పెంకిపిల్ల వేషంలో సిగరెట్టు కాలుస్తూ దురుసుగా ఎవ్వరినీ ఖాతరు చేయని దానిలా నటిస్తుంది ఇంకో పాత్ర జమీందారిణి ఉత్తమ సంస్కారంతో హుందాగా ఉంటుంది రెండు పాత్రల స్వరూప స్వభావాలు అసమాన నటనా నైపుణ్యం చూపించింది మాటతీరు- నడక తీరులో మార్పు అనంతం ఆమె గురించి తెలియని వారైతే ఇద్దరూ వేరు వేరనుకుంటారు

'జోగన్' చిత్రంలో తను నటించిన పాత్ర తన జీవితం ప్రభావితం చేసింది నటిగా సౌభాగ్యాలు అనుభవిస్తున్న

(శ్రీ) జవహర్‌లాల్ నెహ్రూతో "ఊర్వశి"





శ్రీ యస్.వి. రాధాకృష్ణతో. తొలి పద్మశ్రీ

ఉన్నత వంశ యువతి, అనివార్య కారణాలు వల్ల అన్నిటిని త్యజించి సన్యాసినిగా (జోగన్) మారుతుంది ఈ పాత్ర ప్రభావంతో నర్గీస్ నిరాడంబర జీవితం అవలంభించింది ఎప్పుడూ తెలుపు రంగు వస్త్రాలనే ధరించేది 'శ్వేతాంబరధారిణి' అనేవారు ఆమెను

'మదర్ ఇండియా' చిత్రంలో పత్నీపడుచుగా మొదట కనిపించి ఆ తర్వాత గృహిణిగా, తల్లిగా, వృద్ధురాలిగా వయసు మార్పులుతో పాటు నటనలో ఆ మార్పులు చూపడంలో నర్గీస్ ప్రతిభ కొనియాడదగింది ఆ పాత్ర పోషించడంలో ఆమెకు సాటి లేరు!

ఈ 'మదర్ ఇండియా' చిత్ర నిర్మాణం సమయంలో అగ్ని ప్రమాదానికి గురై బాగా శరీరం కాలిపోయి ఆస్పత్రిలో కొన్నాళ్ళుండడం జరిగింది ఈ చిత్రంలో తన రెండో కొడుకుగా నటించిన సునిల్‌దత్ అగ్ని ప్రమాదం నుంచి రక్షించాడు రోజూ ఆస్పత్రికి వచ్చి చూస్తుండేవాడు సునిల్‌దత్ మంచితనాన్ని, సేవా ధర్మాన్ని గుర్తించిన నర్గీస్ తన కంటే సంవత్సరం చిన్నయిన సునిల్‌దత్‌ని తను ఇష్టపడితే 11 3-1958దిని పరిణయమాడింది

గృహిణిగా మారాక చిత్రాల్లో నటించడం విరమించుకుంది చేయవలసిన ఒక చిత్రం 'రాత్ ఔర్ దిన్' తర్వాత పూర్తి చేసింది ఈ చిత్రం ద్వారా 'ఊర్వశి' అవార్డు పొందింది (1968)

"నేను నటిగా ఇంత ఎదిగానంటే అందుకు ప్రోత్సహించిన మా తల్లిగారిని, మెహబూబ్‌సాబ్‌ని ఎప్పుడూ స్మరిస్తుంటాను వారిద్దరి ఋణం తీర్చుకోలేనిది మెహబూబ్‌సాబ్ స్కూల్‌లో విద్యార్థినిగా సుశిక్షితురాలిని కావడం వల్ల వారి ఆదేశాల మేరకు నటించి రాణించగలిగాను వారు నాకు పూజ్యనీయులు వ్యాపార నిబంధనలు మా మధ్య లేవు వారు ఇవ్వ నిశ్చయించుకున్నది ఇచ్చేవారు అప్పుడు కథని, పాత్రల తీరుని బట్టి నటీనటులని నిర్ణయించుకునేవారు ఇప్పుడు ఆ పద్ధతి సమసిపోయింది నటీనటులను బట్టి పాత్రలను సంఘటనలను అప్పటికప్పుడు అల్లుతున్నారు" అని అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా ఒకసారి వెల్లడించింది

గృహిణిగా

ఆమె గృహిణిగా మారాక పూర్తిగా చిత్రాల్లో నటించడం మానుకోవాలని నిశ్చయించుకుంది అప్పటికి మోహన్ సెగాల్ తీసిన "లాజవంత్" పూర్తి కావల్సి వుంది అది పూర్తి చేసింది 1959లో విడుదలయింది అయితే నర్గీస్ అన్న అక్తర్‌హుసేన్ మంచి పాత్ర బలం కథను నర్గీస్‌కు వినిపించడం, ఆ పాత్ర నటించడానికి నర్గీస్ ఒప్పుకోవడం జరిగింది '1961' తియ్యాలనుకున్నది ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్నాళ్ళు, నర్గీస్ పిల్లలను కనడం వల్ల కొన్నాళ్ళు చిత్ర నిర్మాణం కొనసాగలేదు 1968 సం ఈ చిత్రం "రాత్ ఔర్ దిన్" విడుదల కావడం నర్గీస్‌కి 'ఊర్వశి' అవార్డు రావడం జరిగింది

నటనకి స్వస్తి పలికి సాంఘిక సేవా కార్యక్రమాలు చేపట్టింది 1964 సం లో కార్లోవ్యారి ఫిల్మ్ ఫెస్టివల్‌కి జూరీ సభ్యురాలుగా వెళ్ళింది 67 సం లో మాస్కో ఫిల్మ్ ఫెస్టివల్‌కి చిల్డ్రన్స్ ఫిల్మ్ సెక్షన్‌కి జూరీగా పాల్గొంది

తన భర్త సునిల్‌దత్ తీసిన ప్రయోగాత్మక ఏకపాత్ర చిత్రం "యాదే" (65) కథను రూపొందించింది

భారత ప్రభుత్వపు 'పద్మశ్రీ' పురస్కారాన్ని 1958లో గ్రహించిందితే 2-4-1980దిన నర్గీస్ రాజ్యసభ

నర్గిస్

సభ్యురాలిగా భారత రాష్ట్రపతి నామినేట్ చేయగా 9 C 80 తేదీన రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణం చేసింది

ఈమె ఆధ్యాత్మిక గురువు స్వామి దీముక్తానంద్ (గణేష్‌పురి ఆశ్రమం) షిర్డీ సాయిబాబా ఆశ్రమంలో పూజలు చేయించేది దైవభక్తితో పాటు సేవా దాన ధర్మాలు ఎక్కువ చేస్తుండేది

దురదృష్టవశాత్తు ఆమెకు ఆరోగ్యం లోపించింది వైద్య పరీక్షలో కేన్సర్ గా నిర్ణయింపబడ్డంతో న్యూయార్క్‌లోని స్లోన్‌కెట్టరింగ్ ఆస్పత్రిలో కొన్ని వారాలు వుండి చికిత్స పొందింది బొంబాయి తిరిగి వచ్చి ప్రశాంతంగా వుంచని పత్రికలు వార్తలు కూడా ప్రచురించాయి అయితే ఆ వార్త విన్న కొద్ది రోజులకే ఆమె మరణవార్త వింటామని ఎవరూ ఊహించలేకపోయారు! తే 3 5 1981 ది ఉదయం గంటలకు అంతిమ శ్వాస విడిచింది సినీమాతకం బంధు మిత్రులు సినీమా ప్రేక్షకులు అంతా శోకతప్తమయి ఆమె నటుల తల్చుకొని కన్నీరు కార్చవలసి వచ్చింది అంతటి మహానటి హిందీ చిత్రసీమలో మళ్ళీ చూడగలమా అనే దుఃఖం వెల్లుబికింది 52 ఏళ్ళకే నూరేళ్ళు నిండేయా నర్గిస్‌కి అని ఆవేదన చెందారు కళాభిమానులు

భర్త ముగ్గురు పిల్లల మనో వ్యధ ఏమని చెప్పగలం? తన కొడుకు సంజయ్‌దత్ నటించిన తొలి చిత్రం రాకీ మరో వారంలో విడుదల కానున్నది తన కొడుకు ఎలా నటించాడో చూడాలనుకుంది ఇంతలో విధి బలీయమైంది ఆమె పాంచభౌతిక దేహం మట్టిలో కలిసింది!

భారతప్రభుత్వం నర్గీస్‌దత్ పేరు మీద ఉత్తమ కళాత్మక విలువలు గల్గిన చిత్రానికి స్వర్ణకమలం బహుమతి ప్రతి ఏటా ఇవ్వడం జరుగుతుంది

రష్యాలో నర్గీస్‌కి అభిమానులు చాలా అధిక సంఖ్యలో వున్నారు ఆ దేశంలో నర్గీస్ ట్రస్ట్ కూడా వుంది

నర్గీస హిందీ చిత్రాల నటిగా అత్యున్నత స్థానం అలంకరించింది అలాగే ప్రేక్షకుల హృదయాలలో కూడా ఉన్నత స్థానం పొందింది ఆమె చిత్రాలు చూచిన ప్రేక్షకులు ఆమెని స్మరించకుండా వుండలేరు

- ఆరివాక సూరిబాబు



"మదర్ ఇండియా"గా...



క్రొత్త సీరియల్ ప్రారంభం!

ప్రణయవల్లరి

యర్రసంట్ల వరలక్ష్మీదేవి

రామకృష్ణ నాటకం చూస్తున్నాడే గాని అతడి దృష్టి అంతా ఆ హీరోయిన్ రజని మీదే. ఆమె నవ్వినప్పుడల్లా అతడి హృదయంలో ఏదో చిన్న బాధ కల్గుతూంది. అతడిది ఒకటే ఆలోచన... ఆమె ఎవరో కనుక్కోవాలి– ఆమెతో ఎలాగైన స్నేహం చేయాలి. రజని ఆ ఫ్లడ్ లైట్లలో విద్యుల్లతలా మెరిసి పోతోంది. ఆమె తలకు చుట్టుకున్న ఆ పెద్ద ముడి, ఆ పొట్టి చేతుల పలుచని జాకెట్టు, అందులోంచి అగుపిస్తున్న బ్రా, ఒంటికి అంటుకునేటట్లు కట్టుకున్న ఆ షిఫాన్ చీర, మెరిసే కండ్లు, ఎత్తైనఆమె వక్షం రామకృష్ణని ఎంతగానో ఆకర్షించాయి.

"ఒరే గణపతి– ఎవర్రా ఆ హీరోయిన్?"

"ఆ హీరోకి కాబోయే భార్య– ఉష్ మాట్లాడకు, తరువాత చెప్తాలే" అని కసురుకున్నాడు ప్రక్కన కూర్చున్న స్నేహితుడు గణపతి. గణపతికి నాటకాలంటే తెగ పిచ్చి. వాడికి తెలియని నటుడుగాని, నటిగాని రంగస్థలం మీద ఉండరు.

నాటకం ముగిసింది అందరు హాలు బయటకు వచ్చారు రామ-కృష్ణ తన నీలం ఫియట్ కారె క్కాడు.

"ఇప్పుడు చెప్పు - ఏమా కథ?" అని గణపతి అడిగాడు, కారులో రామకృష్ణ ప్రక్కన కూర్చుంటూ

"కథ కాదురా ఆ హీరోయిన్ చాల బాగుందికదూ?"

"బ్రహ్మాండంగా ఉంది ఇప్పుడిప్పుడే ఎదుటకు వస్తోంది మునుపన్ని సైడు వేషాలే వేసేది ఇంతకీ నీకేమా శ్రద్ధ? ఏమైన నాటకంలో బుక్ చేద్దామను కుంటున్నావా? అలాగైతే చెప్పు నువ్వు ప్రొడ్యూసర్‌వి, నేను డైరెక్టర్ని, యాక్టర్ని- ఏమంటావు?"

"దానికేంలే - ఇంతకీ ఆ పిల్లకి పెండ్లయిందా లేక కుమారియేనా?"

"ఇంకా కుమారియే - త్వరలో పెండ్లి చేసుకోదు కూడ"

"ఆ పిల్ల అడ్రసేమిటి -మనిషె లాంటిది?" రామకృష్ణ మెల్లగ కథలోకి దిగేడు

గణపతి ఓసారి రామకృష్ణని ఎగాదిగా చూసాడు

"ఏమిట్రా రామకృష్ణ - ఏమిటి నీ బాద?"

"ఆ పిల్లమీద మనసు పోయిందిరా"

"వెర్రినాయిన! ఆ పిల్లేం ఖర్మ - నీ కందరి పిల్లలమీద మనసు పోతూనే ఉంటుందిలే ఆఖరికి ఎవర్తైనా బాగా లెంపలు వాయించేస్తుంది, అప్పుడు బుద్ధిగ పడుంటావు

రామకృష్ణకు చిరుకోపం కల్గింది

"పిచ్చివాగుడు కట్టిపెట్టి ఆ పిల్లది ఏ కులం? ఎక్కడుంటుంది చెప్పు?'

"కుల మేమిటోయి వెర్రినాయనా! సినీమా వాళ్ళకి, నాటకం వాళ్ళకి కులా లుండవు– అభిరుచులు, కోరికలు తప్ప ఇంతకీ ఆ అమ్మాయిని పెండ్లాడుదా మనుకుంటున్నావా చెప్పు, రాయబారం నడుపుతా '

"ముందు ఆ అమ్మాయి పరిచయం

నాకు కావాలి తరువాత ఆమె మనస్సును - నేను తెల్సుకోవాలి నాకు తెలియదు గాని ఆమె యవ్వనం, ఆమె సోయగం నన్ను వశుణ్ణి చేసుకున్నాయి ఆ అమ్మాయి స్నేహం నేను ఎలాగైనా చెయ్యాలి ఒరే గణపతి– ఈ సహాయం చేసిపెట్టరా, నీ కెంతైనా పుణ్యం కల్గుతుంది

"అయితే ఓ పని చెయ్యి– మనిద్దరం వాళ్ళింటికి నేరుగపోయి 'నీ స్నేహం కావాలి' అని చెప్తే నలుగురు మూగి మనిద్దర్ని పిచ్చివాళ్ళుగ పరిగణించి వాళ్ళేరు పిచ్చాసుపత్రిలో పడేస్తారు ఆ అమ్మాయి మంచి పిల్లలాగుంది అందుకె ఆ పిల్ల పరిచయం, స్నేహం కావాలంటే ఆ అమ్మాయిని మనం నా నాటకానికి బుక్ చేయాలి ఓ నెల్లాళ్ళ రిహార్సల్సుంటాయనాలి ఆ అమ్మాయి నాటకం రేటు నూరు రూపాయలు, మనం ఆ అమ్మాయిని హీరోయిన్‌గా బుక్ చేసి రెండు వంద లిద్దామందాం ఎగిరి గంతేసి ఒప్పుకుంటుంది రిహార్సల్సుకి నువ్వు రోజు వచ్చి ఆమె పరిచయం బాగా చేసుకోవచ్చు అందుకే నా మాట విని నా నాటకానికి మదుపు పెట్టు ఒక వెయ్యి రూపాయలు మదుపు పెడ్తే చాలు నాకు పుణ్యం దక్కుతుంది, నీకు పురుషార్థం దక్కుతుంది– ఏమంటావు?

"సరే– గణపతి! నీకీ నాటకాల పిచ్చి, నాకు ప్రేమ పిచ్చి! అయితే ఎప్పుడు వెళ్దామంటావు, ఆ అమ్మాయి ఇంటికి?





మరి ఏ నాటకం వేస్తావు?"

'రజని యారాడపార్కు దగ్గరలో కంచివారి వీధిలో ఉంటూంది నేను రాసిన కొత్త నాటకం 'మట్టిలో మణి' ఆడదాం నీలాంటి ప్రొడ్యూసరు నాకు దొరికేక మరే ఇబ్బంది ఉండదు నాటకం బ్రహ్మాండంగా ఆడేద్దాం ఎల్లుండి మంగళవారం మంచి రోజు నేను మీ ఇంటికి వస్తాను ఇద్దరం నీ కారులో గొప్పగా వెళ్దాం- ఏం?

"సరే మరచిపోకు- నువ్వు వచ్చినప్పుడు మా మేనమామకు ఎదురు పడకు ఆయన బోలెడన్ని ప్రశ్నలు వేస్తాడు- జాగ్రత్త! నీ వీధి వచ్చేసింది ఇక్కడే దిగుతావా? అని గణపతిని వాడి వీధి వద్ద దింపి, కులాసాగా ఓ సినీమా పాటను హమ్ చేస్తూ ద్వారకానగర్‌లో నున్న తనింటికి పోయాడు రామకృష్ణ

★ ★ ★ ★ ★ ★ ★ ★



ఆ మరునాడు రామకృష్ణ బాగా ముస్తాబై గణపతిని తీసుకుని యారాడ పార్కు దగ్గరకు రజనింటికి వెళ్లాడు అరుగు మీద రజని తండ్రి ఘాటైన చుట్ట కాలుస్తూ తన్మయత్వంలో కూర్చుని ఉన్నాడు ఇంటి లోపలికి ఆహ్వానించింది చిరు నవ్వుతో రజని తల్లి నర్సమ్మ, బయట నున్న అందమైన కొత్తకారును చూసి, వచ్చిన ఆసామి అంతస్థును అంచనా వేస్తూ ఆ చిన్న పెంకుటిల్లు వాళ్ళ స్వంతమే రజని తండ్రి ఒకప్పుడు దర్జీపని చేసి బాగా డబ్బు గడించిన వాడే తరువాత వాతం చేసి కుడి చెయ్యి పని చెయ్యడంలేక మరి ఆ కత్తిరింపులు, కుట్లడాలు చెయ్యలేక పోయేడు అతడి భార్య మాత్రం ఇంట్లో ఒక మిషనుంచుకుని ఆడవాళ్ళకు కావల్సిన రవికలు, లంగాలు కుట్టి కాస్త గడిస్తుంది రజనిని స్కూలు ఫైనలు వరకు చదివించింది ఇంకా పన్నెండేళ్ళ మరో కూతురు, పదేళ్ళ కొడుకు ఉన్నారు దగ్గరలో నున్న స్కూల్లో చదువుతున్నారు కూతుర్లు ఇద్దరు చక్కని వాళ్ళే

రెండో కూతుర్ని కూడా వయసొచ్చేక నాటకాలలో పెడ్దామన్న సంకల్పం ఆవిడకుంది నర్సమ్మ ఎన్నో కథలు వింది- ఇలా నాటకాలలో వేషాలు వేసినవాళ్లే తరువాత అదృష్టం కలిసి వచ్చి సినీతారలై లక్షలకు లక్షలు గడించి పోస్తున్నారు నర్సమ్మ అందమైనదే- ఇప్పటికి ఆ చాయలు బాగానే ఉన్నాయి ఇప్పుడున్న భర్త ఆమెకు మూడవభర్త

మొదటి భర్త ఆమెకు జ్ఞాపకమేలేదు ఎప్పుడో చిన్నప్పుడు జరిగిన వివాహమది తరువాత అతడు చచ్చిపోయాడో రంగంకు పారిపోయాడో ఎవ్వరు చెప్పలేక పోయారు తరువాత మరొకడిని ఆవిడే ప్రేమించి కట్టుకుంది అతడికి ఓ పెద్ద కిళ్ళీబడ్డీ ఉండేది మనిషి అందమైన వాడే- గాని రోజు తప్పత్రాగి ఇంటికి వచ్చేవాడు మూడునుబట్టి సరసమో, విరసమో చేసేవాడు రాను రాను వాడి త్రాగుడు బాధపడలేక, వాడిమీద మోజు పోయాక, కూతురు లక్ష్మిని తీసుకుని దర్జీ

అప్పలస్వామితో విశాఖపట్నం లేచి వచ్చింది, తాడేపల్లిగూడెం నుంచి లక్ష్మికి యుక్త వయస్సు వచ్చేక చదువును స్కూలుఫైనల్‌తో [illegible] తెల్సి వాళ్ళద్వారా నాటకాల కంపెనీలకు పరిచయం చేయించింది తరువాత లక్ష్మి మెల్ల మెల్లగ అనుభవం గడించి ముందుకు వచ్చింది క్రమేపి తన పేరును లక్ష్మినుంచి రజనిగ మార్చుకుంది

స్వతహాగా అందమైంది రజని, తరువాత నాటకాల రాణింపు కల్గింది స్వరం బాగుంది- మాట తీరుంది ఎక్కడ వినయం చూపాలో ఎక్కడ గడసరిగ వ్యవహరించాలో రజని తెల్సుకుంది తల్లి సలహా ఉండనే ఉంది

"నమస్కారం! అలా కూర్చోండి "

"నమస్కారమండి నా పేరు గణపతి మీరు వినే ఉంటారు నాది వినోద్ ఆర్ట్సు కంపెని ఈ ఊరులోను, విజయనగరం పరిషత్తులలోను చాల నాటకాలు ప్రదర్శించాం "

"ఆ! ఆ! విన్నాము మీది పేరుబడ్డ నాటక సమాజమే ఏమమ్మా రజనీ! నీకు తెల్సుకదూ?"

అమ్మ ప్రక్కన నిల్చున్న రజని తలాడించింది

"మరి మీరు మీ సమాజం ఆడిన నాటకాలలో నన్నెప్పుడు బుక్ చేయలేదు," అని రజని గణపతిపై నిందారోపణ చేసింది

"అందుకే కదండి, ఆ లోటు భర్తీ చెయ [illegible] మేము వచ్చింది "

"చాల సంతోషమండి," అంది రజని

"అతనెవరో చెప్పారుకాదు," రజని తల్లి నర్సమ్మ అడిగింది రామకృష్ణ రీవిని, అతడి వేష భాషని చూసి అతడే ఆ కారు స్వంతదారుడని గ్రహించింది


"ఇతనిపేరు రామకృష్ణ చాల డబ్బున్న వ్యక్తి మా సమాజానికి వెన్నుముకలాంటి వాడు కళాపోషకుడు నాటకాలంటే చాల ప్రీతి "

"నమస్కారమండి," తల్లి, కూతురు ఇద్దరు ఒకేసారి చెప్పారు

రామకృష్ణ ఉబ్బిపోయి ప్రతి నమస్కారం చేశాడు

"చూడండి- మా నాటక సమాజం తరపున 'మట్టిలో మణి' అనే నాటకం ఆడదల్చాము ఆ నాటకం నేను వ్రాసిందే. మన ఊరిపోర్టులో జరిగే పరిషత్తులో ఆ నాటకం ఆడదల్చాము ఆ నాటకంలో హీరోయిన్‌గా రజనిగారిని ఎన్నుకున్నాం ఆమెను బుక్ చేయడానికే వచ్చాము మీ కండిషన్సేమిటో చెప్తే సంతోషిస్తాము," అన్నాడు గణపతి

"కండిషన్సు కేమున్నాయిలెండి ఎన్ని రిహార్సల్సు అవుసరమవుతాయి? ఎక్కడ రిహార్సల్సు వేయదల్చారు?" అడిగింది రజని



"మీరు ఒప్పుకుంటే నాటకం ప్రతిని రేపు మీకు పంపిస్తాను మీరు చదువుకోండి వారం రోజుల తరువాత రిహార్సల్సు మొదలెడ్తాం వారానికి మూడు రోజులు అంటే రోజు విడిచి రోజున రజనిగారు వస్తే చాలు. మొత్తం పదిహేను రిహార్సల్సుకి రావల్సి ఉంటుంది మహారాణిపేటలో ఒక ఇల్లు తీసుకుంటున్నాము అక్కడ రిహార్సల్సు జరుగుతాయి, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు మీకు ఇబ్బంది ఉండదనుకుంటాను?"

అన్ని రిహార్సల్సే- ఓ పదితో సరిపెట్టుకోలేరు?"

"అలా కుదరదండి- మరి పరిషత్తు కాంపిటీషన్సు కాబట్టి పగడ్బందీగా వెళ్ళాలి ఫస్టు ప్రయిజు కొట్టెయ్యాలి ఈ నాటకం సక్సెస్ అయితే తరువాత విజయనగరం పరిషత్తుకు, నెల్లూరు పరిషత్తుకు కూడ తీసుకుని వెళ్దామని ఉంది అప్పుడు అయిదేసి రిహార్సల్సుతో సరిపెట్టుకుంటాం మీకివ్వవల్సింది ఆ మొత్తమే ఇస్తాం "

"అమ్మాయి! మరి సంశయించకు వాళ్ళది పేరుమోసిన సమాజం ఒప్పుకో మరి గణపతిగారు! ఎంత ఇవ్వదల్చారో చెప్పారు కారు "

"నూటయాభై రూపాయలిస్తామండి మీ అమ్మాయి రిహార్సల్సుకు రావడానికి పోవడానికి బస్సు ఖర్చులు, టిఫిను కాఫీ ఖర్చులు మేము ఇస్తాము"

"నూటయాభై చాల తక్కువండి ఆ మధ్యన ఓ నాటకానికి మీకు తెల్సే ఉంటుంది 'బంగారు బాట'కి ఏడు రిహార్సల్సుకి రెండు వందలు, ఖర్చులిచ్చారు మీవి పదిహేను రిహార్సల్సు కాబట్టి రెండు వందల యాభై చేసుకోండి పెద్దవాళ్ళు మీ కదో లెక్కకాదు "

రామకృష్ణకు ఈ బేరం విసుగ్గానే ఉంది. గణపతి జవాబు చెప్పేలోగా తనే అందుకుని-

"సరే మీమాటే కానీండి. రెండు వందల యాభై ఖరారు" అనేశాడు గణపతి చిరుకోపంతో చూచాడు. గణపతికి

తెల్సు రజని రెండు వందలకు ఎగిరి గంతేసి ఒప్పుకుంటుంది. మధ్యన ఈ రామకృ[illegible] హీరోలా [illegible]
[illegible]

"ఏమైన యడ్వాన్సు ఇయ్య మంటారా?" అని రామకృష్ణ అడిగాడు.

"మరేం - ఓ వంద ఇప్పించండి" అంది నర్సమ్మ.

గణపతి రామకృష్ణ వైపు చూచాడు. రామకృష్ణ రజని వైపు చూస్తూ ప్యాంటు జేబులోని వాలెట్ తీసి అన్ని నోట్లలోని ఒక నోటుని సుతారంగ తీసి రజని తల్లికి అందించాడు. వాలెట్‌లోని అన్ని వంద నోట్లను చూడగానే రజని తల్లి కండ్లు మెరిసేయి.

"మరి వెళ్తొస్తామండి. రేపీపాటికి నాటకం ప్రతిని పంపిస్తాను. వచ్చేవారం నుండి రిహార్సల్సు ప్రారంభిద్దాం. నేను వచ్చి మిమ్మల్ని తీసుకుని వెళ్తానులెండి" అని ఇద్దరు స్నేహితులు వచ్చేశారు.

రామకృష్ణ దీక్షగా రజనిని చూడడం నర్సమ్మ కనిపెట్టింది. అతడి పర్సులోని డబ్బు చూచింది. ఆమె మెదడులో ఏదో ఆలోచన అంకురించింది. రజని ఆలోచనలు వేరేగా ఉన్నాయి. గణపతి గారి సమాజంలో హీరోయిన్‌గా బుక్ అవడం, ఆశించినదానికంటే ఎక్కువ ముట్టడం, ఇక పరిషత్తులలో పేరు తెచ్చుకోవచ్చున్న ఆశ ఆమెను ఆనంద పర్చాయి.

2

అనుకున్న తారీఖున రిహార్సల్సు మొదలెట్టారు. మొదటే రిహార్సల్సుకి పిలవడానికి రామకృష్ణ తన కారును తీసుకుని గణపతితో యారాడ పార్కుకి వెళ్ళాడు. ఆ సరికి రజని బాగా ముస్తాబై యుంది. ఆనాడు రిహార్సల్సు పూర్తయ్యేవరకు రామకృష్ణ కూర్చు న్నాడు. మధ్య మధ్యన రజని, రామకృష్ణ ఆమె నటనను మెచ్చుకున్నప్పుడల్లా చిరునవ్వులు చిందిస్తునే ఉంది. రామ కృష్ణకు ఆహ్లాదంగ ఉంది. రామకృష్ణ లాంటి మోతుబరి ప్రొడ్యూసర్‌గ దొరికి నందుకు గణపతికి చాల ఉల్లాసంగా

ఉంది. రెండు రిహార్సల్సు అయాక, మరి చిరునవ్వులతో తృప్తి చెందలేక రామకృష్ణ అసిస్టెంటు డైరెక్టరయి, రజనికి సలహాలిస్తూ మాటలాడడం మొదలెట్టాడు. రజని సిగ్గు పడుతూనే రామకృష్ణతో మాటలు కలిపేది. అయిదు రిహార్సల్సు అయినాక, ఒకనాడు రామకృష్ణ రజనిని ఆమె ఇంటి దగ్గరకు దిగబెట్టి వస్తానని బయలు దేరాడు. గణపతి కూడ వస్తానంటే కండ్లతో వారించాడు ఆ ఆఖరు సీనుని మరోసారి చెయ్యమని చెప్పి. ఆ సీనులో రజని లేదు.

"ఆరుగంటలేనా కాలేదు ఇప్పుడు ఇంటికిపోయి ఏం చేస్తారు?"

"ఏం లేదనుకోండి - కాని ఏం చేద్దామంటారు?"

"అలా రామకృష్ణ బీచికిపోయి క్వాలిటీ రెస్టారెంటులో కాఫీ త్రాగుదాం".

"సరే"

రామకృష్ణ హుషారుగ కారుని బీచికి పోనిచ్చాడు.

క్వాలిటీలో కూర్చున్నాక రామకృష్ణ అడిగాడు–

"రజనిగారు! ఫలహారం యేమిటి తీసుకుందాం?"

"మీ ఇష్టం."

"ఏమండోయ్– అన్నిటికి మీ ఇష్టం అనేస్తున్నారు, ప్రమాదం సుమా!

రజని ఓరగ, అందంగ, చిరునవ్వుతో రామకృష్ణని చూసింది–

"ఏమిటో ఆ ప్రమాదం?"

"ఇట్లాంటిదే," అంటూ రామకృష్ణ టేబిల్‌పైనున్న రజని మృదువైన చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. ఆ మెత్తని వెచ్చని స్పర్శకు రామకృష్ణ లేతయౌవనం పులకించింది.

వెంటనే రజని చేతిని తీసుకోలేదు. తను ఏదో తియ్యని బాధను అనుభవిస్తున్నట్లుగ ఓ చిన్న నిట్టూర్పు విడిచింది. ఇంతలో సర్వరు టేబిలుదగ్గరకు వచ్చాడు. రజని సిగ్గుపడుతు మెల్లగ చేతిని తీసుకుంది. రామకృష్ణ సమోసాకి, నెస్‌కాఫీకి ఆర్డరిచ్చాడు.

ఇద్దరు తరువాత ఆనందంగ సముద్రాన్ని చూస్తు కూర్చున్నారు. రామకృష్ణ ప్రేమ విషయం మరేమి ప్రస్తావించలేదు. ఏవేవో ఆ నాటకం విషయాలు మాట్లాడుకున్నారు. అరగంట తరువాత రజనిని వాళ్ళింటివద్దకు దిగబెట్టి వచ్చాడు రామకృష్ణ.

రామకృష్ణ ఒక్కడు కారులో ఆలస్యంగ రజనిని తీసుకుని రావడం రజని తల్లి చూచింది.

"ఏమే- ఏమిటి సంగతి ఆలస్యంగ వచ్చావు?"

రజని గలగల నవ్వనారంభించింది.

"ఎందుకేఆ నవ్వు- ఏమయింది?"

"ఆ అబ్బాయి ప్రేమలో పడ్డాడు."

"ఎంత వరకు వచ్చిందే వ్యవహారం?"

"చేతులు పట్టుకున్న వరకు," అని నవ్వుతూ చెప్పింది.

"అయితే నవ్వెందుకు?"

"ఆ అబ్బాయి బెదురు- ఆ సీరియస్‌నెస్ చూస్తుంటే నాకు నవ్వువస్తుంది

"బేరం చవగ్గా పోనీయకు- అది పెద్ద చేప, గాలం బలంగా వేయాలి "

రానున్న పరిణామాన్ని ఇద్దరు ఊహించుకోలేకపోయారు

రామకృష్ణకు రజని మీద వ్యామోహం రోజురోజుకి ఎక్కువ కాజొచ్చింది అప్పుడప్పుడు రిహార్సల్సులో సలహాలిస్తు హీరోయిన్ రజనిని ఇటు అటు సర్దుతు స్టేజిమీద ఎటువంటి పోజులో నిలబడితే బాగుంటుందో చెప్తుండేవాడు అతడి సలహాలను రజని మెచ్చుకుంటుండేది గణపతి విసుక్కున్నా బైటకు ఏమి అనేవాడు కాదు ఆ నాటకం ట్రూపుకు కాఫీ ఫలహారాలకు కావల్సిన ఖర్చు, ఆ ఇంటి అద్దె అంతా రామకృష్ణే భరించేవాడు రామకృష్ణకు ఆ ఖర్చు ఓ భారం కాదు గణపతికి తెల్సు రామకృష్ణ బంగారు బాతని

గణపతికి ఇట్లాంటి ప్రేమ వ్యవహారాలు అంటే వెగటు అతడు చాల శ్రద్ధతో ఎలాగైన పరిషత్తులో ప్రథమ బహుమతిని పొందుదామని నాటకాన్ని ప్రాక్టీసు చేస్తున్నాడు సమాజ వర్గాలలో అతడు మంచి డైరెక్టరని, మంచి ఏక్టరని ప్రతీతి రజని కూడ రామకృష్ణ ప్రేమను చాల ఈజీగా తీసుకుంది పెద్దగ పట్టించుకోలేదు ప్రతి నాటకం ఆడేటప్పుడు ఇట్లాంటి రామకృష్ణలు ఆమెకు ఎదురవుతుంటారు ఆమె అతిమెలకువగ ప్రవర్తించి, ఎవర్ని బాధించకుండ బయట పడుతుంటుంది నేర్పుగ రజనికి తెల్సు చక్కని నటికి ఆ వృత్తిలో ఉన్న బాధ ఆమె సౌందర్యం విలువ ఆమెకు తెల్సు చవకగ ప్రవర్తిస్తే ఆ వృత్తిలో ఎక్కువ కాలం నిలువలేదని తెలియని అవ్యక్తురాలు కాదు రజని

హెన్నా బదులు మరో కొత్త నటి

'హెన్నా'లో నటించేందుకు మరో కొత్త నటిని రణధీర్‌కపూర్ వెతుకుతున్నాడని వదంతులు వ్యాపించాయి రిషీ జుహీని రికమండ్ చేశాడట కాని ఒప్పుకోలేదట. చాలా మంది ఈ పాత్ర కోసం ఎగబడ్డారు. చివరికి వదంతులు నిజంచేస్తూ మరాఠీ నటి అశ్విని భావే ఈ పాత్రకు ఎంపికటుంది జంతర్ మంతర్ సీరియల్‌లో యీమె నటించిందట

రిహార్సల్సుకి రజని బస్సులో వచ్చేది. తిరిగి ఇంటికి రామకృష్ణ దిగబెట్టేవాడు తనకారులో. ఇదిప్పుడు అలవాటయింది

ఓనాడు రామకృష్ణ సాయంత్రం బీచికి వెళ్దామన్నాడు రజని సరేనంది రజని కారులో రామకృష్ణ ప్రక్కన ముందు సీట్లో కూర్చుంది రామకృష్ణ కారుని బీచి రోడ్డుపై బీమిలివైపు పోనిచ్చాడు కొండ మలుపు తిరిగింతరువాత నిర్మానుష్యంగనున్న ప్రదేశంలో ఒక ప్రక్కకు కారును ఆపాడు

"రజనిగారు! మీరు మరోలా భావించకపోతే మీకో చిన్న బహుమతి ఇవ్వాలని ఉంది"

"నాకెందుకండి బహుమతి- నేనేం చేశానని?"

"మీ అందానికి నా కానుక- నా ఆనందానికి మీరు పుచ్చుకోవాల్సిందే, కాదని నన్ను బాధించకండి," అని డాష్ బోర్డులో పెట్టిన అట్టపెట్టె తీసి రజనికి దగ్గరగచేరి అందించాడు

"మీరు కవులయిపోతున్నారో" అని నవ్వుతూ అందుకుంది మూతతీసింది అందులో గులాబిరంగు విమల్ పోలిస్టర్ చీర ఉంది చీర సుమారు రెండు వందల రూపాయలవరకుంటుంది చాల అందంగ ఉంది చీరను చూడగానే రజని మనస్సు ఆనందంతో ఉప్పొంగింది

"చాల థాంక్సండి- చాల ఖరీదైన బహుమతే ఇచ్చారు "

"ఛీ- ఏమంత ఖరీదు కాలేదు- నిండా రెండువందలు కూడ లేదు. మీకు నచ్చిందా?"

"నచ్చుటమేమిటండి- చాల బాగుంది," అని చిలిపిగ, ఓరగ చూస్తూ-? మరి నేను మీకే బహుమతి నివ్వగలను చెప్పండి?" అంది

రామకృష్ణ జవాబుగ రజనిని తన చేతులలోకి తీసుకున్నాడు రజనిని గాఢంగ చుంబించాడు తన కౌగిలిలో నలిపివేశాడు రజని ఏమి అడ్డు చెప్పలేదు సంతోషంతో రామకృష్ణను అదుముకుంది

కాస్సేపటికి దూరం నుంచి మరేదో కారువస్తుంటే ఇద్దరు విడిపోయారు

"ఆలస్యమవు తుందండి- మరింటికి పోదాం- మా అమ్మ నా కోసం యెదురు చూస్తుంటుంది

"రజని! నిన్ను చాల గాఢంగ ప్రేమిస్తున్నాను తెల్సునా?"

"నాకింకా తెలియక పోవడమేమిటండీ అని అందంగ నవ్వేసింది

"మరినువ్వో?

"మొగవారు గనుక వెంటనే చెప్పగల్గారు, ఆడదాన్ని ఎలా చెప్పగలను?

"నువ్వు నన్ను ప్రేమిస్తే నాకు చక్కని ముద్దియ్యి '

రజని రామకృష్ణ తలను రెండు చేతులతో పట్టుకుని పెదవులపై తన పెదవులను మెత్తగ చేర్చింది రామకృష్ణ మళ్ళీ చేతులు జాస్తుంటె కిలకిలా నవ్వుతూ- "ఆగండి అబ్బాయిగారు- ఎక్కువ తీపి కూడదు ఇవాళ కంతే

'నువ్వు రేపకు పెడితే ఎలా రజని?'

"అది అంతే- ఈ వ్యవహారం గురించి మనిద్దరం ఆలోచించుకోవాలి '

"నీ కోసం ఏమి చెయ్యమన్నా చేస్తాను

"మరేం చెయ్యక్కరలేదు గాని- నన్ను పెండ్లి చేసుకోండి' అని నవ్వుతూ బీజం వేసింది

రామకృష్ణ చలించ లేదు

"తప్పకుండ పెండ్లి చేసుకుంటాను నీ లాంటి చక్కని పిల్ల నాకు దొరకడం నా అదృష్టమే

"తొందర పడకండి- బాగా ఆలోచించుకోండి మీ నిర్ణయం ఎలాగున్నా, నేను మిమ్మల్ని వదలుకో లేను మిమ్మల్ని చూసిం దగ్గర్నుంచి, నాకు మీరు ఎంతో ఆప్తులులా తట్టారు నేను ఎవరితోను చనువుగ ఉండలేదు అట్లాంటిది మీతో నాకు తెలియకుండానే స్నేహమైంది అది నా అదృష్టంగా నేను భావిస్తున్నా

రామకృష్ణ కారుని స్టార్టు చేసి విశాఖ వైపుకు పోనిచ్చాడు

"ఏమమ్మా- చాల ఆలస్య మయిందే ఇవాళ

"చెప్తాగాని ముందు ఈ చీర ఎలాగుంది"

"చాల బాగుంది- అతనిచ్చాడా?'

"ఆ!- అంతే కాదు నన్ను పెండ్లి చేసుకుంటా నంటున్నాడే"

"అలాగే అందరూ అంటారు మోజు తీరేవరకు నువ్వా మాటల్ని నమ్మి ఏ లాడ్జిలో నో దూర గలవు- జాగ్రత్త!

"లేదమ్మా- అంత తొందరపడను


రజని తల్లికి ఆ విధంగ జవాబు చెప్పిందే కాని రజని ఆలోచనలు, ఆశలు వేరేగా ఉన్నాయి రామకృష్ణ అందగాడు, డబ్బున్నవాడు ధైర్యం చేసి నన్ను పెండ్లాడ గలడేమో! అంతటి అదృష్టం తనని వెతుక్కుంటూ వస్తుంటే, తను ఎందుకు కాదనాలి?

నర్సమ్మ ఆలోచనలు వేరుగా ఉన్నాయి ఆ మధ్యన తెల్సిన ఓ ఆసామి వచ్చి అన్నాడు- "చూడు నర్సమ్మా! మన అమ్మాయి ముందు ఈ నాటి సినీమా తారలు బలాదూరు ఇంతటి రూపం వాళ్ళ కెక్కడుంది చెప్పు? నాకు తెల్సిన ఓ సినీమా డైరెక్ట రున్నాడు అతడ్ని నేను కలసి ఓ ఇంటర్వ్యూ ఏర్పాటు చేయిస్తాను నీ అదృష్టం పండిందా, రజని సినీమా తారై కూర్చుంటుంది లక్షలకు లక్షలు గడించ గలవు ఈ గాజువాకలో సగం పేటను కొనగలవు అమ్మాయిని ఈ నాటకాలలో నే ఉంచి మంచి తర్ఫీదు ఇవ్వు మిగతా విషయాలు నేను చూసుకుంటాను'

అందుచేత నర్సమ్మకు తన కూతుర్ని సినీమా తారను చేయాలనుకుంది ఎలాగైన దానికి పెండ్లి చేద్దామన్న తలంపే లేదు అందుకే ఆ నాటి నుండి రామకృష్ణ యందు ఆమె సదభిప్రాయం సడలి పోయింది కొంపదీసి పెండ్లి చేసుకుని రజనిని పట్టుకుపోడు కదా?

ఆ నాటి నుండి రామకృష్ణ ప్రతి రిహార్సలు అయిపోగానే రజనిని అలా టవునులో తిప్పి యారాడ పార్కుకు తెచ్చేవాడు రజని ఇంట్లోకి వచ్చేవాడు రజని బెట్టు చేసి అతడ్ని పెండ్లికి ఉసి కొల్పేది మోజు తీరితే రజనిని ఒదిలేస్తాడన్న ధ్యాసలో పడింది నర్సమ్మ అందుకే ఏదో నెపంపైన బయటకు పోయేది మోజు తీరితే ఎక్కడ పెండ్లి చేసుకోడో అన్న ఉద్దేశంతో రజని రామకృష్ణను ముద్దులతో నే ఆపేది

(ఇంకా ఉంది)



జి. అశోక్‌వెంకటి, మెట్‌పల్లి.

● నిముషనిముషానికి ఆయువు క్షీణిస్తోందని తెలిసీ మనిషికి బ్రతుకుపై ఆశ చావదేం?

★ అదే మానవ లక్షణం కనుక ఏమో ఎలాగేనా యీ క్షణం బ్రతికితే- మరుక్షణం సంగతి చూసుకో వచ్చునని ఆశ పడతాడు బ్రతుకుతున్న క్షణం కంటే- గడిచి పోయిన క్షణం మెరుగని క్షణక్షణం అనిపిస్తున్నా ముందుకు సాగుతూ జీవితం అనంతంగా సాగాలని కోరుకుంటూనే వుంటాడు

● మీరు సినిమాలు చూస్తుంటారా! నేటి తెలుగు సినిమాపై మీ అభిప్రాయం ఏమిటి? మీ అభిమాన నటీనటులెవరు?

★ నేను ఒరిజినల్ భాషలో చూస్తాను కనుక తెలుగువి చూడక్కరలేదని వూరుకుంటాను ఇక అభిప్రాయం దేనికి- ఒకటో రోజు నుంచి రోజుల్లెక్కెడుతూ పేపర్ల నిండా ప్రకటనలు గుప్పిస్తుంటే?! నాకెవరూ అభిమాన నటీనటులు లేరు అంత రెగ్యులర్‌గా నేను ఏ భాషా చిత్రాలూ చూడను

డి. జగన్నాథరాజు, భీమవరం.

● స్త్రీల కసలు లో పాలుండవనా మీ నమ్మకం?

★ అయ్యో రాజుగారూ, ఎందుకుండవు మా పెద మామయ్య అంటూండేవాడు మగాళ్ళలో అన్నీ

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

దోషాలే ఆడవారిలో రెండే రెండు- ఒ మంచి మాట అనలేరు, ఒక్క పనీ సవ్యంగా చేయలేరు అని చాలా?!

టి. వి. ఎస్. శాస్త్రి, సికింద్రాబాదు.

● ప్రొడ్యూసరంటే ఎవరు కె రా గారూ?

★ తనకేం కావాలో తెలిసి వివరంగా చెప్పలేనివాడే- ప్రొడ్యూసర్ అందుకే ఈ రోజుల్లో సినిమా ప్రొడక్షన్‌లో- అతని పాత్ర మరీ కుంచించుకు పోయింది?

● సమ్మె అంటే?


★ లేబర్ పెయిన్!

● జీవితం సుగమం చేసుకోవాలంటే- ఎదుటి వారిని మోసం చేయాలి ఎలా?

★ మరీ అంత సుగమం చేసుకోకుండా సర్దుకు పోవడానికి కూడా ప్రయత్నిస్తుండడమే

● కోటి విద్యలు కూటి కొరకే- అంటారే- దీన్లో నిజం ఎంత?

★ నిజం అస్సలు- లేదని మన "విద్యలు" స్పష్టంగా చెప్తూనే వున్నాయి మనం గుర్తించడం లేదంతే కూటి కోసం ఒక్క విద్య చాలదు బ్రతకనేర్వడం కూడా కావాలి. అదే విద్యాలయం చెప్పదు బ్రతుకు బడిలో నేర్చుకోక తప్పదు



కాజ హనిత, ఏలూరు.

● జీవితం శాశ్వతం కాదని తెలిసి కూడా మనిషికి ఎందుకింత ఆరాటం?

★ పొట్ట కోసం పొట్ట కింది దాని కోసం మనిషి నానాగడ్డీ కరుస్తాడు- అదే మానవ నైజం, సహజం కూడా!

● మన డాక్టర్లు పూర్తిగా రోగిని బాధ చెప్ప నివ్వకుండానే మందులు రాసేస్తుంటారు తలనొప్పి అని వెడితే ఏభయి రూపాయిల మందులు రాస్తారు

★ ఇంకా నయం! చిటికిన వేలుకి దెబ్బ అంటే- బోడీస్కాన్‌లో పడేసే ఆస్పత్రులూ, ఎంత ప్రిస్కిప్షన్ ఖరీదైతే అంత పెద్ద డాక్టరాయన అని నమ్మే రోగులూ వున్నారు అది మన దౌర్భాగ్యం మాకో డాక్టరున్నారు "రొంపా జ్వరం" అంటే- హాయిగా మిరియాల చారుతో అన్నం తిను" అని పంపించేస్తాడు ఆయన దగ్గర జనం వుండరు! పక్క రోడ్లో అన్నిటికీ 'సూది' వేసే ఆయన దగ్గర- క్యూకట్టి వుంటారు రోగులు. దీన్నేమంటారు మీరు?

ఉమశ్రీ, అనంతపురం.

● జీవితం సాఫీగా సాగాలంటే?

★ భారాలు పెంచుకో కూడదు

● మనదేశం వైజ్ఞానికంగా అభివృద్ధి చెందాలంటే?

★ శాస్త్రజ్ఞుల మీద గుమాస్తాగిరీ, రాజకీయ పెత్తందారీ తగ్గించాలి

● పేదరికం నిర్మూలించబడాలంటే?


★ అందర్నీ 'సమం' చేసి మళ్ళా ప్రారంభించాలి అదేం జరిగేపని కాదు.


● అభిమాన సంఘాలు.. కామెంట్ ప్లీజ్


★ చూస్తున్నారు కదా వాటి దురభిమానాలు? ఈ దేశంలో తప్పించి ఎక్కడా ఇలాంటి పిచ్చిలేదు.


● ప్రేమకి కామానికి మధ్య ఉన్నదేమిటి?

★ ఆడదాని గౌరవం.


నిన్నేంయ్... మనిల్లు కూలిపోయినట్టుగా
మా బడి కూడా కూలిపోద్దంటావా..?
ప్రాథమిక పాఠశాల


మంత్రిగారు వరద బాధితులతో
మాట్లాడుతున్నారండి


వరదబాధితులకి బట్టలిచ్చి
వస్తున్నారంటే మరీ ఇలా
అనుకోలేదండి.


మేమంతా నివాసం ఉంటున్న ఈ చెట్టు
కూలిపోయింది. మాకు ఇళ్లెందుకు
వచ్చేలా చూడమంటున్నారండి వీళ్లంతా !
కూలిపోయిన
ఇంటికి
రూ. 500

మమకారం

-పులాపు బాలకేశవులు

శ్యామల భర్తకు కాఫీ అందిస్తూ... "ఏమండీ వచ్చే ఆదివారం మన కళ్యాణి పుట్టిన రోజు. మనం ఈ వూరు కొత్తగా వచ్చాం. కనుక ఈసారి పుట్టిన రోజు పండుగ కాస్త ఘనంగా చెయ్యాలనుకుంటున్నాను, వూళ్లో నలుగురి తోను పరిచయం ఏర్పడుతుందని. ఏమంటారు?" అంది అతని ముఖంలోకి చూస్తూ.

శేఖర్ కప్పు అందుకుని "అలాగే చెయ్యి" అన్నాడు "కళ్యాణితో పాటు కల్పనా, కరుణకు కూడా బట్టలు కొనాలండి మీరు సాయంత్రం త్వరగా వస్తే బజారు వెళ్దాం" అంది శ్యామల

"నాకు ఈ రోజు బ్యాంకులో పని చాలా వుంటుంది నేను రాలేను గానీ చంద్రం భార్య నిర్మలను తీసుకుని నువ్వే బజారుకు వెళ్ళిరా!" అన్నాడు శేఖర్.

శ్యామల త్వరగా వంట చేసి భర్తకు భోజనం పెట్టింది. అతను ఆఫీసుకు వెళ్లాక తనూ భోజనం చేసి తయారయి కళ్యాణిని భుజాన వేసుకుని నిర్మల ఇంటికి వెళ్ళింది చంద్రం శేఖర్‌కు బాల్య స్నేహితుడు. తెలుగు లెక్చరర్‌గా ఆ వూళ్లోనే ఉద్యోగం చేస్తున్నాడు. వెళ్ళేసరికి నిర్మల భోజనం చేస్తోంది శ్యామలను చూస్తూనే సాదరంతో ఆహ్వానించి కబుర్లు చెప్తూనే భోజనం ముగించింది శ్యామల చెప్పింది బజారు కెళ్ళి బట్టలు తీసుకు రావాలని. నిర్మల సరేనని తనూ త్వరగా తయారయి తన ఫ్రెండ్ ఒకామె బట్టల షాపులోనే ఉద్యోగం చేస్తోందని, ఆ షాపులోకేవెళ్దామని చెప్పి శ్యామలనుతీసుకెళ్ళింది.

వెళ్ళేసరికి నిర్మల స్నేహితురాలయిన సరోజ చాలా బిజీగా వుంది. నిర్మలను చూస్తూనే చిరునవ్వుతో పల్కరించి "పిల్లలు బాగున్నారా? అన్నయ్య రాలేదేమి"అని అడిగింది నిర్మల బట్టల అవసరం మాకు కాదు ఈవిడ మీ అన్నయ్య స్నేహితుని భార్య... అని శ్యామలను పరిచయం చేసి వీళ్ల పాప పుట్టిన రోజుకు బట్టల కొరకు వచ్చామని చెప్పింది

సరోజ "ఈ బేరం అయ్యాక మీకు నిదానంగా చూపిస్తాను. అలా కూర్చోండి" అంది ఇరువురూ ఓ పక్కన కూర్చున్నారు నిర్మల చెప్పింది శ్యామలకు "సరోజ ఇంతకు ముందు మా బజారులోనే వుండేదని, ఇంటి వాళ్ల అబ్బాయి పెళ్లయినందున ఇల్లుగల వాళ్ళు ఖాళీ చెయ్యమనడంతో ఇల్లు ఖాళీ చేసి వేరే చోట వుంటోందని, మనిషి చాలా మంచిదని, ఓ కొడుకు పుట్టాక భర్త వదిలేశాడని, అందుకే ఈ షాపులో ఉద్యోగం చేస్తోందనీ చెప్పింది.

సరోజ బట్టలు చూపించడం అయిపోగానే బిల్లు ఇచ్చి డబ్బు తీసుకుని ఓనరుకిచ్చి గుట్టగా పడివున్న చీరలన్నీ చకచక మడతలు పెట్టి సర్దేసింది. నిర్మలను, శ్యామలను రమ్మని పిలిచి ఏం కావాలో చెప్పండి చూపిస్తాను అంది

శ్యామల ముగ్గురు పిల్లలకీ గౌను గుడ్డలు కొన్నది. ఆఖర్న ఓ బుష్ షర్టు, నిక్కరుకు పీసులు తీసుకుంది.

"ముగ్గురూ పాపలేనా? బాబులు లేరా?" అంది సరోజ. "లేరు అందుకే మోజు తీరక ఈ చిన్నదానికి ఈ షర్టు, నిక్కరు కొన్నాను" అంది శ్యామల

"మీలాంటి వున్న వాళ్లకు అమ్మాయిలే వుండాలి బాధ్యతగా పెంచి కట్నాలిచ్చి పెళ్ళిళ్ళు చెయ్యగలుగుతారు" అంది సరోజ నవ్వుతూ. అలాగని ఒక్కళ్ళు కూడా లేకుండానా? మూడో సారి తప్పక బాబు పుడతాడేమోనని ఎంతో ఆశతో ఎదురు చూశాను. నాకు కాన్పు కష్టమైనందున మూడు సార్లు ఆపరేషన్ చేసి తీశారు. మరో అవకాశం లేనందున ఆపరేషన్ చేయించుకున్నాను" అంది శ్యామల.

"ఆడపిల్లయితే ఏమండీ అందంగా రత్నంలాగుంటేను" అని పాప బుగ్గ మీద చిటికెవేసి ముద్దు పెట్టుకుంది సరోజ "రేపాదివారం పాప పుట్టినరోజు. సెలవే కనుక మీరు తప్పకుండా రండి" అని ఆహ్వానించింది శ్యామల. నిర్మలా కూడ మరీ మరీ చెప్పటంతో సరేనంది సరోజ. బట్టలు తీసుకొని ఇంటికొచ్చారు.

★ ★ ★ ★ ★ ★

శ్యామల ఆదివారం మధ్యాహ్నం నిర్మలను తీసుకుని తను పిలవదల్చుకున్న వాళ్లను బొట్టు పెట్టి పిలిచి వచ్చింది అందులో సరోజ కూడా వుంది శేఖర్ తన బ్యాంక్ స్టాఫ్‌ను పిలిచాడు. నాలుగయ్యే సరికి ఒక్కొక్కళ్ళు రావడం మొదలు పెట్టారు. ఆఖర్న చంద్రం, నిర్మల. సరోజ పిల్లల్ని తీసుకొని హడావిడిగా పలకరిస్తూ వచ్చిన శేఖర్ నిర్మల వెనకబడిన సరోజను చూసి గతుక్కుమన్నాడు

సరోజ. సరోజ. ఏనాటి సరోజ ఏనాటి స్నేహం? అనుకోకుండా ఇప్పుడు ఇక్కడ ఇలా కనపడటం ఏమిటి? ఆశ్చర్యంగా వుందే అని అతననుకుంటు న్నంతలోనే శ్యామల రండి రండంటూ వాళ్ళిద్దర్నీ లోపలికి తీసుకెళ్ళింది.


చంద్రంతో మాట్లాడుతూనే అనుకోకుండా అతని చూపు సరోజ వెంటవున్న పిల్లవాడి మీద పడింది. అతని మస్తిష్కంలో ఏదో మెదిలింది. పదేళ్ల బాబు తన ప్రతిరూపంగా కనపడుతున్నాడు. మనసు పాదరసంలా పరుగెడుతోంది ఆలోచనల్లోకి. కాని అది సరైన సమయం కాదని బలవంతాన మనసును అదుపులో పెట్టుకుని వచ్చిన వాళ్లతో నవ్వుతూ మాట్లాడ సాగాడు.

నిర్మలతో సరదాగా కబుర్లు చెప్తూ వచ్చిన సరోజ ఎదురుగా "రండి రండంటూ ఆహ్వానిస్తున్న శేఖర్ని చూసి నిర్ఘాంత పోయింది. ఇన్నాళ్లు తను మనసులో మరచి పోవాలని విశ్వ ప్రయత్నం చేసి మరువలేక అనుక్షణం అతన్నే తల్చుకుని మానని గాయంతో బాధ పడుతూ ఎవరికోసమైతే ఎదురు చూస్తూ కాలం గడుపుతోందో ఆ మనిషి అనుకోకుండా అలా ఎదురు నిలిచే సరికి అంతులేని ఆశ్చర్యంతో పాటు రవ్వంత సంతోషం కూడా కలిగింది. కాని ఆ సంతోషం ఎంతోసేపు నిలువలేదు. అతని భార్య శ్యామలను, ముత్యాల్లా అందంగా వున్న ముగ్గురి బిడ్డల్నీ ఆనంద మయమైన అతని సంసారాన్ని చూశాక శేఖర్ తనను కాదన్నా అతని సంసార జీవితం సాఫీగా సాగిపోతున్నందుకు సంతృప్తి చెందింది.

పుట్టిన రోజు వేడుకబాగానే జరిగింది. కాఫీ, ఫలహారాలు తీసుకుని ఒక్కొక్కరు వెళ్లి పోతున్నారు. సరోజ వెళ్తామని నిర్మలతో అనగానే శ్యామల "మీ కోసం భోజన ఏర్పాట్లు చేశాను. భోజనం చెయ్యందే మీరు వెళ్లటానికి వీల్లేదని పట్టుపట్టి బలవంతం చేసింది. సరోజకు మనసంతా అల్ల కల్లోల మయి పోయింది. మనసు గతంలోకి పరుగులు పెడుతుంటే ఇక అక్కడ ఒక్క క్షణం కూడ వుండలేక పోయింది. శ్యామల ఎంతగా బలవంతం చేసినా నాకు విపరీతమైన తలనొప్పిగా వుంది. పోయి కాసేపు పడుకుంటాను. మరోసారెప్పుడయినా తప్పక వస్తానని చెప్పి వెళ్లి పోయింది.

"రవిని నేను పంపిస్తానులే" అని నిర్మల వుంచుకుంది. చంద్రంతో మాట్లాడుతున్న శేఖర్ పిల్లలతో ఆడుకుంటున్న రవినే చూస్తున్నాడు. "అన్నయ్యా, అన్నయ్యా" అంటూ తన పిల్లలు ముగ్గురూ రవికి కబుర్లు చెప్తున్నారు. ఆ నలుగుర్నీ చూస్తుంటే అతని మనసు ఆనందంతో నిండిపోయింది. చంద్రం నిర్మల భోజనాలు చేసి పిల్లల్ని తీసుకుని వెళ్లిపోయారు.

ఆ రాత్రి పడుకున్నాక శ్యామల ఫంక్షన్‌కొచ్చిన వాళ్ల గురించి ఏవేవో కబుర్లు చెపుతోంది కాని శేఖర్ వినే పరిస్థితిలో లేడు. తల నొప్పిగా వుంది అని మౌనంగా పడుకున్నాడు. అతడి మనసు జ్ఞాపకాల



తెరల్లోకి పరుగు తీసింది.

* * * * * * *

గుంటూరులో సరోజ, శేఖర్ ఒకే కాలేజీలో చదువుకునేవారు. ఇరువురూ గాఢంగా ప్రేమించుకుని పెళ్ళి కూడ చేసుకోవా లనుకున్నారు. ఆ ధైర్యంతో నే ఒకానొక సందర్భంలో ఇరువురూ ఆనందపు టంచుల్ని చవిచూశారు. తరవాత నెల రోజులకే పరీక్ష లయిపోయి కాలేజీకి సెలవు లిచ్చారు. ఇరువురూ పార్కులో కలుసుకుని భావి జీవితాన్ని గురించే ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు. శేఖర్ తను ఇంటికి వెళ్ళగానే తండ్రికి చెప్పి ఒప్పించి మీ అన్నగారితో మాట్లాడే ఏర్పాటు చేస్తానని సరోజకు మరీ మరీ చెప్పి ట్రైన్ ఎక్కాడు శేఖర్.

సరోజకు తల్లీ తండ్రీ చిన్నతనంలో నే పోయారు. తోడబుట్టిన అన్న చదువు చెప్పించి పెళ్ళి చెయ్యొచ్చులే అని భార్యకు ఇష్టం లేకపోయినా కాలేజీలో చేర్పించాడు. మధురమైన పెళ్ళి క్షణాలను తల్చుకుంటూ తీయని తలపులతో ఇల్లు చేరింది సరోజ. శేఖర్ రాసే జాబుకోసం అనుక్షణం ఎదురుచూస్తూ గడిపింది. ఇట్టే నెల రోజులు గడిచాయి. శేఖర్ వద్ద నుండి ఎటువంటి జాబూరాలేదు. సరోజకు ఆతృతతో పాటు కంగారెక్కువైంది. సరోజతోడిదే లోకమని అమెకెన్నో బాసలు చేసిన శేఖర్ ఇల్లు చేరుకోగానే తల్లీ తండ్రి ఓ మంచి సంబంధం చూశామని, నీవు వచ్చి పిల్లను చూడ్డమే తరువాయి ముహూర్తం పెట్టుకోవచ్చని తొందర చేశారు.

శేఖర్ తండ్రికి ఎదురు చెప్ప లేక పెళ్ళి చూపులకు వెళ్ళి పిల్ల తనకు నచ్చలేదని చెప్తూ, సరోజ సంగతి కూడా చెప్పవచ్చునని తలచి పెళ్ళి చూపులకు వెళ్ళాడు. కాని పెళ్ళి చూపుల్లో శ్యామలను చూసి ఆమె వెనక వున్న ఆస్తిపాస్తుల్ని అంచనా వేసుకునే సరికి అతని నిర్ణయం పటాపంచలయి పోయింది. శ్యామల తల్లి తండ్రులకు ఒక్కతే కూతురు. శ్యామల పెద్ద తల్లికి సంతానం కలగకుండానే భర్త మరణించాడు. అతని ఆస్తి

అక్షరాల బడి!

స్త్రీ!

ఆ వర్ణంలోని మెలికలు
ఆమె బ్రతుకులోని మలుపులు!

ఆ క్రావడి
ఆమె చల్లనిఒడి!

ఆ తావత్తు
ఆమె లాలనల తాయెత్తు!

ఆ దీర్ఘగుడి
శిరసెత్తుకొనగలిగే
ఆమె నడవడికి ఒరవడి!
ఆమె అక్షరాల బడి!

—"విశాఖ"

మమకారం

నాలుగెకరాల మాగాణి పొలం, చిన్న డాబా ఇల్లు ఆమెకే సంక్రమించాయి. ఆవిడ గవర్నమెంటు హాస్పిటల్లో నర్సుగా ఉద్యోగం చేస్తూ శ్యామలనే ఆలంబనం చేసుకుని బ్రతుకుతోంది. శ్యామల తండ్రి కూడా కాస్తో కూస్తో కలిగినవాడే. మొత్తం ఆస్తి లక్ష పైనే ముట్టేటట్టువుంది. అందచందాలతో స్కూల్ ఫైనల్ పాసైన శ్యామల అతనికళ్ళకు అన్ని విధాలా నచ్చింది. మనసు మాత్రం సరోజ, సరోజ అని ఘోషిస్తుంటే నీకు తెలియదు. నువ్వూరుకో అనిగట్టిగా నోరు మూయించాడు. తిరిగొచ్చాక తీరిగ్గా కూర్చుని సరోజకు లెటరు రాశాడు.

డియర్ సరోజా!

మనిద్దరం కన్న కలలన్నీ కల్లలు చేస్తూ మానాన్న నాకు పెళ్ళి నిశ్చయం చేశాడు. అనుకోని పరిస్థితులు ఎదురవటంతో తప్పని సరై నేను తల వంచక తప్పలేదు. నాకు తెలుసు నువ్వు ఈ షాక్ తట్టుకోలేవని. కాని నా జీవితం నా చేతిలో లేదని తెలిశాక ఏమీ చెయ్యలేని అశక్తుడ్నయ్యాను. నిన్ను మర్చిపోలేక, పెద్దలను ఎదిరించలేక అడకత్తెరలో పోకలా నలిగి పోతున్నాను నిన్ను తల్చుకునే అర్హతను కూడ పోగొట్టుకున్నా. నేను జీవచ్ఛవంలా మిగిలాను. నన్ను మరిచిపొమ్మని వేడుకుంటూ నీ అని చెప్పుకోలేని....

శేఖర్

అని రాసి పోస్టు చేసి తన బాధ్యత తీరిందనుకున్నాడు.

తరువాత శ్యామలను వివాహం చేసుకొని మామగారు ఇప్పించిన బ్యాంకు ఉద్యోగం చేస్తూ లక్షాధికారియై ఎలాంటి చీకూ, చింతా లేకుండా కాలం గడిపేస్తున్నాడు. శ్యామల తన ప్రేమానురాగాలతో అతని మనసును రంజింప చెయ్యటంతో సరోజను త్వరగానే మర్చిపో గలిగాడు. ఎప్పుడైనా అంతరంగాన మెదిలినా మళ్ళీ వెంటనే మరిచి పోయేవాడు.

శ్యామలకు తొలుచూలు కాన్పులో ఆడపిల్ల పుట్టినప్పుడు "ఏమండీ నేను ఏనాడూ ఎవరికీ అన్యాయం చేసికాని, అబద్ధం ఆడికాని ఎరుగను. ఎందుకనో భగవంతుడు నాకు ఆడపిల్ల నిచ్చాడు" అని బాధ పడింది.

రెండో సారి ఆడపిల్ల పుట్టినప్పుడు "ఏమండీ నా కడుపులో కపటం కుచ్చితం లేదు. అవేమైనా వుంటే మీలో నే వుండాలి. అందుకే ఈసారి కూడ "ఆడపిల్ల పుట్టింది" అంది. మూడో సారి పాప పుట్టినప్పుడు "ఏమండి మీరు ఏ జన్మలో ఏ అమ్మకో అన్యాయం చేసి వుంటారు. ఆడదాని వుసురు తగలబట్టే ఈ జన్మకు మనకంతా ఆడమేళం తయారైంది" అంది అయిష్టంగా పాపవంక చూస్తూ.

శ్యామల మాటల్ని అంతగా పట్టించుకోక పోయినా అతనికీ కొడుకు పుట్టనందుకు మనసులో బాధగానే వుంది. పాప పెరుగుతున్న కొద్దీ అందచందాలతో ఆటపాటలతో అలరారు తుంటే ప్రతి కంటికీ ముద్దొస్తుంటే ఆడపిల్ల అయితేనేమి? అన్న గర్వం, సంతోషం కలిగేది.

బ్యాంక్ టెస్టులన్నీ పాసై ఎకౌంటింటుగా ప్రమోషనొచ్చి బదిలీ మీద ఈ వూరొస్తుంటే పనిమనిషికి కవల

పిల్లలు కలిగారని పూట గడవడం కష్టంగా వున్న ఆ తల్లి ఇద్దర్నీ పెంచలేక పోతోందనీ, పిల్లలు మాత్రం తెల్లగా రత్నాల్లా వున్నారని ఎవరికీ తెలియకుండా ఓ పిల్లవాణ్ని తీసుకెళ్ళి మనం పెంచుకుందామండీ మొగ పిల్లవాడు లేని లోటు తీరుతుంది'' అంది శ్యామల.

శ్యామలకు వంశం నిలబడటం కోసం మొగపిల్లవాడు కావాలని ఎంత కోరికగా వుందో తెలిసినా పని వాళ్ళ పిల్లవాణ్ని పెంచుకోవటం ఏమిటని తనే వద్దన్నాడు. సరోజ కొడుకుని చూస్తే తనలో ఏదో తెలియని మమకారం బయలుదేరింది. రంగూ రూపూ అంతా తననే పోలి వున్నాడు. ఆ బాబు అచ్చం తన బాబేనని అంతరాత్మ పదే పదే చెప్తుంటే మంచంమీద నిలవలేక పోయాడు. ఎప్పుడెప్పుడు సరోజతో మాట్లాడాలా అని మనసు ఆతృత పడుతోంది. అనుకోకుండానే లేచి వెళ్ళి శ్యామల పర్సు తెరిచి బట్టల బిల్లులో షాపు పేరు చదివి గుర్తు పెట్టుకున్నాడు.

ఉదయం లేచి పనులన్నీ ముగించుకుని రోజూకంటే ముందుగా బయలుదేరి బట్టల షాపు కెళ్ళాడు. షాపు అప్పుడే తెరిచినట్టున్నారు. జనం పెద్దగా లేరు. వున్న ఒకరిద్దరికీ సరోజ బట్టలు చూపిస్తోంది. శేఖర్ని చూస్తూనే ముఖం దించుకుంది. బేరం చేస్తున్న మనిషి ప్రక్కన నిలబడి అతను చూసే బట్టల్నే తనూ చేతిలోకి తీసుకుని చూస్తున్నాడు. అతను వెళ్ళగానే ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో తెలియక తికమక పడుతూ సరోజ ముఖంలోకి చూశాడు... ఏం కావాలో చెప్పండి చూపిస్తాను'' అంది సరోజ.

''నేను బట్టలకోసం రాలేదు. నీతో మాట్లాడుదామని వచ్చాను'' అన్నాడు శేఖర్. ''ఏం మాట్లాడుతారు?'' కళ్ళు పైకెత్తి అతని వంక చూస్తూ అంది సరోజ. ''ముందు నన్ను క్షమించానని చెప్పు సరోజా! తరువాత మాట్లాడుతాను'' అన్నాడు శేఖర్. క్షమించటానికి నేనెవర్ని? అంది.

''ఒకప్పటి నా ప్రేయసివి గనుక'' అన్నాడు. ''అదెప్పుడో మర్చి పోయాను'' అంది. నీ బాబును చూస్తే నాలో ఏదో మమత పుట్టుకొస్తోంది. బాబు ఎవరో చెప్పవా సరోజా'' అన్నాడు దీనంగా.

''ఎవరని చెబితే నువ్వు నమ్ముతావు?'' రెట్టించింది. ''నువ్వు చెప్పింది తప్పక నమ్ముతాను చెప్పు సరోజా చెప్పు'' అని తొందర చేశాడు. ''బాబు నీ బాబే'' అంది సరోజ. మరి నువ్వు పెళ్ళి చేసుకోలేదా?'' లేదు. ''ఎందుకని?'' అతని ప్రశ్న. మనసారా ప్రేమించిన ప్రియుడే నిలువునా మోసం చేస్తే మరో మొగాడు నన్ను పెళ్ళాడ గలడా? ఆమె సూటిగా వేసిన ప్రశ్నకు అతను చలించి పోయాడు. దోషిలా తలవంచి ''సరోజా సాయంత్రం తీరిగ్గా మాట్లాడుకుందాం. అలా పార్కుకు వస్తావా?'' అన్నాడు. ఇంకా మాట్లాడే దేమున్నదని? భారంగా నిట్టూర్చుతూ అంది సరోజ. ''వుంది సరోజా వుంది. నువ్వు రావాలి'' అన్నాడు. ''నేను పరువుగా బ్రతుకుతున్న ఆడదాన్ని రాలేను. నా జాతకం ఇంతేనని సరిపెట్టుకొన్నాను. శ్యామల అమాయకురాలు. ఆమె కన్యాయం చెయ్యవద్దని వేడుకుంటున్నాను. అందుకని ఇంకెప్పుడూ నాతో మాట్లాడటానికి ప్రయత్నించకండి. వెళ్ళండి. మీకు టైమవుతోంది వెళ్ళం''డంది ముఖం దించుకుని క్రిందికి చూస్తూ.

ఇంతలో ఎవరో బట్టల కొరకు రాగా, గబగబ వాళ్ళడిగినవి తీసి చూపించ సాగింది. అతను వెళ్ళేందుకు ఉద్యుక్తుడవుతుండగా ''ఇంకెప్పుడూ నాతో మాట్లాడాలని ప్రయత్నించకండి'' అని అతనికి మాత్రమే వినిపించేట్టు అంది. అది విన్న అతడు వెళ్ళి పోయాడు. ఆ రోజంతా ఆలోచించి అతనో నిర్ణయానికి వచ్చాడు. మర్నాడు ఉదయం స్నేహితుడు చంద్రాన్ని కలిసి జరిగిందంతా వివరించి తన నిర్ణయం కూడా తెలిపాడు.

అంతా విన్న చంద్రం ''ఒరే శేఖర్ నువ్వు తొందరపడి ఈ నిర్ణయం తీసుకున్నావని పిస్తోంది. శ్యామలకుతెలిస్తే ఒప్పుకుంటుం దంటావా? ఒప్పుకోకపోతే అనేక చిక్కుల్లో పడటం అవుతోంది. అందుకని ముందుగా శ్యామలకు చెప్పి ఆమె అనుమతి తీసుకో. అప్పుడు నేను వెళ్ళి సరోజతో మాట్లాడి ఒప్పిస్తాను.'' అన్నాడు.

''లేదురా చంద్రం శ్యామల అందరిలాంటి ఆడది కాదు. ఆమెలో ఈర్ష్య, అసూయ అన్నది లేని విశాల హృదయం వుంది. ఆ హృదయంలో నా తరువాత వంశం నిలబడటం కోసం వంశోద్ధారకుడు కావాలన్న బలమైన కోరిక వుంది. ఆమెకున్న పుత్రప్రేమలో పని మనిషి కొడుకైనా ఫరవా లేదనుకున్న దంటే సరోజ విషయం తెలిస్తే తప్పక అంగీకరిస్తుందన్న నమ్మకం నాకుందిరా. ఆ నమ్మకంతోనే నేనీ నిర్ణయం తీసుకున్నాను. సరోజకు నా వల్ల జరిగిన అన్యాయానికి నా అంతరాత్మ ఎదురు తిరగటంతో నేను మనశ్శాంతిని కోల్పోయాను. సరోజకు జరిగిన



పరమ్‌వీర్ చక్రలో కన్వల్జిత్

టి.వి. మహాభారత్ సీరియల్ పూర్తి అయిన వెంటనే ఆదివారం పూట అదే సమయంలో ప్రారంభమైన 'పరమ్ వీర్ చక్ర'లో కన్వల్జిత్‌సింగ్‌కు మంచి పాత్ర లభించింది. 'జీవన్ ఏక్ సంఘర్ష్', 'అంబా' సీరియల్స్ కన్వల్జిత్‌కు అంత గుర్తింపు తీసుకు రాలేకపోయాయి. ఈ పరమ్ వీర్ చక్ర తనకు మంచి గుర్తింపును తెసుకు రాగలదన్న ఆకాంక్షతో వున్నాడట కన్వల్జిత్.

పిల్లల సంరక్షణ కొన్ని సూచనలు

పుట్టిన తర్వాత మొదటి కొద్ది మాసాలలో తను పొందే సంరక్షణను బట్టి ఒక శిశువు ఆ తర్వాత కాలంలో చదువు సంధ్యల్లోగాని, సామాజికంగా గాని అభివృద్ధి చెందడమనేది ఆధారపడి వుంటుందని ఇటీవల శాస్త్రీయ ఆధారాలతో సహా రుజువైనట్టు అమెరికాలో బాలల సంరక్షణకు సంబంధించిన నిపుణుల సంఘం ఒకటి పేర్కొన్నది.

ఉద్యోగాలలో వున్న వారి పిల్లలకు సంబంధించిన సంరక్షణా విషయాల మెరుగుదలకై అమెరికాలో జాతీయ ప్రమాణాలను నిర్దేశించాలని అమెరికా జాతీయ పరిశోధనా మండలికి చెందిన 19 మంది సభ్యుల సంఘం అభిప్రాయపడింది. బిడ్డ పుట్టిన తర్వాత, లేదా బిడ్డను దత్తత తీసుకున్న తర్వాత ఆ బిడ్డ తల్లిదండ్రులు అవసరమైతే ఏడాదికాలం వరకు (జీతం లేని, ఉద్యోగం కొనసాగింపు జరిగే) సెలవు పొందే సౌకర్యాన్ని ఆయా తల్లిదండ్రులకు కల్పించి తీరవలసిందిగా వారు పనిచేసే సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలని కూడా నిపుణుల సంఘం సూచించింది.

అన్ని కుటుంబాలకు ప్రత్యేకించి తక్కువ ఆదాయం గల కుటుంబాలకు ఉపయోగపడే విధంగా వుండే మరింత సమర్థమైన బాలల సంరక్షణా వ్యవస్థపై ఏటా 5వేల మిలియన్ డాలర్ల నుంచి 10 వేల మిలియన్ డాలర్ల మేరకు అదనంగా ఖర్చు చేయాలని కూడా ఈ సంఘం అమెరికా కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలను కోరింది. అమెరికాలో ఇప్పుడు వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, తల్లిదండ్రులు బాలల సంరక్షణపై ఏటా 16 వేల మిలియన్ డాలర్ల మేరకు ఖర్చు పెట్టడం జరుగుతున్నది.

ఇలా వుండగా 2000 సంవత్సరం నాటికి అమెరికాలో పాఠశాలకు వెళ్లే వయసులో వున్న బాలలలో 80 శాతం మంది, ఇంకా బడికి వెళ్లే వయసుకు చేరని పిల్లలలో 70 శాతం మంది ఉద్యోగాలు చేసే తల్లులను కలిగి వుంటారని ఇటీవల పరిశీనలో వెల్లడైంది.

కాగా, బాలలలో ఆరోగ్యకరమైన రీతిలో శారీరక, మానసిక పెరుగుదల జరగాలంటే వారి సంరక్షణకు తీసుకునే చర్యలు ఉత్తమస్థాయిలో వుండాలని పరిశోధనా మండలి సంఘం పేర్కొన్నది. బాల్యంలో ఎంత చక్కని సంరక్షణ పొందగలిగితే ఆ బాలలు తదుపరి జీవితంలో అంత చక్కటి విజయాలను సాధించగలుగుతారని జాన్‌హాప్కిన్స్ యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ ఆండ్రూ చెర్లిన్ అన్నారు.

అయితే.....బాల్యంలో తల్లిదండ్రుల సంరక్షణ తక్కువగా వున్న పిల్లలకు కోపిష్టి మనస్తత్వం, పెద్దల మాట సరిగా వినని గుణం, భాషా నైపుణ్యంలో వెనుకబాటుతనం ఏర్పడతాయని పరిశోధనా మండలి సంఘం అధ్యక్షుడైన సిరాక్యూస్ యూనివర్శిటీ మాక్స్‌వెల్ స్కూల్ జాన్‌పామెర్ చెప్పారు.

బాలల సంరక్షణకు సంబంధించి సర్వీసులకు చెల్లింపులు జరిపే విషయంలో తక్కువ ఆదాయం గల కుటుంబాలకు 'సబ్సిడీ' సదుపాయాలు కల్పించవలసిందిగా కూడా సంఘం అమెరికా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

(యు ఎస్ ఐ ఎస్)

మమకారం

అన్యాయాన్ని పూరించిన నాడే నా మనసుకు సంపూర్ణమైన మనశ్శాంతి లభించేది. అందుకనే నేనీ నిర్ణయం తీసుకున్నాను. ఎలాగైనా సరోజను ఒప్పించే భారం నీదేరా అని చంద్రం రెండు చేతులూ పట్టుకున్నాడు శేఖర్.

"నా సాయశక్తులా ప్రయత్నిస్తాను. ఆ తరువాత నీ అదృష్టం ఎలా వుంటే అలా జరుగుతుందని చెప్పి వెళ్లిపోయాడు చంద్రం.

* * * * * * * * *

సరోజ షాపులో పని ముగించుకుని ఏడింటికి ఇల్లు చేరింది. ఇంట్లో రవిని ఒళ్లో కూర్చో పెట్టుకుని కబుర్లు చెప్తున్న చంద్రాన్ని చూసి ముందు ఆశ్చర్యపోయినా తరువాత శేఖర్ పంపించి వుంటాడని వూహించింది. "ఏమిటన్నయ్యా ఎన్నడూ లేనిది ఇలా వచ్చారు?" అని నవ్వుతూ పలకరించింది.

"ఓ ముఖ్యమైన విషయం నీతో మాట్లాడుదామని వచ్చానమ్మా" అన్నాడు చంద్రం. "ముందు కాఫీ తెస్తాను. తరువాత మాట్లాడుదురు గాని" అని గబగబ లోపలి కెళ్లి స్టౌ అంటించి కాఫీ పెట్టి కప్పులో పోసి తెచ్చి అతని కిచ్చింది. అతను కాఫీ తాగాక చూడమ్మా సరోజా! శేఖర్ తన వలన నీకు జరిగిన అన్యాయాన్ని గురించి అంతా నాకు చెప్పాడు. నువ్వు అతనితో మాట్లాడడానికి అవకాశం ఇవ్వక ఇంకెప్పుడూ నీతో మాట్లాడవద్దని గట్టిగా చెప్పావుట. అందుకే నన్ను పంపించాడు. నీకు చేసిన అన్యాయానికి చాలా పశ్చాత్తాపపడుతున్నాడు. నీవు అంగీకరిస్తే దేవుడి గుళ్లో నా సమక్షంలో నిన్ను దండల పెళ్లి చేసుకుని అతని భార్యా, బిడ్డగా మీకు అర్హత కలిగిస్తానంటున్నాడు. నాకు కూడా అది సబబుగానే తోచింది. భర్త అనేవాడు లేక ఒంటరిగా ఎంత కాలం జీవించ గలవు? ఈ సమాజంలో అలా బ్రతకటం అడుగడుగునా కష్టాలను ఎదుర్కోవాల్సి వుంటుంది. అందుకని గతం అనేది మర్చిపోయి శేఖర్ భార్యగా ముందు జీవితాన్ని గడపమని నేను కూడ సలహా ఇస్తున్నాను. నా మాట కాదనక బాగా ఆలోచించి నీవో నిర్ణయానికి రామ్మా" అన్నాడు చంద్రం.

అంతా విన్న సరోజ భారంగా నిట్టూర్చి "అన్నయ్యా! ఈ రాత్రంతా ఆలోచించి రేపు ఉదయం నా నిర్ణయాన్ని తెలియజేస్తాను" అంది. అలాగేనమ్మా... అలాగే అని చెప్పి వెళ్లిపోయాడు.

అతని కోసం దారిలో ఎదురు చూస్తున్న శేఖర్‌కు అదే విషయం చెప్పాడు. ఇరువురూ ఏమీ మాట్లాడుకోలేదు. ఎవరు దారిన వాళ్లు వెళ్లిపోయారు. ఆ రాత్రి శేఖర్‌కు నిద్ర పట్టలేదు. ఎప్పుడు తెల్లవారు తుందా? ఎప్పుడు సరోజ నిర్ణయం

తెలుపుతుందా? అని క్షణ మొక యుగంలా గడిపాడు. ఉదయమే లేచి ముఖం కడుక్కొని కాఫీ త్రాగి స్నానం కూడ చెయ్యకుండా నైట్ డ్రస్సులోనే చంద్రాన్ని వెంట తీసుకుని సరోజ ఇంటికి వెళ్ళి తను బయట నిలబడి చంద్రాన్ని లోపలికి వెళ్ళమన్నాడు.

దగ్గరకు వేసివున్న తలుపు తీసుకుని చంద్రం లోపలికి వెళ్ళాడు. సరోజ, రవీ ఇంకా నిద్ర లేవలేదు. పడుకునే వున్నారు. టైం ఏడవుతుంది. లేపాలా, వద్దా అనుకుంటూనే "సరోజా సరోజా" అని రెండుసార్లు పిలిచాడు. ఆ పిలుపుకు రవి బద్ధకంగా కళ్ళు తెరిచి ఎదురుగా వున్న చంద్రాన్ని చూసి ఆశ్చర్యంతో "మమ్మీ– మమ్మీ అంకుల్ వచ్చారు" అని తల్లిని తట్టి లేపాడు. సరోజలో చలనం లేదు. "అంకుల్ మమ్మీ చల్లగా వుంది" అన్న రవి మాట విని చంద్రం ఆతృతగా సరోజ నుదుటి మీద చెయ్యివేసి చూసి కంగారుగా "ఒరే శేఖర్" అని గట్టిగా అరిచాడు. ఆతృతగా లోపలి కెళ్ళిన శేఖర్ "సరోజ తన నిర్ణయం చెప్పాల్సొస్తుందని మనం రాకముందే వెళ్ళి పోయిందిరా" అన్న చంద్రం మాట విని నిశ్చేష్టుడై అలాగే నిలబడి పోయాడు.

"అంకుల్ అమ్మ తల క్రింద ఈ కాగితం వుంది" అని తీసి ఇచ్చాడు రవి. శేఖర్ ఆతృతగా కాగితంలోకి చూశాడు.


డియర్ శేఖర్!


తెలిసీ, తెలియని వయసులో నా మనసులో ప్రేమను చిగురింప జేసి ఓ రంగుల లోకాన్ని చూపించావు నాకు. లోకమంతా అలా రంగుల్లో సుందరంగా వుంటుందని భ్రమించిన నాకు నీవు పెళ్ళి నిశ్చయం చేసుకుని నన్ను మర్చిపొమ్మని రాసిన లెటర్ చూసుకున్నాక నా భ్రమలన్నీ తొలగిపోగా తల్లిని కాబోతున్నట్లు తెలుసుకున్నాను. వదిన వెంటనే పసిగట్టేసింది. అన్నయ్యతో గొడవ పెట్టుకుని ఇంట్లో పెద్ద రాద్ధాంతం లేవదీసింది. అన్నయ్య ఏమీ చెయ్యలేని నిస్సహాయుడై వూరుకున్నాడు. వదిన తన పరువు బజారున పడకముందే నన్ను ఇంట్లోనుండి వెళ్ళి పొమ్మంది. దిక్కులేని అనాథనై బయట కొచ్చాను. ఎటు పోవాలో దిక్కు తోచలేదు. హాస్టల్‌కు చేరుకుని నేనంటే అభిమానంగా వుండే వార్డెన్‌కు అంతా వివరించాను. ఆవిడ నా మీద జాలి తలచి ఆశ్రయం ఇచ్చింది. నా కడుపులో వున్న భారాన్ని పోగొట్టుకోవాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కాగా తప్పనిసరై వార్డెన్‌గారే నాకు పురుడు పోశారు. సూర్యోదయాన పుట్టాడని "రవి" అని నామకరణం చేసింది. ఆ చిన్నారి పసికందును చూసుకోగానే నాలో బ్రతుకు మీద ఆశ చిగురించింది. చిన్న ఉద్యోగాలు చేస్తూ నా రవితోడిదే లోకమని ఆశలన్నీ వాడిమీదే పెట్టుకుని బ్రతుకుతున్న నాకు ఈ సమాజంలో వంటరి ఆడది ఎన్ని బాధలు, అవమానాలను ఎదుర్కోవాలో అన్నీ ఎదుర్కొన్నాను. కాని ఒకానొక దుర్ఘడియలో ఒక రాక్షసుడి చేతిలో నా శీలాన్ని పోగొట్టు కున్నాను. ఆనాడే నేను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. కన్న పాశంతో రవి మీద వుండే మమకారం నన్ను చావనియ్యలేదు. ఆ వూరొదలి ఈ వూళ్ళో బట్టల షాపులో చేరాను. ఆరేళ్ళ నుండి ఇక్కడే వుంటున్నాను. మా ఓనరుగారు నన్ను కన్న బిడ్డలా ఆదరించారు. నీ ఇల్లు అని తెలియక నీ పాప పుట్టిన రోజుకు నీ ఇంటికి రావడం, నిన్ను చూడటం జరిగింది. నాలో క్షణం ఈర్ష్య కలిగినా శ్యామలను చూశాక నన్ను చేసుకున్న దానికంటే శ్యామలను చేసుకోవటం వల్లనే నువ్వెంతో సుఖంగా జీవిస్తున్నావని ఆనందించాను. అనుకోకుండా నువ్వు షాపులో నాతో మాట్లాడాలని వచ్చినప్పుడు పచ్చని నీ సంసారంలో కలతలు లేపడం ఇష్టంలేక నేనే ఈ వూరిడిచి వెళ్ళిపోవాలనుకున్నాను. చంద్రం అన్నయ్య వచ్చి నీ అభిప్రాయాన్ని నాకు చెప్పి నా నిర్ణయాన్ని తెలియజేయ మన్నప్పుడు శ్యామల నా రవిని కన్నబిడ్డలా ఆదరించ గలదన్న నమ్మకంతో ఇది సరైన నిర్ణయమేనని ఇలా వెళ్ళిపో తున్నాను కడసారి వీడ్కోలుతో...

– సరోజ

చదవడం ముగించిన శేఖర్ కాగితాన్ని చంద్రం చేతిలో వుంచి, "నేనీ వూరు వచ్చి సరోజ చావుకు కారకుడ్నయ్యాను. నా చేజేతులా సరోజకు అన్యాయం చేసినందుకు జన్మాంతం మనశ్శాంతిని పోగొట్టుకుని కుమిలిపోక తప్పదంటూ, "మమ్మీ మమ్మీ" అని అంటూ హృదయ విదారకంగా విలపిస్తున్న రవిని పితృ వాత్సల్యంతో ప్రేమతో దగ్గరకు తీసుకొని హృదయానికి హత్తుకున్నాడు.

○







అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

ఎల్. ఆర్. కృష్ణ, నెల్లూరు.

ప్రశ్న : నేను, నన్ను ప్రేమించిన అమ్మాయి వివాహం చేసుకొనాలని అనుకుంటున్నాము. కాని పెద్దలు అంగీకరించరు. ఎందుకంటె మాది ఎస్. సీ. వారిది ఎఫ్. సి. అయినా ఆ అమ్మాయి ఇంకా మేజర్ కాలేదు. ఆమె వయస్సు 16 సంవత్సరాలు. నా వయస్సు 22 సంవత్సరాలు. నేను 18 సంవత్సరాలకు ముందుగా, ఈ అమ్మాయిని వివాహము చేసుకుంటే చట్ట ప్రకారము నేరము, కాని వాళ్లువివాహము చేస్తే నేరముకాదా? నేనేమి చెయ్యాలో అర్థం కావటంలేదు. దయచేసి నా సమస్యను పరిష్కరించండి.

జవాబు : మీరు ఏమి చదివారో వివరించలేదు. ఏమి ఉద్యోగం చేస్తున్నారో కూడా తెలియదు. ఆ అమ్మాయి తల్లిదండ్రులు డాక్టర్, లేదా ఇంజనీర్ సంబంధం నిర్ణయించితే ఆమె త్యాగం చేసి మిమ్ములనే వివాహం చేసుకుంటానంటుందా? ఆ విషయం ఆ అమ్మాయిని ముందుగా అడిగి తెలుసుకొనండి. ఏమైనా హిందూ వివాహచట్టము (1955) ప్రకారం ఆమెకు 18 సంవత్సరములు నిండాలి. ఇక లక్షలు కట్నాలు ఇచ్చుకోలేక తల్లిదండ్రులు తల్లడిల్లుపోతున్న ఈ తరణంలో మీరు డాక్టర్ లేదా ఇంజనీర్ అయితే మీకు సమస్య ఉండదు మరి!

మంత్రి నరసింగరావు, అనకాపల్లి.

ప్రశ్న: మా తల్లి తండ్రిగారి తండ్రికి 7న్నర ఎకరముల ఆస్తి ఉన్నది. మా అమ్మతో బుట్టువులు పెళ్ళికాని అన్నయ్య మరియు ముగ్గురు చెల్లాయిలు గలరు. వారు మరణించారు. కాని ప్రస్తుతము జీవించి ఉన్న ఇద్దరు పిన తల్లులు ఆ ఫల సాయం సమాన భాగములుగా పంచుకుంటున్నారు. ముత్తాత ఆస్తిలో మా అమ్మ వాటా మరియు మాకు గల హక్కులను తెలుపవలెను.

జవాబు : మీ అమ్మకు ఆస్తిని ఇచ్చినట్లు వీలునామా వ్రాసినట్లు లేదు. అయినప్పటికి మీ ముత్తాత ఆస్తిలో మీ అమ్మకు, మీకు కూడా మీ పిన తల్లులు మరణించిన తర్వాత హక్కు వస్తుంది.

ఎమ్. సంజీవరావు, వరంగల్.

ప్రశ్న : నేను మార్కెట్ డిపార్ట్‌మెంట్‌లో 1989 జనవరి నుంచి 1990 ఏప్రిల్ వరకు దినసరి వేతనంమీద (ఎన్. ఎమ్. ఆర్.) వర్క్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. ఉగాదినాడు దిన పత్రికలలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు ఎన్. ఎమ్. ఆర్.గా పని చేసినా వారిని రెగ్యులరైజ్ చేయమని ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. నేను రెగ్యులరైజ్ కావటానికి అవకాశం ఉన్నదా? తెలుపవలెను.

జవాబు : తాత్కాలికంగా పని చేస్తున్న ఉద్యోగులు సెలవు దినాలు మినహాయించి వరుసగా ఆరు నెలలు పని చేసి ఉండాలి. తగిన అర్హతలు కూడా ఉండాలి. అటువంటి వారిని మాత్రం రెగ్యులరైజ్ చేస్తారు. అయితే ఈ తాత్కాలిక ఉద్యోగులు సూపర్ న్యూమరరీ పోస్టులలో కొనసాగుతుండాలి. అంతే కాకుండా వారు ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలలో తాత్కాలిక ఉద్యోగులుగా పని చేస్తూ వుండాలి. ఈవిధంగా నియమించబడిన రోజు కూలీ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చెయ్యాలని ప్రభుత్వం ఆదేశించింది. తాత్కాలికంగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలలో దినసరి వేతనంపై నియమింపబడిన ఉద్యోగుల సర్వీసులు మాత్రమే క్రమబద్ధము చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. కాబట్టి మీరు రెగ్యులర్ పోస్టులో గాని, సూపర్ న్యూమరరీ పోస్టులో గాని నియమింపబడినట్లు లేదు. మీ పేరు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజివారు పంపినట్లు లేదు. మీరు ఎన్. ఎమ్. ఆర్.గా నియమింపబడ్డారు. మీకు అలా నియమించినట్లు ఆర్డర్లు ఇచ్చారో లేదో వ్రాయలేదు. వర్క్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు కొన్ని ఉంటాయి. ఆ పోస్టులో మీరు నియమించబడినప్పుడు మాత్రమే మీ సర్వీసెస్ రెగ్యులరైజ్ చేస్తారు. మీ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో వర్క్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు మంజూరు చేశారా? లేక మీకు వర్క్స్‌మీద పెట్టే సూపర్విజన్ చార్జెస్ పద్దు క్రింద ఎన్. ఎమ్. ఆర్. గా మస్టర్ వేసి మీకు రోజు వారీ జీతం ఇస్తున్నారా? ఈ విషయాలు మీరు వివరించలేదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మీరు రెగ్యులర్ పోస్టులో రోజువారీ వేతనం క్రింద నియమింపబడినప్పుడు మాత్రమే మీ సర్వీసెస్ రెగ్యులరైజేషన్ చేస్తారు. లేనప్పుడు అవకాశం లేదు. ○

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....



[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] నన్నయ, తిక్కన, ఎర్రన[illegible]

స్మృతి అమోఘం!!

భారతాంధ్రీకరణలో

[illegible]

[illegible]


వ్యక్తిగత జీవిత చిత్రణే

ఈ అపూర్వ చారిత్రక ధారావాహిక

ఈనాటి సీరియల్స్ ధోరణికి అనుగుణంగా,
వేగం, టెంపో, సస్పెన్స్‌లు మేళవించి,
రచయిత: భాగవతుల సుబ్రహ్మణ్యం
పాఠకుల కోసం ప్రత్యేకంగా విరచిస్తున్న
చారిత్రక ధారావాహిక

"కృషితో నాస్తి దుర్భిక్షం"

కష్టపడి పని చేసేవారు ఎల్లప్పుడు పైకి వస్తారనేది నిర్వివాదాంశం భారత దేశంలో నలు మూలలా విస్తరించి ప్రజలు ఎల్లవేళలా కోరుకొనే క్రేన్ వక్కపొడి అధినేత శ్రీ గ్రంధి సుబ్బారావు పై



శ్రీ గ్రంధి సుబ్బారావు

కోవకు చెందిన వారంటే అతిశయోక్తి కాదేమో!

సుమారు 3 దశాబ్దాల క్రితం శ్రీ సుబ్బారావు ఒంటరిగా వక్కపొడి వ్యాపారం ప్రారంభించి, తనే స్వయంగా అన్ని ప్రాంతాలకు తిరిగి, ప్రజల అభిరుచులు తెల్సుకొని, ఎంతో శ్రమకోర్చి అహర్నిశలు శ్రమించి 'క్రేన్' వక్కపొడి సంస్థను ప్రారంభించారు నేటి 'క్రేన్' వక్కపొడి అభివృద్ధికి, పేరు ప్రఖ్యాతులకు ఆయన చిందించిన శ్రమబిందువుల ఫలితమే!

ఎక్కడ చూసినా...


నేడు ఏపల్లెలో చూసినా ఏ పట్టణంలో చూసినా మూలమూల కిళ్ళీ బంకుల నుండి అతి పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ వరకు దర్శనమిచ్చేది 'క్రేన్' వక్కపొడి వారెవా! రుచిలో అద్భుతం ఎల్లవేళలా అద్భుతం భోజనం తరువాత ఫలహారం తరువాత టీ తరువాత పార్టీ తరువాత బంధువులతో, మిత్రులతో ఇంటిలో ఆఫీసులో పెండ్లిండ్లలో, పేరంటాలలో, ఆతిథ్యానికి ఆదరణకు, జంటగా, ఒంటరిగా అందరూ కోరుకునేది క్రేన్ వక్కపొడే అనుటలో సందేహం లేదు అంటే దానికి శ్రీ సుబ్బారావు వ్యాపార దీక్షత, అకుంఠిత శ్రమ, అద్భుతమైన మేధా సంపత్తులే కారణం అతి సామాన్య స్థాయి నుండి నేటి ఉన్నత స్థితికి ఎదిగిన శ్రీ సుబ్బారావు జీవితం ఎల్లరకు ఆదర్శ ప్రాయమని పలువురు వ్యాపారవేత్తలు వెల్లడించిన అభిప్రాయం ఆయన జీవితంలో అపజయమనేది ఏనాడు లేదు అలాగే వారిలో ఎంతో మూర్తీభవించిన వినయం నమ్రత, ఆర్ద్రత, దయ, దైవభక్తి, కష్టించి పని చేసే వారిపట్ల ప్రేమ ఓహో ఒకటేమిటి ఆయన అన్ని సద్గుణాలు కల్గిన ఒక పరిపూర్ణమైన వ్యక్తి తన ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం పట్ల ఎల్లప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తారు ఈ సంస్థ నేడు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది కుటుంబాలకు జీవనోపాది కల్పిస్తున్నది

సీలుచేయబడిన
విజేత వాషింగ్ పౌడర్ ప్యాకెట్లు



దేశమంతటా శాఖలు

'క్రేన్' వక్కపొడి కంపెనీ నేడు



శ్రీ జి.వి.ఎస్.ఎల్. కాంతారావు

శాఖోపశాఖలుగా దేశమంతటా విస్తరించుటయే కాక విదేశాలకు కూడా ఎగుమతి చేసే స్థాయికి ఎదిగి నిత్యకళ్యాణం పచ్చ తోరణంగా విరజిల్లుతుందంటే అది ఆయన వ్యాపార దక్షతకు నిదర్శనమని వేరే చెప్పాలా!

గుప్త దానాలంటే ఇష్టపడె శ్రీ సుబ్బారావు సహాయం లేనిదే గుంటూరులో ఏ సాంఘిక, సాంస్కృతిక, దైవ కార్యక్రమములు జరగవు అంటే అతిశయోక్తి కాదేమో! గుంటూరులో అయ్యప్పస్వామి దేవాలయం, విజయవాడలో ప్యాన్సీ మర్చంట్స్ అసోషియేషన్ బిల్డింగ్ ఇంకా ఎన్నో సంస్థల నిర్మాణాలకు ఆయన అందించిన సహాయం అందరికి తెల్సిందే

ఆర్తిగా సహాయం కావాలని ఆయన దగ్గరకు వచ్చేవారు ఒట్టి చేతులతో వెళ్ళరనుటలో సందేహం లేదు


అట్టి శ్రీ సుబ్బారావు వెయ్యేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తుల తూగాలని ఆకాంక్షిస్తున్నాం

పులి కడుపున పిల్లి పుడుతుందా!

అనే ఆర్యోక్తి ఊరికే రాలేదు 'క్రేన్' వక్కపొడి అదినేత శ్రీ గ్రంది సుబ్బారావుగారి ఏకైక కుమారుడు శ్రీ గ్రంది వెంకట సత్యలక్ష్మీ కాంతారావు (బాబు) గారి విషయంలో పై ఆర్యోక్తి సరిగా సరిపోతుందనుటలో ఎట్టి సందేహం లేదు పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లుగా చిన్నప్పటి నుంచి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఆయనే గురువుగా, దైవ ం గా బావిస్తూ వ్యాపారంలో కూడా తండ్రి సమక్షంలో ఓనమాలు దిద్దుకొని గత పది సంవత్సరాలుగా 'క్రేన్' వక్కపొడి మార్కెటింగ్ విభాగంలో విశేషానుభవము సంపాదించి 'క్రేన్' అబివృద్ధికి తండ్రితో పాటు తనయుడు కూడా అదే విదంగా కష్టించి పని చేసే స్వభావం అలవర్చుకున్నారు

విజేత వాషింగ్ పౌడర్

వ్యాపారాబివృద్ధి కోసం శ్రీ కాంతారావు అనేక విదేశాలలో పర్యటించి విశేషానుభవం పొంది వున్నారు తండ్రివలనే అన్ని సద్గుణాలను పుణికి పుచ్చుకున్న శ్రీ కాంతారావు వ్యాపారదక్షత ఎంతో ప్రశంసనీయం తండ్రివలే కష్టించి పని చేసే స్వబావం వున్నందువల్ల



గుంటూరులోని విజేతవాషింగ్ పౌడర్ ఫ్యాక్టరీ

ఆయన మేదాశక్తి నుంచి వెలువడినదే నేటి "విజేత వాషింగ్ పౌడర్" తండ్రి సంపాదనే తన సంపాదనగా బావించక తనొక సంస్థను స్థాపించ దలచి "విజేతా క్రేన్ కెమికల్స్ అండ్ కాస్మొటిక్స్" అనే పేరుగల సంస్థను స్థాపించి విజేతా వాషింగ్ పౌడర్ ఉత్పత్తిని ప్రారంబించి సెప్టెంబర్‌లో మార్కెటులో విడుదల చేసి వాషింగ్ పౌడర్ పరిశ్రమ రంగంలో నే సంచలనం సృష్టించబోతున్నారు చాలా కాలంగా ఎంతో వ్యయ ప్రయాసలను కష్టాలను, ఎదుర్కొని అనేక పార్ములాలను సమ్మిశితం చేసి అతి క్రొత్త వాషింగ్ పౌడర్‌ను కనుగొన్నారు దీని శాంపిల్సును వివిద పట్టణాలలో అనేక మంది గృహిణులకు అందజేసి వారు పూర్తి సంతృప్తిని తెలిపిన మీదటే ఉత్పత్తిని ప్రారంబించాలని నిర్ణయించటంలో నే శ్రీ కాంతారావు వ్యాపారదక్షత తేట తెల్లమవుతోంది వాషింగ్‌పౌడర్ ప్యాకింగ్‌లో కూడా వినూత్న ప్రయోగం చేయాలనే వారి ఆకాంక్షకు నిదర్శనంగా "డూప్లికేటింగ్"కి వీలులేని విదంగా ప్యాకింగ్ క్రింద సిల్వర్ లైనింగ్ ఏర్పాటు చేయటం వాషింగ్‌పౌడర్ చరిత్రలో నే ప్రదమం

అందరికి ఆరోగ్యం అనే సూక్తిని దృష్టిలో వుంచుకొని త్వరలో నే విజేత అయోడైజ్‌డ్ సాల్ట్ ఉత్పత్తిని కూడా ప్రారంబిస్తున్నారు శ్రీ కాంతారావు తండ్రివలె తనయుడు కూడా వ్యాపార శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షిస్తున్నాము

(ఓ.వి)

సినిమా...



వందనా ఆర్ట్‌క్రియేషన్స్ "నాకూ పెళ్లి కావాలి" చిత్రంలో ఓ దృశ్యం.

నాకూ పెళ్లి కావాలి

వందనా ఆర్ట్‌క్రియేషన్స్ "నాకూ పెళ్లి కావాలి" చిత్రంలో రవికిషోర్ అనే నూతన కథానాయకుడిని నిర్మాత పరిచయం చేస్తున్నారు. ఈ చిత్రంలోని ఒక ముఖ్యపాత్రలో రఘువరన్ నటిస్తున్నాడు. గొల్లపూడి మారుతీరావు, విజయలేఖ, శుభ, వందన తదితరులు నటిస్తున్నారు. వి. వందన ఈ చిత్ర నిర్మాతకాగా, స్క్రీన్‌ప్లే,దర్శకత్వం భారతరావు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది.

శ్రీవారి చిందులు

"పెళ్లయిన దంపతులకు పెద్దల అండదండలు ఎంతగా అవసరమో తెలియజేసే చిత్రం. రాజమండ్రి, విశాఖ అరకులోయలలో షూటింగ్", అన్నారు రేలంగి నరసింహారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డి. వి. వి. రమణారెడ్డి, పంతంగి పుల్లయ్య (జోస్) నిర్మించే శ్రీ రవికిరణ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ "శ్రీవారి చిందులు" చిత్రంలో నరేష్, సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, శుభలేఖ సుధాకర్, వేలు, కె. కె. శర్మ, చక్రవర్తి, సితార, తార, అన్నపూర్ణ, పి. ఆర్. వరలక్ష్మి, శ్రీలక్ష్మి, వెంకన్న, నవ నటుడు సత్యనారాయణ పాత్రధారులు- కాశీ విశ్వనాథ్ కథ, మాటలు రాశారు. సి. నారాయణరెడ్డి-వేటూరి గీతాలు, కె. వి. మహదేవన్ సంగీతం, నాగేంద్రకుమార్ ఛాయ, పి. వి. రమణబాబు సంయుక్త దర్శకత్వం, రాజేంద్రప్రసాద్ శిల్పం, రవి కూర్పు, కె. పైడిబాబు నిర్మాణ నిర్వహణతో టి. గోవిందరెడ్డి సమర్పణ.

"ఇంటింటా దీపావళి"

"ముగ్గురు యువతులు తమ పెళ్ళి సంబంధాలు ఏ విధంగా కుదుర్చుకున్నారో, ఆ ప్రయత్నంలో ఎదురైన సమస్యలను ఎలా పరిష్కరించుకోగలిగారో తెలియజేసే చిత్రం, " అన్నారు లక్ష్మీదీపక్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎం.గంగ నిర్మించే జయప్రద పిక్చర్స్ ఇంటింటాదీపావళి' చిత్రంలో సురేష్, వైజయంతి, చంద్రమోహన్, దివ్యవృద్ధి, షబ్నం, ప్రభాకరరెడ్డి, సారథి, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, త్యాగరాజు, మదన్ మోహన్, గోపీనాథ్, విజయలలిత, జయలలిత, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, లక్ష్మీప్రియ, శకుంతల, ఝాన్సీ పాల్గొన్నారు. డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి కథకు ఏల్చూరి వెంకట్రావు సంభాషణల కర్త, జి. నారాయణ రెడ్డి, జాలాదిగీతాలను శివశంకర్ స్వరపరిచారు.ఎం. సత్తిబాబు ఛాయ,నిర్మల శంకర్ సహకార దర్శకత్వం, కె.వి. మార్తాండ్ కూర్పుతో ఎం. సుధాకరరెడ్డి సమర్పణ.

"చైతన్య"

"రెండో షెడ్యూలు ఆగస్ట 21 నుంచి 30 వరకు జరిగింది" అన్నారు ప్రతాప్ పోతన్. ఈయన కథ, దర్శకత్వంలో సత్యంబాబు నిర్మించే శ్రీ తిరుమలేశా ప్రొడక్షన్స్ "చైతన్య" చిత్రంలో నాగార్జున, గౌతమి, గిరీష్ కర్నాడ్, రఘువరన్, కోట శ్రీనివాసరావు, వేలు, వెనిగళ్ళ రవి, బాబ్ ఆంథోని, స్మిత, శ్రీ లక్ష్మి పాత్రధారులు. సింగీతం శ్రీనివాసరావు మాటలు, వేటూరి పాటలు, ఇళయరాజా సంగీతం, రాజేష్‌మీనన్ ఛాయ, తోట తరణి శిల్పం, విక్రమ్ ధర్మా సాహసాలు, సుందరం నృత్యాలు, రామ్‌ద్వారై


శ్రీ లక్ష్మి పిక్చర్స్ చిత్రంలో బేబి




ప్రొడక్షన్, లెనిన్ కూర్పుతో కె. జగన్నాథరావు ఎగ్జిక్యూటివ్ నిర్మాత.

"యువభారతం"

"పోస్టు గ్రాడ్యుయేషన్ పట్టాలు పుచ్చుకున్న నలుగురు యువకులు ఉద్యోగాల కోసం ప్రయత్నించి విసిగి వేసారి పోయి విఫలమైన హృదయాలతో వాళ్లు ఎలా మారారన్నది ముఖ్య కథాంశం. నిరుద్యోగ సమస్యపై రూపొందిస్తున్న చిత్రం" అన్నారు ఎం. ఎస్. గోపీనాథ్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రాజేశ్వరమ్మ నిర్మిస్తున్న "యువభారతం" చిత్రంలో సురేష్, శాంతిలత, చంద్రమోహన్, శ్రీలత, చిన్నా, నాగేంద్ర, ప్రభాకరరెడ్డి, గోపీనాథ్, మాగంటి సుధాకర్, మదన్ మోహనరెడ్డి, అరుణ, జానకి, ఆయేషా, ఫణి నటిస్తున్నారు. డి. ప్రభాకర్ మాటలు, సీతారామ శాస్త్రి పాటలు జె.వి. రాఘవులు సంగీతం, డి.కె. నాగరాజు ఛాయ, శివశంకర్ నృత్యాలు, టి. కృష్ణ కూర్పుతో దండమూడి కోటేశ్వరరావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.


టి.వి.ఎస్. ఫిలిమ్స్ చిత్రంలో సుమన్

షామిలి, డా. రాజశేఖర్


"శ్రీ ఏడుకొండలస్వామి"

"శనివారం రోజున వెంకటేశ్వరస్వామిని ఎందుకు ఆరాధిస్తారో, శనికి వేంకటేశ్వరునికి గల అనుబంధమేమిటో, ఏడు శనివారాల క్రితం యొక్క ప్రభావమేమిటో ప్రస్తుటించే చిత్రం. అయిదువందల సంవత్సరాల క్రితం జరిగిన ఒక సంఘటనను, అందుకు సంబంధించిన పౌరాణిక అంశాలను నేపథ్యంలో పొందుపరుస్తున్నాం," అన్నారు కమలాకర కామేశ్వరరావు. ఈయన దర్శకత్వంలో వడ్డే రమేష్ నిర్మించే నవీన్ ఆర్ట్ పిక్చర్స్ "శ్రీ ఏడుకొండల స్వామి" చిత్రం విజయమాధవీ పిక్చర్స్ సమర్పణ. ఇందులో అరుణ్ గోయిల్, భానుప్రియ, రాజా, కోట శ్రీనివాసరావు, జె.వి.సోమయాజులు, రమణమూర్తి, పి. జె.శర్మ, సుదర్శన్, భీమేశ్వరరావు, వరలక్ష్మి, షబీనా, లక్ష్మీప్రియ, అత్తిలిలక్ష్మి, నాగరాజు, భీమరాజు, ప్రదీప్‌శక్తి పాత్రధారులు. శివశక్తి రచన, వేటూరి గీతాలు, ఇళయరాజా సంగీతం, పి.ఎల్. రాయ్ ఛాయ, రాంచంద్రసింగ్ శిల్పం, కత్తుల గోపాలకృష్ణ సంయుక్త దర్శకత్వం, కె.వి. నరసింహారావు సహకార దర్శకత్వం, తాండవ కృష్ణ ప్రొడక్షన్, జి.జి. కృష్ణారావు కూర్పు నిర్వహిస్తున్నారు.

[illegible] "బాలచంద్రుడు"

"మైసూర్ బృందావన్ గార్డెన్స్‌లో మహేష్‌బాబు చిన్నికృష్ణుడుగా పాల్గొన్న డాన్స్ ఈ చిత్రంలో హైలైట్. అతను కథానాయకుడుగా నటిస్తున్న తొలిచిత్రం, నేను నటించకుండా డైరెక్ట్ చేస్తున్న తొలి చిత్రం ఇదే" అన్నారు కృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వంలో పద్మావతి, మంజుల నిర్మించిన పద్మాలయ క్రియేటివ్స్ "బాలచంద్రుడు" చిత్రంలో సత్యనారాయణ, రామిరెడ్డి, శరత్‌కుమార్, చంద్రమోహన్, ప్రభాకరరెడ్డి, రాజా, సీత, శ్రీలత, తాతినేని రాజేశ్వరి, డిస్కో-శాంతి ఇతర పాత్రధారులు. భీసెట్టి కథకు పరుచూరి సోదరులు మాటలు రాశారు. రాజ్-కోటి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, సాయికుమార్, శిల్పం, శ్రీను-శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, త్యాగరాజన్ సాహసాలతో జి. హనుమంతరావు, జి. ఆదిశేషగిరిరావు నిర్వహణ బాధ్యతలు వహించారు.

-జి.వి.జి.

సీరియల్

మోహినీ తాండవం

డా. కొత్త రవీంద్రబాబు

(గత సంచిక తరువాయి)

ఆ క్షణాన ఆ గదికి నూట నలభై అడుగుల కింద నలుగురు మనుష్యులు పనిలో పూర్తిగా నిమగ్నులైపోయారు.

లీడర్ స్కూటర్‌ను అలల వాలులోకి డైరెక్ట్ చేస్తూ స్కూటర్‌కు ఉపోదయ కాలికి మధ్య వున్న నైలాన్ తాడును మరింత టైట్‌గా వుండేట్లు చేయసాగాడు.

నలుగురిలోను బలిష్ఠుడైన వ్యక్తి పెట్టికున్న కేబుల్‌ను కత్తిరించి అడుగు పొడవుకు కుదించుకుని బెల్ట్‌కు తగిలించు కున్నాడు.

బలిష్ఠమైన చేతులతో యీదుతూ ఉపోదయ కాలు వైపుగా పయనించ సాగాడతను

సముద్రంపైన ఉధృతంగా వచ్చిన అల తీవ్రత వంద అడుగుల లోతున కూడా తన ప్రభావం చూపింది. తిన్నగా వున్న స్కూటర్‌ను నిలువుగా లేపి స్కూటర్‌కు ఉపోదయ కాలికి మధ్య వున్న నైలాన్ తాడును వదులయ్యేలా చేసింది

కొద్ది క్షణాలలో పైకి లేచిన స్కూటర్‌ను లీడరు కంట్రోల్ చేసి తిన్నగా వుంచేట్లు చేయగలిగాడు.

కాని యీ లోపలే జరగాల్సిన అనర్థం జరిగిపోయింది.

నైలాన్ తాడు యిచ్చిన కుదుపుకు పట్టు తప్పి పిడికిలి పట్టు వదలి పెట్టెను బెల్ట్‌కు తగిలించుకున్న వ్యక్తి సముద్రపు టలలోకి నెట్టబడ్డాడు.

అతను తన బలమంతా ఉపయోగించినా ప్రయోజనం లేక పోయింది. పెనుగాలికి కొట్టుకు పోయే దూదిపింజలా విజృంభించి వస్తున్న అలలో చిక్కుకుని తల్లక్రిందులయి ఉపోదయ కాలు వైపుగా విసిరి వేయబడుతున్న అనుచరుడిని గమనించిన లీడర్–

'చచ్చాడ్రా" అని బిగ్గరగా అరిచాడు కాని అతని అరపు మాస్క్ దాటి బయటకు రాలేదు.

తల్లకిందు లవుతూ బహు వేగంగా కాంక్రీట్ దిమ్మెను తాకిన అతని శరీరం నుజ్జయి ఒక్కసారిగా విపరీతంగా కొట్టుకుని అతని రెగ్యులేటర్ నుండి ఎర్రని బుడగలు సముద్రపు నీటిలో నిక రాసాగాయి.

అంచరిలోక బలిష్ఠుడైన వ్యక్తిని పొట్టన పెట్టుకున్న అల వెళ్ళిపోయింది.

అనుచరుడిని దగ్గరకు లాగి చూచిన లీడరుకు అతని శరీరంలో ప్రాణం లేదన్న సంగతి అవగతమైంది.

అతని బెల్టులో వున్న కొక్కేన్ని విడదీసి పెట్టెను తన బెల్ట్‌కు తగిలించు కున్నాడు.

సన్నగా రివటలా వుండే సహచరుడిని స్కూటర్‌ను నడపమని చెప్పి మరో సహచరుడితో కలసి జాగ్రత్తగా కాంక్రీట్ దిమ్మకు దగ్గరగా వెళ్లాడు.

పెద్ద కష్టం లేకుండా స్తంభం దగ్గరకు జేరి రెండు చేతులతో స్తంభాన్ని కౌగలించుకుని నెమ్మదిగా సహచరునితో పాటు కిందకు జారసాగాడు.

ఇరవై అడుగుల కింద స్తంభంలో వెల్డింగ్ జాయింట్ కనపడ్డది.

పెట్టెపైన మూత మీద మీట పక్కకు లాగగానే మూత తెరచుకుని టైమింగ్ డివైస్ కనపడింది.

సరిగా రెండు గంటల సమయం వుండేట్లు ముళ్ళు తిప్పి బాక్స్‌ను జాయింట్‌కు స్టీలు వైర్లతో కట్టివేసాడు.

మరోసారి అన్నీ చెక్ చేసుకుని అపురూపమైన వస్తువును ఆఖరుసారి చూసినట్లు బాక్స్ వంక చూసి 'పద' అన్నట్లు తలూపి కదిలాడు. స్కూటర్ డ్రైవ్ చేసుకుంటూ టార్చ్ వెలుగులో సముద్ర గర్భాన చకచకా సాగిపోయారు ముగ్గురూ!

నాల్గో అతని శరీరం అడ్డదిడ్డంగా వేళ్లాడుతూ నైలాన్ తాడుతో యీడ్వబడుతూ సహచరులను అనుసరించ సాగింది!

★ ★ ★ ★ ★

ఇంతవరకూ సాగినకథ-3: ఆమె పేరు మోహిని. సినిమా థియేటర్‌లో తనను కలుసుకున్న అతన్ని తన అపార్టుమెంటుకు తీసుకువెళ్తుంది. ప్రణవనాథ్‌గా గుర్తించిన ఆమె అతన్ని తన పిస్తోలుకు బలిచేస్తుంది. మాతా మోటారు కంపెనీలో పనిచేసే తారానాథ్‌ను ప్లాస్టిక్ బాంబుతో కాల్చి చంపేందుకు ద్రాక్షారామం తంగమణి యింట్లో తిష్టవేస్తాడు. రుస్తుంజీ, తారానాథ్ ప్రయాణిస్తున్న మొబైక్ పెట్రోల్ టాంక్ విస్ఫోటనకు గురై యిద్దరూ మరణిస్తారు.

"చూస్తే ఏం?" రెట్టిస్తున్నట్లడిగాడు జస్వంత్ నళినిని.

"నళిని సార్‌ను వలలో వేసుకుందంటారు "

"అది నిజమైతే గదా! నెల రోజులనుండి నీతో ఏకాంతంగా మాట్లాడాలని ఎంతో తాపత్రయ పడ్డాను. అంతకు ముందంటే ఉషోదయ కన్‌స్ట్రక్షన్‌తో క్షణం తీరిక వుండేది గాదు. ఈ నెల నుంచి నీతో మాట్లాడాలని ప్రయత్నించి విఫలుడనైయాను."

"ఇప్పుడీ తుఫాన్ సమయంలో. "

అర్థాంతరంగా ఆగింది నళిని కంప్యూటర్ స్క్రీన్‌లో సముద్రంలో చెలరేగుతున్న తుఫాన్‌ను చూస్తూ—

"తుఫాన్ ఉషోదయ నేం చేయలేదు! నళినీ నీకు బయట సముద్రంలో తుఫాన్ తప్ప నా మనసులో తుఫాన్ కనపడదా?"

"సార్"


"అలా పిలవకు! కనీసం మనం యిద్దరం ఏకాంతంగా వున్నప్పుడైనా అలా పిలవకు.

ఇన్నాళ్ళు సుకుమార సుందర లావణ్యాన్ని చూస్తూ కూడా మనసును రాయి చేసుకుని చేస్తున్న పనిలో నిమగ్నమయ్యాను.

కాని యిక నా వల్ల కాదు. ఐ లవ్ యు నళినీ— ఐ వాంట్ టు మేరీ యు!"

తల దించుకుంది నళిని. ఆదివరకే ఎరుపెక్కిన ఆమె బుగ్గలు మరింత





కాంతివంతము లయ్యాయి.

"చెప్పు నళినీ- నేనన్న మాటకు నీ ప్రతిస్పందన ఏమిటో చెప్పు!"

నళిని తల మరింతగా దించుకుంది.

"నళినీ నాలుగు సంవత్సరాలుగా నాకు స్టెనో గ్రాఫర్‌గా పని చేసావు. ఎన్నోసార్లు నేను డిక్టేట్ చేసిన విషయాలలో తప్పు లున్నాయని ధైర్యంగా చెప్పావు.

ఇప్పుడు మన యిద్దరి జీవితాలనూ పెనవేసుకున్న సమస్య విషయంలో మౌనంగా వున్నావేం?"

నళిని తల ఎత్త లేదు. ఆమె కనుగొలుకుల నుండి మంచి ముత్యాలులా జాలువారుతున్న కన్నీటి చుక్కలు బుగ్గల మీదుగా కిందకు జారడం కనపడి విచలితుడైన జస్వంత్-

"నళినీ- నన్నువివాహం చేసుకోవటం నీ కిష్టం లేదా? నా అకాల వృద్ధాప్య రూపం అంటే నీ కేవగింపు కల్గిందా? చెప్పు- ధైర్యంగా చెప్పు!"

నళిని చలన రహిత విగ్రహ ప్రతిమలా కూర్చుండి పోయింది.

ఇంక వుండబట్టలేక పోయాడు

మోహినీతాండవం

జస్వంత్. నళిని వైపుగా అడుగులు వేయసాగాడు.

నళిని ముందు నుల్చుని కుడిచేతి చూపుడు వేలి కొనతో ఆమె చుబుకాన్ని పైకెత్తి సజల నయనాలలోకి సూటిగా చూచాడు.

మంచుపొర చాటున మెరుస్తున్న నక్షత్ర ద్వయంలా నళిని కళ్ళు మెరుస్తూన్నాయి.

అప్పటి వరకు సమాధానం దొరకని అతని ప్రశ్నలకు నళిని కళ్ళలో కనపడ్డ వెలుగే సమాధాన మైంది!

"నళినీ" ఆనందోత్సాహపు హుషారులో బిగ్గరగా అరిచాడు జస్వంత్.

అంగీకార సూచకంగా తల స్వల్పంగా కదిలించింది. రెండు చేతులతో నళిని భుజాలు పొదవి పట్టుకుని పైకి లేపుతూ "నేనెంత మూర్ఖుడిని నళినీ! ఆనంద బాష్పాలను చూచి తెలుసుకోలేక పోయాను. నేనంటే యిష్టంలేక కన్నీరు పెడుతున్నావను కున్నాను!"

నళిని కనుకొలకుల నుండి చిరునవ్వు చిలికింది.

"నళినీ" నళినిని గుండెలకు హత్తుకుంటూ అరచిన జస్వంత్ కేకను ఉషోదయకు అనతి దూరంలో పడ్డ పిడుగు మింగి వేసింది.

కంప్యూటర్ స్క్రీన్ మీద పెనవేసుకు పోతున్న రెండు మెరుపులు కనపడ్డాయి.

"ఇన్నాళ్ళు జడ పదార్థంలా జీవించాను- ఒయాసిస్‌ను దగ్గరుంచుకొని దప్పికతో తపన పడ్డాను. ఇకపై నా జీవితాన్ని వ్యర్థం చేయకూడదను కుంటున్నాను."

నళిని మాట్లాడ లేదు. ఇన్నేళ్ళుగా ఆమె మనసులో గూడు కట్టుకున్న మధుర భావన ఇప్పుడు పైకి పొంగి ఆమె శరీరాన్ని ప్రకంపనకు గురి చేసింది.

అనితర సాధ్యమైన దృఢదీక్షతో కర్తవ్యపాలన కొనసాగిస్తూ ఎదురయ్యే కష్టాలను ఎదుర్కోవడంలో కష్ట నిష్ఠూరాలను, నిద్రాహారాలను, సుఖ

గోవింద గొప్పలు



గోవింద తనను చూడటానికి వచ్చిన వాళ్లతో తన గొప్పలు చెప్పి మోసం చేస్తుంటాడు. అతని డ్రాయింగ్ రూంలో వున్న టేబుల్ మీద చాలా వుత్తరాలు వుంటాయి. అవన్నీ తనకు అభిమానులు తన మీద అభిమానంతో కురిపించిన ఉత్తరాలేనని గొప్పలు చెప్తాడట. బాగా పరిశీలిస్తే అవి నాలుగేళ్ల నుంచి దుమ్ముపట్టుకు పోయిన జాడలు కనిపిస్తాయి. మరి అభిమానులు పంపే ఉత్తరాలు చూసే తీరిక కూడా లేదని అర్థమా? ఏమిటీ అంత బిజీ యాక్టరయిపోయాడా? జనాల్ని ఆకట్టుకోవటం కోసం చేసే యిదో రకం ఎత్తుగడ కాబోలు!

సంతోషాలను సమదృష్టితో చూస్తున్న జస్వంత్‌కు ఉద్యోగరీత్యా సన్నిహితంగా వున్నప్పుడు ఆమె మనసు పొరల్లో అతనంటే ప్రేమ అభిమానం జనించింది.

మురికిగా వున్న ఆయన దుస్తులు శుభ్రం చేయాలని, చిక్కు ముడిలా వేసుకున్న టై ముడి సరి చేయాలని అస్తవ్యస్తంగా వున్న జుట్టులోనికి వేళ్ళు పోనిచ్చి సాపు చేయాలని, వేళకు ఆహారం అమర్చాలని ఏమిటేమిటో వూహించుకునేది. కాని అంతలోనే వాస్తవ పరిస్థితులు గుర్తొచ్చి "చంద్రుడిని చూచి కలువపూవు సంతోషిస్తుంది కాని కలువపూవు చంద్రుడిని చేరడం ఎంత అసాధ్యమో సారొదరిచేర గల్గడం అంత అసాధ్యం!

భారత దేశంలోని ప్రఖ్యాత శాస్త్రవేత్తలలో వొకడు. భూగర్భంలోని ఆయిల్‌ను వెలికి తీసే శాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సార్ ఎక్కడ! నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగి పెద్దయ్యే లోపలే తల్లి తండ్రిని పోగొట్టుకుని దిక్కులేని అనాధగా దూరపు బంధువుల పంచలో తల దాచుకుంటున్న సమయంలో మమత కంపెనీ ప్రకటన చూచి ముందు వెనుక ఆలోచించకుండా నడి సముద్రంలోని దీవిలో 'ఉషోదయ' కన్‌స్ట్రక్షన్ పర్యవేక్షిస్తున్న జస్వంత్‌కు స్టెనోగా ఉద్యోగం కోసం అప్లై చేసింది.

అదృష్టవశాత్తు ఉద్యోగం వచ్చి జస్వంత్ దగ్గర స్టెనోగా చేరింది.

"నిరాధారంగా వున్న నాకు ఆధారం దొరికింది. తిండి కోసం మొహం వాచి పరుల పంచన చేరవలసిన దుర్గతి తప్పింది నా జీవితాని కదే చాలు" అనుకుంది.

కాని జస్వంత్ ఉద్యోగంలో చేరిన దగ్గర్నుండీ వుండటానికి వసతి, తినటానికి తిండి దగ్గర్నుండీ ప్రతి చిన్న విషయంలోను ఏ యిబ్బందీ కల్గకుండా చూచుకోవడం ఆమె మనసుకు ఎంతో సంతృప్తినిచ్చింది.

"ఈ ఉషోదయ కన్‌స్ట్రక్షన్ యింకా కొంత కాలం పట్టి నేను సార్ స్టెనోగా యిక్కడే వుండిపోతే బాగుండును"-అనుకునేది.

చూస్తుండగానే నాలుగు సంవత్సరాలు గడిచిం. అవిశ్రాంత శ్రమ వలన కాలగమనం తెలీంలేదు.

వర్కర్స్‌లో కొంత మంది చూసే చూపులు, కొందరు కవ్విస్తూ మాట్లాడే మాటలు. కొంతమంది మనసులోని కోర్కెలు బయట పెట్టటం అన్నీ అలవోకగా సహించింది.

జస్వంత్ సాన్నిహిత్యం అన్నీ సహించగల్గే వోర్పును ప్రసాదించింది!

ఉషోదయ తయారయింది! సోనేమత్ రిబ్బన్ కట్ చేసి ఆయిల్ రిగ్ ప్రారంభం చేసాడు.

"నళినీ- ఇక మనం అంతా ఇక్కడ ఫ్లాట్స్‌లో ఉండిపోదాం". అన్నాడు జస్వంత్ సార్.

అన్ని సౌకర్యాలు వున్న వొక ఫ్లాట్ తనకు యిచ్చాడు. ఉషోదయలో చేరిన దగ్గర నుండి సార్‌లో ఏదో మార్పు వచ్చిందని అర్థం కాసాగింది నళినికి.

అప్పుడప్పుడూ పరధ్యానంగా వుండడం, పరాకుగా మాట్లాడ్డం, తన వంకే చూస్తుండడం, ఏదో చెప్పాలని దగ్గరకు రమ్మని సైగ చేసి దగ్గరకు వెళితే మాట్లాడక పోవటం, కళ్ళు మూసుకుని ఆలోచిస్తూ మధ్యలో తన పేరు కలవరించటం, ఉక్కు కడ్డీలాటి శరీరం వడలి డస్సినట్టు కన్పించటం, కళ్ల కింద నల్లని చారలు ఏర్పడటం, వేసుకొనే దుస్తులు మరింతగా మాసి కాఫీ మరకలు పడి నలిగిపోయి వుండటం, పని అయిపోయినా తనను వెళ్లమని చెప్పక పోవటం, వొక రోజు-

"నళినీ- కిచెన్ నుండి వచ్చే భోజనం సయించటం లేదు నీకు వంట తెలుసా?" అని అడిగాడు.

"తెలుసు సార్".

"కిచెన్‌కు వెళ్లి పులిహోర చేయించి తేగలవా?".

తలూపింది. కాని కిచెన్‌లో వంటవాళ్ళు పంజాబీలు. వాళ్లకు పులిహోర ఎలా చేయాలో చెప్పేకంటే తనే స్వయంగా చేయటం మంచిదనిపించింది.

పులిహోర ప్లేటందుకుని అపురూపంగా తింటూ "గుడ్ మిక్సింగ్ చేసాడా" అని అడిగాడు.

"ఉహు- నేనే చేసాను".

"ఓ వాట్ ఎ వండర్. టైపు చేయడంలాగే వంటలోనూ ప్రవీణురాలివన్న మాట".

చక్ర పొంగలి, ఆవడ, గోంగూర పచ్చడి జస్వంత్ ఏది కోరుకుంటే అది చేసి తెచ్చి యివ్వసాగింది.

నళిని తయారుచేసి తెచ్చి యిచ్చిన పదార్థాన్ని చిన్న పిల్లవాడిలా ఎగబడి

తింటూ "యు ఆర్ ఎ మార్వెల్ నళినీ" అంటూండేవాడు.


మధురమైన జ్ఞాపకాల ముసుగు తొలగించుకుని మధురతరమైన వాస్తవంలోకి మనసు మరల్చుకున్నది నళిని.

"ఏమిటి నళినీ ఏం మాట్లాడవేం?"

"నా అంత అదృష్టవంతురాలీ లోకంలో వుండదు" కనులలో ఆరాధనా భావం మెరుస్తుంటే జవాబిచ్చింది నళిని.

"ఓ ఏమిటది?" ఆశ్చర్యపడుతూ అన్నాడు జస్వంత్.

"భూకంపం రాలేదు గదా?" గడగడ లాడుతూ అంది నళిని.



ఫోన్ రిసీవర్ తీసి కంట్రోల్ రూంకు డయల్ చేసి "హలో నాగేశ్ ఎవిరి తింగ్ నార్మల్?" అని అడిగాడు జస్వంత్.

"లేదు సార్. నాకేం తెలియటంలేదు"

"ఏమిటో య్- సరిగ్గాచెప్పు"

'రిగ్ మొత్తం అదురుతుంది సార్. సముద్ర గర్భంలో భూకంపం వచ్చిందేమో? లేక ఏదైనా పెద్ద ఆయిల్ టాంకర్ ఉషోదయను ఢీకొందేమో?"

"నో! నెవర్!" అంటూ చప్పున ఫోన్ పెట్టేసి రిసీవర్ తీసి రేడియో రూంకు డయల్ చేసాడు.

"హలో - రావ్- నేను చెప్పేది జాగ్రత్తగా విను. మన రిగ్‌కు దగ్గర్లో ఏమైనా వోడలున్నాయేమో చూడు".

"ఎస్ సార్. నాలుగు మైళ్ల దూరంలో మాయా కంపెనీ వాళ్ల ఆయిల్ టాంకర్ నెమ్మదిగా పయనిస్తూ వుంది".

"ఉషోదయాలో ఏదో ట్రబుల్ వచ్చిందనీ వీలున్నంత త్వరగా టాంకర్‌ను ఇటుకేసి రమ్మనీ చెప్పు".

"ఎస్ సార్.

సార్! ట్రబుల్ ఏమిటి సార్. ఇందాక రిగ్ మొత్తం అదిరింది"

"ఏమిటో నాకు తెలిస్తే గదా నీకు చెప్పటానికి. నేను చెప్పినట్టు చెయ్యి" కోపంగా రిసీవర్ పెట్టేసి ఫ్లాట్ వాకిలి దగ్గరకు పరుగెడుతూ-

"నళినీ చప్పున బయటకు రా- ఏదో పెద్ద అవాంతరమే వచ్చినట్టుంది" అని అరిచాడు జస్వంత్. అతని గుండె అమిత వేగంగా కొట్టుకుంటూ ఛాతీ మీద ప్రమాద సూచకంగా బాదినట్లనిపించసాగింది.

అర్ధముఖుడు పెట్టి వెళ్లిన టైముకు ఉషోదయ దక్షిణ పాదానికి తగిలించిన బాంబు పేలింది. ప్రేలుడు రెండుసార్లు జరిగింది. మొదటి విస్ఫోటనకు పాదంలోని వెల్డింగ్ బద్దలుగా విచ్చుకుంది.

రెండో విస్ఫోటన మరింత భయంకరంగా చుట్టూ వున్న సముద్రపు నీటిని చెల్లా చెదరు చేసింది- పాదం మధ్య అధికతర శక్తి కోసం అమర్చబడ్డ ఎయిర్ సీల్ దెబ్బతిని గాలి బుడగలు బయటకు రాసాగాయి. రెండో విస్ఫోటన సమయంలో వచ్చిన పెద్ద శబ్దాన్ని సముద్ర జలాలు మింగి వేసాయి గాని విస్ఫోటనోధృతికి రిగ్ మొత్తం కంపించింది.

ఆ ప్రకంపననే ఉషోదయలోని వ్యక్తులు భూకంపమనీ, పెద్ద టాంకర్ ఏదో రిగ్‌ను గుద్దుకుందనీ అనుకున్నారు.

చుట్టూ అల్లకల్లోలంగా అలజడి చేస్తున్న సముద్రపుటలలను తట్టుకుని ఉషోదయ దక్షిణ పాదం కొద్ది క్షణాలు నిలబడగల్గింది.

విరిగిన పాదాన్ని యిరవై అడుగుల ఎత్తున విజృంభిస్తున్న సముద్రపుటలలు అటూ యిటూ కుమ్మసాగాయి.

సముద్రపు జలాల పైన అమిత వేగంతో పయనిస్తున్న ప్రచండ మారుతం ఉషోదయను కుదిపి విడచి విరిగిన దక్షిణ పాదాన్ని మరింత బలహీనపరచింది.

కొద్ది క్షణాలలో ఉవ్వెత్తున ఎగసిపడ్డ అల దక్షిణ పాదం ఉషోదయ కింద భాగానికి వెల్డ్ చేసిన జాయింట్‌ను విడగొట్టి సముద్రపు లోతుల్లోకి విసరివేసింది. దక్షిణ పాదం పూర్తిగా ధ్వంసం అయ్యాక మూడు కాళ్ల మీద కొద్ది క్షణాలు ఉషోదయ నిలబడగల్గింది!

కాని దాదాపు పదిహేను వేల టన్నుల బరువుగల సూపర్ స్ట్రక్చర్ ప్రచండోధృత మారుతం, తాటి చెట్టు ఎత్తున ఎగిరిపడుతున్న సముద్రపుటలలు అప్పటి వరకు సముద్ర మధ్యంలో గంభీరంగా నిలబడి వున్న ఉషోదయను నిలదొక్కుకోనీయలేదు.

దక్షిణ స్తంభం కూలిపోయిన తర్వాత దక్షిణ దిశగా వొరగసాగింది ఉషోదయ.

పెనుగాలికి, అలల ఉధృతికి స్టీల్ కేబిల్స్ దారాల్లా పుటుక్కున తెగి చెల్లాచెదరయ్యాయి.

వొరుగుతున్న ఉషోదయలోఆయిల్‌ను పంపు చేస్తున్న ఏడు పైపులు బద్దలై మెలి తిరిగి ఆయిల్‌ని గాలిలోకి చిమ్మసాగాయి.

ఎలక్ట్రిక్ సర్క్యూట్లు దీపావళి సామానులా మండి ఎగసి వస్తున్న

ఆయిల్‌ను జ్వాలలుగా మార్చాయి!

కంట్రోల్ రూంలోని అయిదుగురు స్వహస్తాలతో సాధించిన పని అయిపోయారు ఆ మంటలలో -

రోజుల నుండి వెలువడ్డ మంటలను వాగను పెనుగాలి లాక్కు వెళ్తుండగా ఉషోదయ లోపల ఫర్నిచర్,మనుష్యులు దూదిపింజల్లా అటూ యిటూ నెట్టివేయబడ్డారు పోర్టు హోల్స్ బద్దలయి కొద్ది మంది సముద్రంలోకి నెట్టివేయబడ్డారు

కరెంట్ పోయి చీకటయి భయభ్రాంతులైన జనం గుండె ఆగి మరణించారు

జస్వంత్ బ్రిడ్జ్ వాకిలి దగ్గరకు పరిగెత్తేసరికి ఉషోదయ క్రిందకు ఒరిగి తల్లక్రిందులవ సాగింది

కింద పడకుండా ఎంత ప్రయత్నం చేసినా వీలుకాలేదు పక్కనున్న గోడను పట్టుకోబోయాడు కాని సాధ్యం కాలేదు

తల్లక్రిందులవుతున్న ఉషోదయలోని ఫర్నిచర్, పరికరాలు చెల్లా చెదరయిపోసాగాయి మరణిస్తున్న వ్యక్తుల ఆర్తనాదాలు హృదయ విదారకంగా వినపడసాగాయి జస్వంత్‌కు

'సార్- జస్వంత్' నళిని ఆర్తనాదంతో ఉలిక్కిపడి వెనుదిరిగి చూచాడు ఫర్నిచర్ కింద కూరుకుపోయి స్పృహ కోల్పోయిన నళిని కనపడింది

ఆ క్షణాన వాకిలి తలుపు ఎగిరి అవతలపడింది 'వస్తున్నా నళినీ'' అని అరిచాడే గాని గదిలోకి ఎలా వెళ్లాలో అర్థం కాలేగతనికి కరెంట్ పోయి చీకట్లు కమ్మాయి

సముద్రంలో మునిగిన పోర్ట్‌హోల్ అద్దం సోడా గోలీలా టామని ఎగిరి అవతలపడి సముద్రపు నీరు లోనికి రాసాగింది

కంట్రోల్ రూంలోని మంటల వెలుగులో ముందుకు పోవాలని విశ్వప్రయత్నం చేసిన జస్వంత్ తల్లక్రిందులవుతున్న ఉషోదయలోకి చొచ్చుకు వస్తున్న సముద్ర జలంలో మునిగిపోసాగాడు

"జలప్రళయం వచ్చిందా?" అని

మోహినీతాండవం

బిగ్గరగా అరచిన జస్వంత్ నోటి నిండా ఉప్పు నీరు నిండింది

'మునిగిపోతున్నా' నీటిలో యీదాలని విశ్వప్రయత్నం చేస్తున్న జస్వంత్ స్పృహ కోల్పోయాడు

మరణించే ముందు జరుగుతున్న అనర్థాన్ని చూడకుండా స్పృహ కోల్పోవడం అతని అదృష్టం.

తల్లకిందు లవుతున్న ఉషోదయ కాళ్ళు డెక్ నుండి విడిపడి వాటిలోని ఎయిర్ సీల్స్ బద్దలయి గాలి బుస్సమంటూ బయటకు రాసాగింది

సముద్ర గర్భంలోకి కృంగి పోతున్న ఉషోదయ నుండి మనుష్యులు ఫర్నిచర్ ముక్కలు పరికరాల శకలాలు సముద్ర జలంలో చెల్లాచెదరుగా విసిరివేయ బడ్డాయి!

* * * * *

మాయా కంపెనీ ఆయిల్ టాంకర్ కెప్టెన్ బైనాక్యులర్స్ నుండి కూలిపోతున్న ఉషోదయను చూస్తూ "అరే- ఉషోదయకు పెద్ద ప్రమాదమే జరిగింది అదృష్టవశాత్తు ఎవరైనా ప్రాణాలతో బయటపడ్డారేమో చూడాలి'' అంటూ రెస్క్యూ టీమ్ను పంపాడు

స్టీలు కేబుల్స్‌లో చిక్కుకున్న రెండు మృతదేహాలను తీసుకువచ్చారు

మరో నాలుగు గంటలు గాలించాక మరో పది మృతదేహాలు దొరికాయి

ఉషోదయ కూలిపోయింది పన్నెండు మృతదేహాలు దొరికాయి ప్రాణాలతో ఎవరూ బయటపడలేదు'' అని బొంబాయి విమానాశ్రయానికి మెసేజ్ పంపాడు నౌక కెప్టెన్

"తుఫాన్ తగ్గగానే ఎయిర్‌ఫోర్స్ విమానాలు పంపుతాము'' అని తిరిగి మెసేజ్ వచ్చింది

ముప్పై ఆరు గంటలకు గాని తుఫాను తగ్గలేదు అయిదు ఎయిర్‌ఫోర్స్ విమానాలు వచ్చి రెండు గంటలపాటు సముద్రోపరి భాగాన్ని నిశితంగా పరిశీలించి వెళ్ళిపోతూ. "ఇక మునిగిపోయిన ఉషోదయ నుండి ఎవరూ బతికి బయటపడే అవకాశం లేదు మీరిక్కడ వుండవలసిన అవసరంలేదు' అని నౌక కెప్టెన్‌కు మెసేజ్ యిచ్చి వెళ్లారు

నౌక కెప్టెన్ అనుమతి తీసుకుని రేడియో రూంలోకి వెళ్ళాడు అర్థముఖుడు

"పని అయింది- కాని పెద్ద ప్రమాదం జరిగింది "రుద్రాక్ష' అని సందేశం పంపాడతను

ఆయిల్ టాంకర్ మద్రాసు సముద్రం వైపుగా కదిలింది అరగంట తర్వాత శవ మృతదేహాన్ని సముద్రంలో పడదోసారు

(ఇంకా వుంది)

మీనాక్షి ఊసులు

గతంలో మీనాక్షి గౌతమ్‌లు ఎన్నో ఊసులు చెప్పుకున్నారట ఇంతకీ వీళ్లిద్దరి పరిచయం 'అంజా' చిత్రం షూటింగ్‌లో జరిగింది గౌతమ్ ఎవరో కాదు ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత మోహన్‌కుమార్ సుపుత్రుడట మరి అంతకు ముందు గౌతమ్‌తో చెప్పుకున్న ఊసులు యిప్పుడు మీనాక్షి ఎంతవరకు కార్యరూపంలో పెడుతుందో అంటున్నారు



ఇటీవలి ఇంగ్లీష్ భాష నవలలు:

రచయిత సంఘ జీవి కాబట్టే, అతని చుట్టూ వున్న సంఘం అతని రచనల్లో ప్రతిబింబించడం పరిపాటే.

ఈ విషయం మన భారతీయ రచయితలు స్ఫూర్తి పొందుతున్న ఆంగ్ల రచయితలకు, ముఖ్యంగా ఆధునిక కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిన రచయితలకు చెందుతుంది.

ఆంగ్ల నవలల్లో మనకు ప్రస్తుతం కనిపించేవి - గూఢచారి చర్యలు, ప్రభుత్వాల అస్థిరీకరణ, మాఫియా కార్యకలాపాలు, తిరుగుబాటులు, హత్యలు, మానభంగాలు, డ్రగ్స్, సాహస యాత్రలు, సెక్స్ కార్యకలాపాలు.

పై అంశాలు చదివించటానికి, రచయితలు ఆ కథల్లో హీరోని, హీరోయిన్ని, విలన్‌లను గొప్ప సాహసోపేతులుగా, మేధావులుగా, సూక్ష్మగ్రాహులుగా, నేరపరిశోధకులుగా తీర్చి దిద్దుతున్నారు. అయితే ఇవన్నీ మంచికి దోహదంచేస్తే ఫర్వాలేదు. కాని ఈమధ్య అన్ని రంగాల్లో జరిగినట్టు - దిగజారుడు విధానం - ఈ పాశ్చాత్య రచనల్లో కూడా బాగా కనిపిస్తున్నది. థ్రిల్, సస్పెన్స్, క్రైమ్, వయలెన్స్, సెక్స్‌లకు రచయితలిచ్చిన ప్రాముఖ్యత-పాత్రచిత్రణ, వాతావరణ కల్పన, సందేశాలను ఇవ్వటంలేదు. అయితే మంచి నవల వేరు- ప్రాచుర్యం పొందిన 'బెస్ట్ సెల్లర్' వేరు, అనే విషయం గుర్తుంచుకోక తప్పదు.

ఫ్రెడరిక్ ఫోర్సిత్ నవల బాగా ప్రాచుర్యత పొందింది. 'ది డే ఆఫ్ ది జాకాల్' అనేది! ఇందులో ఫ్రెంచి అధ్యక్షుణ్ణి చంపడానికి ఒక కిరాయి మనిషి ప్రయత్నిస్తాడు. భయంకరంగా. వళ్ళు గగుర్పాటు కలిగించే విధంగా వున్న ఈ నవలలో ఇతివృత్తం అదన్నమాట.

ఇదే రచయిత మరో నవల!

ఆఫ్రికా దేశంలోని వనరుల్ని తన హస్తగతం చేసుకోడానికి, ఒక తిరుగుబాటు చేసే ప్రయత్నం 'డాగ్స్ ఆఫ్ వార్' నవలలో కథాంశం. తన కిరాయి మనుషులచేత తన లక్ష్య సాధనలో ఆ సంపన్నుడు చేసే పనులు చాలా ఘోరంగా, భయంకరంగా వుండేవిధంగా చిత్రించాడు రచయిత

శతాధిక నవలా రచయితగా హెరాల్డ్ రాబిన్స్‌ని చెప్పవచ్చు. కథా వస్తువులో ఇతను చూపే వైవిధ్యం అనితరసాధ్యం. అయితే ఈమధ్య వచ్చిన ఆయన నవలలు సెక్స్ పర్వర్షన్స్‌ను ఎక్కువగా చిత్రించేదిగా ఉన్నాయ్! ఉదాహరణకు 'స్పెల్ బైండర్!'

ఇదివరకు ఇదే రచయిత 'ఎ స్టోన్ ఫర్ డానీ ఫిషర్', 'ది అడ్వెంచరర్స్' అనే నవలల్లో అమెరికాలోని మాఫియా గ్యాంగ్, కిరాయి హంతకుల గూండాల చర్యల్ని చాలా వివరంగా చిత్రించాడు! 'ఎ స్టోన్ ఫర్ డానీ ఫిషర్' నవలలో డానీఫిషరే హీరో.

అతనొక బాక్సర్. మంచి ప్రతిభావంతుడు. అతనికి ఉజ్వల భవిష్యత్తు, అతని ప్రతిభకు తగ్గ గుర్తింపుతో అతనికి లభించేది! కాని, అతనిమానాన అతనిని బ్రతకనివ్వని అతని శత్రువర్గం మీదకు, అతను విరుచుకు పడటమే కథా వస్తువు.




'ది పైరేట్స్' అనే నవలలో హెరాల్డ్ రాబిన్స్ చిత్రించిన ఒక సంఘటన, చాలా ఏళ్ళ తరువాత ఒకచోట నిజంగానే అందరికీ ఆశ్చర్యం కలిగేట్టు జరిగింది.

'ది పైరేట్స్' నవలలో హీరో, బందీలను విడిపించే సాహసకృత్యం ఒకటి చేస్తాడు.

ఇజ్రాయిల్ కమాండోలు నిజంగానే ఎంటెబే విమాన దాడి జరిపి, అలాంటి సాహసమే చేశారు.

అయామ్ ఫ్లెమింగ్ సృష్టించిన జేమ్స్‌బాండ్ పాత్ర కమ్యూనిస్టు రష్యా దుష్కార్యాలను బయట పెట్టడం ప్రధాన సూత్రంగా సృష్టింపబడింది. జేమ్స్‌బాండ్ ఒక్కడుగాచేసే ఆ సాహస కృత్యాలు శత్రువులను చీల్చి చెండాడటంలో అతను చూపే నేర్పు. స్టంట్స్



మన వెర్రి పోకడలు!

-ఎం.డి. సౌజన్య

బాగానే వున్నా మొత్తానికి అవి హింసా ప్రవృత్తిని చిత్రిస్తూనే కనిపిస్తాయి. 'డాక్టర్ నో', 'జీరో జీరో సెవెన్' ఈ విషయాలను చిత్రించేవే.

మంచి పరిశోధనలు చేసి, విషయ సేకరణచేసి, ఒక నిర్దుష్ట పద్ధతిలో రచనలు చేసే రచయిత 'ఇర్ వింగ్



వ్యాలెస్'.

నైతికపతనం చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థలోని కుళ్ళును ఇర్వింగ్ వ్యాలెస్ ఎక్కువగా బయట పెట్టాడు. అతను వ్రాసిన "చాప్‌మన్స్ రిపోర్టు' అమెరికా సమాజంలోని కుళ్ళును ఘోరంగా బయట పెట్టింది.

'ఆర్-డాక్యుమెంట్' అనే నవలలో అమెరికా గూఢచారి సంస్థ ఎఫ్. బి. ఐ. చేస్తున్న నేరాలను, ఘోరాలను బట్టబయలు చేస్తుంది. ఈ నవల చదివితే అమెరికా ప్రభుత్వం పోషించే ఈ ఎఫ్. బి. ఐ. ఎంత భయంకరమైందో, తన కిష్టంలేని నాయకులను, తనవంతపాడని దేశాధినేతలను ఎలా అమానుషంగా మట్టుపెడుతుందో, ఆ కార్యకలాపాలు రెండో కంటికి తెలియకుండా ఎలా నడుపుతుందో ఇందులో చిత్రించాడు.

'ది మాన్' అనే నవలలో కూడా ఒక నీగ్రో నాయకు డెవరైనా కొంపతీసి ప్రభుత్వాధినేత- అంటే (దేశాధ్యక్షుడైతే) అతను ఆ దేశ ప్రెసిడెంట్‌గా క్షణకాలం కూడా వుండడు! ఎందుకంటే, తమ దేశస్థుడైనా- నీగ్రో నల్లవాడు గదా! అతను ప్రెసిడెంట్‌గా తగడు! తెల్లవారు దాన్ని సహించలేరు. అతన్ని సింహాసనం నుంచి దించేవరకు నిద్రపోరు. ఆ విషయమే ఈ నవలలో కథ.

పదహారవ అమెరికన్ ప్రెసిడెంట్ అబ్రహాం లింకన్‌ని చంపింది, నీగ్రోలను సపోర్టు చేస్తున్నాడని కెన్నెడీని చంపింది, అమెరికా గాంధీ బిరుదాంకితుడు మార్టిన్ లూథర్ కింగ్‌ను చంపింది అతను నీగ్రో అయివుండటం, తిరిగి నీగ్రోల కోసం నాయకత్వం వహించటం- లాంటి చరిత్ర, సత్యాలు మనం ఉదాహరణలుగా చెప్పవచ్చు.

ఇక మంచి సస్పెన్స్ థ్రిల్లర్స్ వ్రాసి ప్రఖ్యాతి పొందిన రచయితల్లో 'రాబర్ట్ లడ్‌లమ్' ఒకడు. అలాగే 'కెన్ ఫాయిలెట్' కూడా మంచి క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్స్ వ్రాసిన రచయితే. 'ఐ ఆఫ్ ది నీడిల్' అనే నవలలో, 'హెన్రీ ఫేబర్' అనే ఒక అసహాయశూరుడు, శత్రువుల రహస్యాలు తెలుసుకోవటంలో చూపే తెగువ, ఎదుర్కొనే ఆటంకాలు వాటిని అతను అధిగమించటం కథాంశం.

ఇప్పటికే ప్రసిద్ధులైన రచయితలందరినీ మించిపోయిన ప్రముఖ రచయిత షిడ్నీ షెల్డన్.


కథ, కథనం, పాత్ర, చిత్రణ, సెంటిమెంట్, మిస్టరీ, సస్పెన్స్, థ్రిల్, సెక్స్, క్రైమ్- అన్నీ వుండి, పాఠకుణ్ణి పట్టి చదివించే రచయిత.

ఇతని మొదటి నవల 'ది నేకెడ్‌ఫేస్'తో ఇతను మంచి రచయితగా పెద్దగా ప్రాచుర్యం పొందాడు. 'ది అదర్ సైడ్ ఆఫ్ విండో నైట్', 'ఎ స్ట్రేంజర్ ఇన్ ది విండ్ నైట్' 'బ్లడ్ లైన్' ఇతని ప్రఖ్యాత నవలలు! అన్ని నవలలు 'బెస్ట్ సెల్లర్స్' బాగా ఎక్కువగా అమ్ముడైన నవలలు, -మరో విశేషం.

కేవలం సెంటిమెంట్, లవ్, రొమాన్స్‌తో రచనలు చేసిన స్త్రీలలో డేనిస్ రాబిన్స్, బార్బరా కార్ట్‌లాండ్ వున్నా, జాక్వెలైన్ సుసాన్ అనే నవలా రచయిత్రి కాస్త శృంగారంపాలు ఎక్కువగా వుండేట్టు 'వ్యాలీ ఆఫ్ డాల్స్', 'లవ్ మెషీన్' అనే నవలలు వ్రాసింది.

అయితే ఇప్పటికీ 'నభూతో నభవిష్యతి' అనే విధంగా డిటెక్టివ్, క్రైమ్, సస్పెన్స్ నవలలు వ్రాసింది 'హాడ్లీ చేజ్'.

మొత్తంమీద మన రచయితలకు స్ఫూర్తినిచ్చే పాశ్చాత్య రచయితల రచనల్లో సాహిత్య విలువలు గాని, హితవు చేసే నీతి నియమాలు తక్కువనే చెప్పాలి.



లీల-అవలీల



క్లోక్ రూంలో సూట్ కేస్, యితర సరంజమా పడేసి రైలుస్టేషన్ నుంచి బయటపడేసరికి ఎనిమిదిన్నర అయింది.



శ్రీవిరించి

నగరమంతా విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. ఉండి ఉండి, ఆరి ఆరి, వేలుగుతున్న దీపాలు రాత్రికి మరింత శోభ తీసుకు వస్తున్నాయి. ప్రబంధాలలో చదివే నగర వర్ణనలు కళ్లకు యెదురుగా కనిపిస్తున్న ఈ వైభవం ముందు అవలీలగా పేలవం అయిపోతాయి.

అనుకున్న పని ఒక రోజు ముందుగానే ముగియడంతో మనసంతా ఉత్సాహంతో ఉరుకులు వేస్తోంది. ఈ ప్రయాణంలో పూర్తి చేసిన లావాదేవీల వల్ల కంపెనీకి ఎంత తక్కువగా చూచుకున్నా ఒక లక్ష రూపాయలు లాభం మిగులుతుంది. ఈ లక్షలో ఒక పదిహేనువేలు తన శ్రమకు ఫలితంగా ప్రత్యేక బోనస్‌గా తనఎకౌంట్ లోనే జమ అయిపోతుందని తెలిసినా, ఆ విషయం మనసుకు అంత ఆనందం కలిగించడం లేదు. కుటుంబ అవసరాలకు

తప్పనిసరి పై కర్చులకి యిలాంటి 'పది హేను వేలు' ఎన్ని పోగుచేస్తే సరిపోతుంది కనుక!

స్టేషన్ బయటకు నడ వ్యాన్లంటే బాక్సీ వాళ్ళు ... వాళ్ళు ... పడతారు ఏపని అవసరం వాళ్ళది!

చేతులు ఊపుకుంటూ 'రికామీ'గా శీల దగ్గరకు వెళ్ళడంలో ఒక రకమైన 'థ్రిల్' వుంది కాని అంతదూరం వెళ్ళేముందు, టెలిఫోన్ చేసి ఆమె ఫ్రీగా వున్నదో లేదో కనుక్కోవడం మంచిది

నాలుగు అడుగులు వెనక్కు వేసి స్టేషన్ వరండాలో వున్న పి సి ఓ దగ్గరకు నడిచాడు. అదృష్టవశాత్తు అక్కడ జనం 'కిటకిట'లాడడం లేదు ఉన్న ఒకళ్ళూ, యిద్దరూ కూడా ఎంతో సమయం తీసుకోకుండా 'బిజినెస్ లైక్'గానే ఉన్నందువల్ల, ముకుందానికి అయిదు నిమిషాలలోనే రిసీవర్ చేతికి వచ్చింది వేళ్ళు యాంత్రికంగా శీల నెంబరు డయల్ చేశాయి

అమ్మయ్య, కాల్ వెడుతోంది ఒకటి రెండు మూడు శీల యింకా లైన్ లోకి రాలేదు ఇంట్లో లేకుండా యెటయినా వెళ్ళిందా యేమిటి కొంపతీసి- నాలుగు అయిదు ఆరు ఏడు

ఏ 'బాత్ రూం'లోనో వుంటే 'రింగ్' వినిపించడం కష్టం

అయినా, యీ సమయంలో రింగ్ ఆగిపోయింది రిసీవర్ చేతుల్లోనికి తీసుకున్న శబ్దం స్పష్టంగా వినిపిస్తోంది

'హలో శీల హియర్ '

'హలో అండ్ గుడ్ ఈవెనింగ్ మ్యాడమ్-'

'ఓ ముకుందంజీ! ఎప్పుడు రాక?'


'ఇప్పుడే వస్తున్నాను నేరుగా నీ దగ్గరకే వస్తున్నాను ఇంట్లో వున్నావో లేదో కనుక్కుందామని '

'ఇంట్లో వుండకుండా యేమయిపోతాను? అంత అనుమానమా మదీని?'

'అనుమానం కాదు, డియర్ పోనీలే మరో పది నిమిషాలలో నీ ముందు వాలుతున్నాను నీకేమయినా బజారు నుంచి తీసుకు రావాలా, రేపు బ్రేక్ ఫాస్ట్ కోసరం?'

- 'ఏమీ అవసరం లేదు బ్రెడ్, బటర్, జాం అన్నీ వున్నాయి మీరు తక్షణం వచ్చెయ్యండి చాలు '

రిసీవర్ క్రెడిల్ చేసీ చేయబోతూ వుండగా మళ్ళీ 'హలో' అని వినిపించింది



మైక్ టైసన్ - డగ్లస్ మధ్య పోటీ ప్రపంచ ధనవంతులైన ఫస్ట్ - సెకండ్ మధ్య బాక్సింగ్ పోటీ.

క్రీడాకారులలో ఆదాయంలో కూడా ఫస్టే

ప్రపంచ క్రీడారంగములో అత్యధిక ఆదాయం పొందుచున్న క్రీడాకారుల జాబితా ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రకటించినది 'ఫర్ బెస్' పత్రిక సమాచారం ప్రకారం ఎక్కువ ఆదాయం లభించుచున్న వారిలో మొదటి మూడు స్థానములు 'బాక్సింగ్' యోధులకు దక్కినది

ప్రథమ స్థానం: ప్రపంచ హెవీ వెయిట్ బాక్సింగ్ మాజీ ఛాంపియన్ మైక్ టైసన్ సాధించాడు ఈఏటి అతని (వార్షిక) ఆదాయం 28 6 మిలియన్ డాలర్స్ అనగా 490 మిలియన్ల రూపాయలు

ద్వితీయ స్థానం: టైసన్ పై విజయం పొందిన బాక్సింగ్ వీరుడు జేమ్స్ బస్టర్ డగ్లస్‌కు దక్కినది అతని వార్షిక ఆదాయం 26 మిలియనులు అంటే 442 మిలియన్ల రూపాయలు

తృతీయ స్థానం: మరొక అగ్రగామి 'బాక్సర్' షుగర్ రే లియోనర్డ్ పొందాడు ఇతని సంవత్సర ఆదాయం 13 మిలియన్లు అంటే 220 మిలియనుల రూపాయలు

ఫర్ బెస్ మేగజైన్ ఆగస్టు 20 సంచికలో ప్రచురించిన వివరాల ప్రకారం ప్రపంచ అగ్రగామి ఆదాయం పొందుతున్న 30 మంది మొత్తం వార్షిక ఆదాయం 230 మిలియన్ డాలర్లు అంటే షుమారుగా 3930 మిలియన్ రూపాయలు ఇదంతా వారికి యిచ్చే జీతాలు, విజయాలకు పారితోషికం స్పాన్సర్‌షిప్ లావాదేవీలు, ప్రకటనల వలన వారికి లభించుచున్నది

అంతేగాక ఎక్కువ ఆదాయం పొందుచున్న క్రీడాకారులు అమెరికా వాసులు మరొక విశేషం అందరూ పురుషులే!

-ముకరమ్

ఆలస్యం చేయకుండా 'యేమిటి డియర్' అన్నాడు.

'మరిచేపోయాను-రేపు ఉదయం స్నానానికి షాంపూ లేదు. మీకు యిష్టం అయిన షాంపు తెచ్చుకోండి.ఇంకేం అక్కర్లేదు.'

'అలాగే డియర్'-హుషారుగా ఈల వేసుకుంటూ పి.సి.ఓ. నుంచి యివతల పడ్డాడు. రోడ్డుమీదకు వచ్చి రావడంతోటే, ఓ కాళీ టాక్సీ వచ్చి ముందు ఆగింది. క్షణం ఆలస్యం చేయకుండా అందులో దూకాడు.

టాక్సీ డ్రయివర్ మీటర్ 'స్టార్టింగ్ పాయింట్'కు తెచ్చాడు.. ముకుందం ముఖం వయిపు ప్రశ్నార్థకంగా చూచాడు.

'రాయపేట పోనీ-' లీల యింటి వరకూ ఎప్పుడూ టాక్సీలో వెళ్లడు ముకుందం. రాయపేట సర్కిల్‌లో దిగితే, ఆ రోడ్ మొదట్లోనే వున్న ఫ్యాన్సీదుకాణంలో షాంపూ బాటిల్స్ కొనుక్కొని అయిదు నిమిషాలు కాలినడక సాగిస్తే లీల వుండే 'ఫ్లాట్స్' వచ్చేస్తాయి. చుట్టు ప్రక్కల వాళ్ల గమనం తన మీద పడకుండా మెలగాలంటే యిదే ఉత్తమమయిన మార్గం.

టాక్సీలో వెడుతూవుండగా, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర, మరో టాక్సీలో వున్న 'అసామీ' ముఖం కొట్టవచ్చినట్లు కనిపించింది. కళ్లువిప్పుకుని, ముఖమంతా కళ్లుచేసుకుని, ఆ అయిదారు క్షణాలు ఆ ముఖం వంకే తదేకంగా చూచాడు.

బాగా లేత ముఖం. ఇరవై సంవత్సరాల కంటే ఎక్కువ వుండదు వయసు.

అద్దం తనను తాను అద్దంలో చూచుకున్నట్లే వుంది.

ఇరవయి యేళ్ల కిందట తన 'ఫొటో'తో చూస్తే, ఆ ఫొటోలో వున్న మనిషే ఈ టాక్సీలో పోతున్న కుర్రాడు అంటారు ఎవరైనా, అవలీలగా. ఆ కుర్రవాడు యిటు వయిపు చూడడం లేదు. ట్రాఫిక్ సిగ్నల్స్ వంక చూస్తున్నాడు.

ముఖంలో యెటువంటి ఆదుర్దా, తొందరపాటు లేవు. సమస్యలతో నలిగిపోతున్నట్లు, పరిష్కారం దొరకక సతమతం అవుతున్నట్లు ఆ ముఖంలో ముడతలు లేవు.

లేతగా ఎన్నల్లా, నవనీతం లాంటి ముఖం.

'పులిసాయ మోహన రూపాయ-

'మిర్' వ్యోమకేంద్రం ప్రయోగాలు

మిర్ అంతరిక్ష కేంద్ర సార్వత్రిక వేదికకు క్రిష్టల్ మాడ్యూల్‌ను అనుసంధానించే కృషిని గెన్నడీ మనకోవ్, గెన్నడీ స్రైకలోవ్‌లు కొనసాగిస్తున్నారు. ఈ వ్యోమగాములిద్దరూ 'మిర్' కేంద్ర నియంత్రణ, నిర్వహణలలో క్రిష్టల్ మాడ్యూల్ యంత్రాలను వినియోగిస్తారు. వ్యోమ వికిరణ [illegible] ధర్మాల [illegible] ప్రమాణాలను కొలిచే ప్రయోగాలను వీరిద్దరూ నిర్వహిస్తున్నారు. వివిధ నిర్మాణ పదార్థాల ధర్మాలపై అనియంత్రిత వ్యోమతల ప్రభావాన్ని అంచనా గట్టే ప్రయోగాలను కూడా వారు చేపట్టారు. మనకోవ్, స్రైకలోవ్‌లు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నారని వైద్య పరీక్షలు తెలిపాయి.

లీల - అవలీల

అన్నట్లు మగవాళ్లకే ఆకర్షకంగా కనిపించే యువకుడి ముఖం.

ముకుందం ఆశ్చర్యంలో నుంచి తేరుకోకుండానే, ఆ టాక్సీ ముందుకు దూసుకు పోయింది. కుడి వయిపు తిరిగింది. తన టాక్సీ సూటిగా వెళ్లాలి. అందుచేత ఒకవేళ వెంబడిద్దామనుకున్నా కుదరదు.

ఇరవయి యేళ్ల కిందట 'ముకుందం' మరో టాక్సీలో ముందుకు దూసుకుపోయినాడు.

ఎవడు వాడు ? ముకుందానికి అంత రాంతరాల్లో అనిపించింది. తనకు కొడుకు వుంటే తప్పకుండా వాడు యిలాగే వుంటాడు. ఆ టాక్సీలో యింతకు ముందు వెళ్లినవాడు తనకు కొడుకేనా?

ఆలస్యంగా పెళ్లి చేసుకోబట్టి గాని, లేకపోతే తనకు అంత కొడుకు వుండడంలో యేమీ ఆశ్చర్యం లేదు.

ఉద్యోగాన్ని గురించి, కుటుంబంలో అందరికీ కావలసిన డబ్బు, దస్కం సంపాదించడంలో నిర్విరామంగా కృషిచేయడం వల్ల- పదేళ్ల కిందటి వరకూ పెళ్లిచేసుకునే తీరుబడి లేకుండా పోయింది.

చదువు అయిపోయి, మొదటి ఉద్యోగంలో చేరిన సంవత్సరమే పెళ్లిచేసుకున్నట్లయితే, యిప్పటికి అంత వయసు కొడుకో, కూతురో వుండడంలో యేమీ అసందర్భంలేదు. అతిసహజం!

అంతేకాదు, మనమళ్లు-మనమరాళ్లు వున్నా ఆశ్చర్యం లేదు. తన వయసు వాళ్లే 'కొలీగ్స్' చాలమంది యిప్పటికే 'తాతలు'గా తయారయారు, అతిమర్యాదగా, మామూలుగా.

[illegible]సం లీలతో పరిచయం అయిన సంవత్సరంలోనే ఆమెను పెళ్లి చేసుకున్నట్లయితే...యీ వయసువాడు వుండేవాడు ఇప్పుడు. లీలతో పరిచయం అయితే పెరిగింది గాని అది పరిణయంగా పరిణామం చెందలేదు. చెందలేదంటే అందుకు కారణం లీల నాన్న. 'ముకుందాన్ని గనుక చేసుకున్నావంటే నేను ఉరిపోసుకు చస్తాను', అన్నాడు కూతురుతో.

'మీకూ, నాన్నకూ వైరం ఈ జన్మకు సంబంధించినది కాదు. పోనీ లెండి. ప్రస్తుతానికి యిలాగే వుండిపోదాం' అంది లీల. ఎంతగా బతిమిలాడినా ఒప్పించటానికి ప్రయత్నం చేసినా.

లీల తండ్రిని ముకుందం యింప్రెస్ చేయలేకపోయాడు. ఫలితం... లీల 'వృద్ధ కన్య'గానే వుండిపోయింది. ముకుందం మటుకు ఆలస్యంగా పెళ్లి చేసుకోగలిగాడు. లీల తండ్రి పోయినప్పుడు ముకుందం, 'నీ జీవితం అంతా నాశనం చేశాడు, ముసిలాడు...' అన్నాడు.

'అలా ఒక్క నాటికే అనుకోను. మా నాన్న యెందుకలా చేశారని ప్రశ్నగూడా వేసుకోను. నా జీవితానికి యేం తక్కువ?' అంది లీల అతిధీమాగా.

అవును! స్వంత యిల్లు. నెలకు రెండు వేలు పైన వచ్చే జీతం. పిలిచినప్పుడు, పిలవనప్పుడు కూడా పలికే ప్రియుడు!

వివాహం చేసుకోలేకపోవడం, పిల్లల్ని కనలేకపోవడం తప్ప మరేం లోపం లేదు. అవి లోపాలని లీల అనుకోవడంలేదు.

లీల తండ్రి ప్రసక్తి వచ్చిందంటే చాలు, ముక్కుమీదే వుంటుంది కోపం ముకుందానికి. అయినా లీలను నొప్పించడం యిష్టంలేక అణచివేసుకుంటాడు. ఇంతకూ ఆమె తండ్రి అభ్యంతరం పెట్టకపోయినట్లయితే తనకు - లీలకు పుట్టిన కొడుకు యిప్పుడు టాక్సీలో ముందుకు పరుగుతీసు

కుంటూ పోయినవాడే అయేవాడు! అచ్చం తన పోలిక. అనుమానం కలిగేట్లు, అవ నమ్మకంగా, అబద్ధం అనిపించేట్లు- గడిచిపోయింది ఆ క్షణం... నాలుగయిదు క్షణాలూను.

ఇప్పుడు ఎక్కడని వెదకడం? అయినా ఎందుకు వెదకాలి? - లీల తండ్రి వల్ల నిజం అవవలసిన ఆ కాస్త సంఘటన అబద్ధపు లోతులలో కూరుకు పోయింది.

లీల పితృవాక్య పరిపాలన వల్ల దక్కకుండాపోయింది, ఆ పుత్రోత్సాహం - టాక్సీ ఆగిపోయింది. ముకుందం దిగాడు. చిల్లకోసరం ఎదురుచూడకుండా హుందాగా నడుచుకుంటూ ఫాన్సీ సెంటర్‌లోనికి నడిచాడు. కావలసిన షాంపు సీసా కొన్నాడు. లీల మెచ్చుకునే షాంపు కూడా కొన్నాడు. సర్, కొత్తరకం 'జాం' వచ్చింది. దీన్లో 'బి' విటమిన్ పుష్కలంగా వున్నదట. బ్రెడ్‌కు కొత్త రుచి కూడా వస్తుంది. ఇమ్మంటారా?' అనడిగాడు షాపు కుర్రాడు.

అతన్ని కాదనడం యిష్టంలేక 'సరే' అన్నాడు. దూరాన అయిన అమ్మకందార్లను తానుకాకపోతే యింకెవరు ప్రోత్సహిస్తారు?

అతడు మూడు సీసాలు ఒక పాకెట్‌గా తయారుచేసి ముకుందానికి అందించాడు. దాన్ని అలవోకగా అందుకుని ముకుందం రోడ్డు మీదకు వచ్చేసి లీల వుండే ఫ్లాట్స్‌వయపు నడక సాగించాడు.

డోర్ బెల్ నొక్కాడు.

అయిదు నిమిషాలు అయితేగాని తలుపు తెరుచుకోలేదు. లీల తడి తల టర్కీటవల్‌తో తుడుచుకుంటూంది. ఆమెవంటి మీద నుంచి మత్తెక్కించే సువాసనలు సునాయాసంగా ప్రయాణం చేస్తూ అతన్ని తాకుతున్నాయి.

'దబ్బునే వచ్చేశారే. మీ ఫోన్ వచ్చాక స్నానం చేయడం మొదలెట్టాము'-

ముకుందం చేతిలోని ప్యాకెట్ ఆమెకు అందించాడు. ఆమె దాన్ని టేబుల్‌మీద పెట్టేసి మాటల్లోకి దిగింది.

'ప్రయాణంలో బాగా అలిసిపోయాను' అన్నాడు ముకుందం.

'నడచివచ్చారు గదూ?' అంది లీల వెక్కిరింతగా.

'నెలకు యిరవయి రోజులు ప్రయాణాలు వుంటే, అప్పుడు నీకూ తెలిసి వస్తుంది, వీటిలో వున్న యిబ్బంది యేమిటో-'

'పోనీలెండి. కష్టపడిపోయారని నేనూ వొప్పుకుంటాను. రండి. భోజనం చేద్దాం-'

హాయిగా భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నాడు ముకుందం.

అతనికి యేం కావాలో లీలకు బాగా తెలుసు. అతని అవసరాలు కనిపెట్టటం ద్వారా, తన మనసుకు ఊరట తెచ్చుకోవడంలో ఆమెకు నైపుణ్యం యేర్పడింది - యిన్ని సంవత్సరాల అనుభవం తరువాత.

తెల్లవారాక, బెడ్ కాఫీ తీసుకుంటూ అన్నాడు ముకుందం, 'యిక యింటికి వెడతాను. పెందలాడే ఆఫీసుకు వెళ్లాలి; ఈరోజు'

'అలాగే స్నానంచేసి బ్రేక్‌ఫాస్ట్ తీసుకుని వెదుదురుగాని-'

అప్పటికే ఆమె స్నానంచేసి మంచులో తడిసిన మల్లెపువ్వులా తయారయివుంది.

ముకుందం ఆమెవంక ఆప్యాయంగా ఆత్మీయంగా చూచాడు.

'పదండి' అంది ఆమె.

బాత్‌రూంలో కాలకృత్యాలు ముగించుకుని వచ్చేసరికి, ఆమె డైనింగ్ టేబుల్ సిద్ధం చేసింది.

ఆమె దగ్గర సెలవు తీసుకుని టాక్సీలో కూర్చుంటూ, 'ముందు సెంట్రల్‌కు పోనీ, అక్కడ రెండు నిమిషాల పని. ఆ తర్వాత పూనమల్లి హైరోడ్' అన్నాడు. క్లాక్‌రూంలో పడవేసిన సరంజామా తీసుకుని యింటికి చేరుకునేసరికి ఎనిమిదిన్నర అయింది.

డోర్ బెల్ నొక్కవలసిన అవసరం లేకుండా యింటి తలుపులు తెరిచే వున్నాయి. డ్రాయింగ్ రూంలోనే 'సరోజ' కూర్చుని వుంది. 'వచ్చారా' అంటూ లేచింది. అతన్ని చూడగలిగిన ఆనందం ముఖం అంతటా పులుముకుని.

'రైలు ఆలస్యంలేదని చెప్పారు. స్టేషన్‌కు ఫోన్‌చేస్తే. ఇంకా రాలేదేమా అని చూస్తున్నాను -' అంది ఆమె, తనతో పాటు లోపలకు వస్తూ. ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. ఆదుర్దా అంతా వ్యక్తంచేస్తూ సరోజ అతనిలో యిమిడిపోయి ముఖాన్ని ఎదురు రొమ్ముకు అనించి ముద్దుల్తో నింపేస్తోంది. ఆమె రాసుకున్న 'లిప్‌స్టిక్' అతని చొక్కాను పాడుచేస్తున్న విషయం కూడా గమనించకుండా. 'నిన్న సాయంత్రం మీ ఆఫీసు నుంచి టెలిఫోన్లో చెప్పారు - మీరు వచ్చేస్తున్నారన్న సంగతి. రాత్రంతా ఎక్కడున్నారు?' అనడిగింది. ఏం చెప్పాలో అర్థంకాక, తెలీక, బిక్కముఖం వేసినట్లు కనబడకుండా గంభీర్యం పులుముకు నించున్నాడు ముకుందం.

అయినా అతను జవాబు చెప్పవలసిన అవసరం లేదు - యేమంటే ఆ జవాబు కోసరం ఎదురుచూడకుండానే సరోజ గబగబ మాట్లాడేస్తోంది.

'రైలుకు యేం ప్రమాదం జరగగూడదని, మీ ప్రయాణం కులాసాగా జరగాలని, మీరు క్షేమంగా లాభంగా యింటికి రావాలనీ - రాత్రంతా నా మనసుకు వచ్చిన దేవుళ్లందరికీ మొక్కుకున్నాను. నా శ్రమ ఫలించింది. మీరు రానే వచ్చారు... రండి...ముందు కాఫీ తీసుకుందురుగాని -' అని అతన్ని డైనింగ్ హాల్ వయిపు నెట్టుకుంటూ వెళ్లింది సరోజ. o

నేను సెలవివ్వవేడని యిలా ఆఫీసులోనే పెళ్ళి జరుపుకోటం ఏం బావేదోయ్ సుబ్రావ్...!



ఈవారంలో మీయోగం

14-9-1990 శుక్రవారం మొదలు 20-9-1990 గురువారం వరకు

మేషం: : పత్రికా రంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. పాత్రికేయులకు మేలున్నది. తెల్లని వస్తు విక్రేతలకు మేలున్నది. రాజకీయ రంగానుకూలత. ఆదాయ వృద్ధి. అభ్రకపు వ్యాపారం, కలప వర్తకులకు యోగదాయకం. స్త్రీలకు: ధనవసతి, వృత్తి పెంపు గల వారం.

వృషభం: 'గురుని' అనుగ్రహానికి ఇంకా వేచి ఉండాలి. చేసిన ప్రయత్నాలు సానుకూలం కావాలన్నా, రావలసిన డబ్బు అందాలన్నా, ఇంకా కొంత కాలం వేచియుండాలి. గ్రహించాలి. స్త్రీలకు: ముందువెనుకలాలోచించి కార్యరంగాన దిగాలి. అధికారుల ఆగ్రహానికి గురికాకుండా మెలగాలి.

మిథునం: పదిమందిలో ప్రతిష్ట యున్నది. కళారంగానుకూలత గలదు. 'జాయింట్' వ్యాపారం లాభప్రదంగా జరుగనున్నది. గృహనిర్మాణ సంకల్పం నెరవేరనున్నది. సభా మర్యాదయున్నది. గురు గ్రహానుకూలత వలన అధికార్జన యున్నది. స్త్రీలకు : అభిమానులున్నారు. యోగప్రదవారమే.

కర్కాటకం: నూతన మిత్ర సమాగమం. రాబడియందు వృద్ధి. బంధుమిత్ర సమాగమం. రచయితలకు, పంపిణీదారులకు, దర్శక నిర్మాతలకు, నిర్మాతలకు స్థలమార్పు వలన చక్కని అవకాశాలు లభించనున్నాయి. విద్యావేత్తల, రాజకీయ వాదుల సహాయమున్నది. అదీ యోగదాయకానికి భావం. స్త్రీలకు : ఆదాయవృద్ధి.

సింహం: దూరప్రయాణ సూచనయున్నది. అధికోష్ణత వలన అలసట ఏర్పడవచ్చు. కొందరకు ఆరోగ్యం సడలిపోవచ్చు. జాయింటు వ్యాపారం లాభప్రదంగా సాగిపోవచ్చు. అవకాశాలు ఒకటి రెండు విధాల మేలుగా దావునకు రానున్నాయి. స్త్రీలకు: కార్యసిద్ధి, ఉత్తముల పరిచయం, రాజకీయ రంగానుకూలం.

కన్య: వృత్తి, ఉద్యోగాల పెంపుకు గ్రహచారం అనుకూలం. ఇంకా చాలామందికి ఈ 'రాశి' వారికి ఆరోగ్యరీత్యా పెంపు చేకూరలేదు. అంతేనా? అధిక ఖర్చులు నెత్తిన పడ్డాయి. ఎగుడు దిగుడు వ్యవహారాలు ఉంటాయి. బంధువుల రాక, ఉత్తరాల మూలంగా పలు విషయాలు గ్రహించటం జరుగుతుంది. స్త్రీలకు : అప్రయత్న ధనలబ్ధి. వృత్తియందు అనుకూలత. గ్రహించాలి.

తుల: కార్యాచరణమందు వెనుకుముందులాడరాదు. పాత్రికేయులకు, పంపిణీదారులకు, పత్రికాధిపతులకు పత్రికా రంగాన ముఖ్య వ్యవహారాల యందు సతమతమయ్యేవారికి, రచయితలకు అనుకూలమే. 'శని' అనుగ్రహ విశేషత కారణం. స్త్రీలకు ధనలోపం లేదు. యత్న కార్యలోపం రాదు

వృశ్చికం: సమీపంలో ఏదో మేలు చేకూరనున్నది. వృత్తియందు ఒడిదుడుకులు ఉండవచ్చు. కార్యసాధనయందు ముందు వెనుక లాడవచ్చు. పెద్ద వ్యవహారంలో తలదూర్చారు. దూర ప్రాంతం చేరుకున్నారు. ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మేలు. స్త్రీలకు : తమకో, సంతానానికో చేసిన ఉద్యోగ యత్నాలు సానుకూలం కాగలవు. ఆదాయమున్నది.

ధనుస్సు: సభా మర్యాద యున్నది. వృత్తియందు వికాసమున్నది. మాటకు విలువ చేకూరనున్నది. రాజకీయ రంగాన ప్రసిద్ధి యున్నది. ఆదాయమందు పెంపు చేకూరుట నిశ్చయం. రాజకీయ నాయకుల పరిచయం, మీ కార్య నిర్మాణతకు దోహదం చేయనున్నది. స్త్రీలకు : స్థల మార్పు, ఆదాయం.

మకరం: ఇప్పట్లో ఏమంత మేలు చేకూరకపోయినా, క్రమంగా మీకు కార్యానుకూలత గలదు. మీ రాజకీయ రంగాన ఏదో మేలైన మార్పు రానున్నది. వ్యవహార రంగాన ప్రసిద్ధి యున్నది. పంపిణీదారులకు సదవకాశాలు, పాత్రికేయులకు మేలు. స్త్రీలకు : అధిక ఖర్చులకు సూచన యున్నది. జాగ్రత్త.

కుంభం: వారమంతా శ్రేయస్కరమే! యోగదాయకమే! చేసిన ప్రతియత్నం సానుకూలమే. బంధుమిత్ర సహాయం, యత్నకార్యసిద్ధి. శ్రమజీవులకు కొంతలో కొంత మేలు. సభామర్యాద యున్నది. సజ్జన సాంగత్యమున్నది. మరేం కావాలి? స్త్రీలకు : వారమంతా మేలనరాదు. వృత్తియందు జాగరూకత అవసరం.

మీనం: బహువిధాల గ్రహానుకూలత గలదు. 'గురుని' ఆశీస్సులున్నాయి. సభా మర్యాద యున్నది. రాజకీయవాదులకు మేలున్నది. స్థిరచరాస్తుల రీత్యా అనుకూలత యున్నది. ప్రయాణం సాధ్యమైనంతలో ఆపుకొనటం శ్రేయస్కరం. స్త్రీలకు: వెనుక ముందులాడటం ముగుస్తుంది. ముందడుగు వేస్తారు. ప్రసిద్ధులను కలుసుకొంటారు. తద్వారా ఏదో మేలున్నది.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి



గాయపడ్డ టైసన్


ప్రపంచ హెవీ వెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ (మాజీ) మైక్‌టైసన్ తీవ్రంగా గాయపడ్డాడట ప్రాక్టీస్ చేస్తుండగా ఈ సంఘటన జరిగింది గ్రెగ్‌పేజ్ కొట్టిన దెబ్బకు టైసన్ కుడి కన్ను పై భాగం పచ్చడయి పోయింది 48 కుట్లు పడటమే కాకుండా కనురెప్పకి, పై ఎముకకి కూడా గాయాలయ్యాయి.

ఈ గాయం కారణంగా అలెక్స్ స్టివార్ట్‌తో బాక్సింగ్ పోటీ వాయిదాపడింది.

హాస్య నవల ప్రారంభం!

పట్టువదలని పతివ్రతలు!

శివల జగన్నాథరావు



“వంకాయలవారి వీధి ఎక్కడబాబూ?” అడిగాడు సౌభాగ్యరావు, ఆటో అతన్ని.

“అదేమోసార్! వంకాయలూ, దొండకాయలూ నాకేటి తెలుస్తయ్? మీరు ఎడ్రాసు చెబితే మేం అక్కడికి తీసుకుపోతాం! అంతే మా పని!” అన్నాడు, విసుగ్గా.

ఆటో అతను దాదాపుగా ముప్పావు గంటయ్యా ఆ ప్రాంతం అంతా ఆటో తిప్పుతున్నాడు.

సౌభాగ్యరావుకి కావలసిన ఇల్లు దొరకలేదు.

అతను తను చేరాల్సిన ఇంటి చిరునామా ఒక కాయితంమీద రాసుకున్నాడు. ఆ కాయితం జేబులోపెట్టుకునే వూరికి బయలుదేరానని అనుకున్నాడు. కాని, పెట్టుకుంటే ఏది? జేబులో లేదా కాయితం!! అంటే ఇంట్లోనే మరిచిపోయేడన్నమాట!!

రైలు దిగీ, ఆటో ఎక్కేక, ఎడ్రసు కోసం జేబులు వెతికితే, అప్పుడు తెల్సింది!

బాబాయి వాళ్ళూ ఈ వూరిలో, మళ్ళా మరో ఇంటికి మారిపోయేమని వుత్తరంలో రాశారు సౌభాగ్యరావుకి.

ఈ సరికి వాళ్ళు నూరిళ్ళయినా మారి వుంటారు!

‘శతగృహోత్సవం’చేస్కోవాలన్నమాట!

పిన్ని వాగ్దాటి అలాంటిది!

ఆవిడ మనసెంత మంచిదో, నోరంత చెడ్డది!

ఎవరిని, ఎప్పుడు, ఏ మాట అనేస్తుందో ఆవిడకే తెలియదు!

బాబాయీ, అతని కొడుకు మురారీ హడలి ఛస్తూంటారు!

“నందివర్ధనం” అంటే చాలామందికి ఆ వూరిలో తెలుసు! “ఆవిడా! అయ్య బాబోయ్! అదేం మనిషండీ బాబు!”

“ఆవిడంటే మాకు భయమండీ! నోటికి బొత్తిగా అనకట్ట లేదండీ!”

ఇలా “కావల్సినంత పేరు” సంపాదించేసుకుంది నందివర్ధనం పిన్ని.

“ఎంతసేపుసార్?” అన్నాడు ఆటో అతను.

“కొంచెం ఆవు! అదిగో అతన్నడుగుతాను....”

సౌభాగ్యరావు ఆ రోడ్డెంట వెళ్ళే అతన్ని పిలిచాడు.

“సార్! వంకాయలవారి వీధి ఎక్కడండీ?”

అతనెగాదిగా చూసి, “ఈ ప్రాంతం మొత్తంమ్మీద వంకాయలవారి వీధే లేదండీ!’ అని చెప్పి వెళ్ళిపోయాడు.

బుర్రగోక్కున్నాడు సౌభాగ్యరావు.

అసలా వీధేనా బాబాయి రాసిన వీధి?

కాదేమో? ఏమో! ప్చ్! వుంటే దొరకదా? ఇంత తిరిగి ఛస్తున్నాడుగదా? ఎన్నిచోట్ల తిరిగాడో?

ఏదో కాయగూరలవారి వీధనే జ్ఞాపకం సుమా!! ఏకూర?

మరొకాయన్ని ఆపి, “బెండకాయలవారి వీధెక్కడ, సార్?” అడిగాడు

“ఆ పేరుగల వీధి లేదండీ!”

“పోనీ బీరకాయలవారి వీధి?”

“అదీలేదండి ”

“పోనీ దొండ?...అనప?...గుమ్మడి?. దోస? ..చిక్కుడుకాయ?.....!”

ఆ వ్యక్తి సౌభాగ్యరావుని పిచ్చాణ్ణి చూసినట్టు చూశాడు.

గబగబా, ఎవరో వెంటబడ్డున్నట్టే వెళ్ళిపోయాడు.

ఆటో అతను చిరచిరలాడిపోతున్నాడు

“ఆటో ఛార్జీ పెరిగిపోతున్నాదిసార్!” చెప్పాడు.

“ఎంతయితే అంతా ఇవ్వనా?నువ్వూరుకుంటావా? ఏం చేస్తాను? ఎడ్రసు కాయితం పారేస్కున్న తప్పుకి ఈ శిక్ష అనుభవించాలి!”

ఎండ మండిపడుతోంది!

సౌభాగ్యరావుకి అప్పుడు తట్టింది ఆలోచన.

పెళ్లి వారిల్లే బాబాయివాళ్ళది!

పందిరివేసిన పెళ్లి వారిల్లు ఈ వార్డు

దొంగతనాల్లో దిట్ట



ఎంత డబ్బున్నా చిన్నప్పటి నుంచి అదే కోవకు చెందుతుందట లిప్టన్ దొర ధర్మపత్ని ఆగర్భ శ్రీమంతురాలైన యీమెకు చేతివాటం ఎక్కువట స్నేహితులు, పరిచయస్థుల యిళ్ళలో చిల్లర దొంగతనాలు చేస్తుంటుంది ఒకసారి పట్టుబడి నేరం రుజువైందట కాని ఆడపిల్ల అని వార్నింగిచ్చి వదిలేశారట జడ్జిగారు మరి ఆ అలవాటు యికనైనా మానుకుంటుందో? లేదో? ఇంతకీ ఫోటోలో వున్నది స్వయానా భర్తగారే! ఈయన్ని మాత్రం దొంగతనం చెయ్యలేదటలెండి!

లోనే తప్పకుండా వుండాలి!

ఈ వార్డు గురించే వుత్తరంలో రాసినట్టు తనకి బాగా జ్ఞాపకం వుందనుకున్నాడు సౌభాగ్యరావు

"ఈశ్వరుడిగుడి" అన్నాడు బాబాయి! "ఆరంతస్థుల ఆఫీసు ఒకటి అక్కడె వుంది" అని రాశాడు!

ఇంకా కొన్ని ఆనవాళ్ళు బట్టి ఈ ప్రాంతమే అది!

ఈసారి ధైర్యంగా సౌభాగ్యరావు, "పెళ్లిపందిరి ఇల్లు! నందివర్ధనంగారిల్లు" అని చెప్పాడు ఆటో అతనికి

ఇద్దరు ముగ్గురికా వివరాలు చెప్పి అడిగాడు

ఎట్టకేలకు దొరికింది ఇల్లు! "జులుబు" బాగానే వొదిలిందాటోకి అతనికి "సౌభాగ్యం వొచ్చిడ్రోయ్!"

పిన్ని పిలికేక "కృష్ణకర్ణామృతం"లాగా చెవుల్లో పడింది సౌభాగ్యరావుకి

"ఏవిరా, సౌభాగ్యం? మీ అమ్మా, నాన్నా నిన్నననగా ఒస్తైమూ, నువ్వేవో ఇవాళ ఒస్తావ్? వెధవ ఒడాయి!" అంది పిన్ని నవ్వుతూ

"వాళ్లో వూర్లోనీ, నెనో వూర్లోనీ వున్నాం పిన్నీ! నాన్న రిటయిరయిపోయేడు గనక, వేగిరం వచ్చేసేడు! నాకెలా అవుతుంది? ఏడాదేగదా అయిందా వూర్లో నేనుద్యోగం కెళ్ళి?" అన్నాడు సౌభాగ్యరావు

"నాన్నా, అమ్మా బజారుకెళ్ళేరు! పద లోపలికి! అమ్మాయ్! స్వరూపా! ఈ అబ్బాయికేం కావాలో చూడు తల్లీ!"

పట్టువదలని పతివ్రతలు

అరుస్తూ పిన్ని లోపలికెళ్ళిపోయింది

స్వరూపెపెరు చెప్మా?! పిన్నికడ పిల్ల లేదె!! ఎక్కడెగిదా? ఆశ్చర్యపోతూ సౌభాగ్యరావు బ్యాగు మోసుకొని ముందు గదిలోకెళ్ళాడు చుట్టాలు నలుగుర్ని పలకరించాడు

"హల్లో సౌభాగ్యం! బావున్నావా?" ఇద్దరు బంధువులబ్బాయిలు ఆప్యాయంగా పలకరించి "ఇప్పుడె వస్తాం వుండు!" అని వీధిలో కెళ్ళిపోయారు

ఆరేళ్ళపాప వచ్చి దానిచేతిలో చాక్లెట్ ముద్ద సగం సౌభాగ్యరావు ప్యాంటుకి తుడిచేసి నవ్వింది

అతను "హేయ్! హెయ్!" అని ప్యాంటు పాడయిందని చాలా చిరాకుపడిపోయాడు పాప పారిపోయింది

పెళ్ళికొడుకు, పెళ్ళికూతురి గురించి మాట్లాడుకుంటున్నారు ఆ గదిలో కూచున్నవాళ్ళు

"పెళ్ళికొడుకు ఏవిట్రా బొత్తిగా ములక్కాడలా వున్నాడు? పెళ్ళికూతురేమో గుమ్మడికాయల్లే వుంది చూసేరా?"

"అయ్యోరాత! మ్యాచింగు బావుండదండీ అలా వుంటెను!"

"ఒక్కరన్‌కే అవుటైపోతాడేమో పాపం! అలావుంటే " అన్నాడు ఒక అబ్బాయి నవ్వి

సౌభాగ్యరావుకి నవ్వొచ్చింది

పెళ్ళికొడుకు చంద్రం, ఆ వెనక గదిలోంచి కళ్ళు పెద్దవిచేసి, ముఖం దుంపలా పెట్టుకుని ఆ మాటలు వింటున్నట్టు సౌభాగ్యరా

"ఏవిరి అల్శ్యంగా ఒచ్చేవా! చూ ఎవా! ఎలా వేల్తున్నారో నా గురించి, పెళ్ళికూతురి గురించీ?" అన్నాడు ఏడుపు మొఖం పెట్టి చంద్రం

"మా అమ్మనవాలనేట! నాకొద్దంటే గుమ్మడికాయని కుదిర్చింది!"

అంతలో "మీరేనా సౌభాగ్యంగారు! నందివర్ధనంగారు నన్ను పంపించేరు! రండి బాత్‌రూముకి " అంది ఒ అమ్మాయి వచ్చి

చంద్రం ఆ అమ్మాయిని చూపించి "స్వరూప ఈవిడ పేరు! అమ్మకి బాగా చేరికయింది! మా పక్కింటమ్మాయి! పెళ్ళికూతురికి స్నేహితురాలుకూడాను!" అన్నాడు సౌభాగ్యరావుతో

అతనెంతో ఆశ్చర్యపోయాడు

పిన్ని వాగ్ధాటికి అనేకమంది బెదిరి దూరం అవుతారుగదా? అలాంటది అమ్మాయి పిన్నికెలా చేరికయింది చెప్మా!?

పిన్నికి ఈ పిల్లకి ఎలా కుదిరిందో? బాబాయిని అడిగాడు

"ఏంటి బాబాయ్! ఈ విపరీతమూ? పిన్ని వాగ్ధాటికి మీ పక్కింటి స్వరూపా వాళ్ళు చలించలేదా? పైగా అయినయిపోయేరుట!"

"దాని భోళాతనాన్ని వాళ్ళొక్కరే బోధపర్చుకున్నట్టున్నార్రా! అందుకే కాచోలు స్వరూపావాళ్ళు పాదరు ఏమీ అన్యధా భావించరు! ఇంకో సంగతి "

"ఏవిటి?"

"స్వరూప కూడా మీ పిన్నిలాంటి వాగుడుకాయే! స్వరూపకి తల్లిలేదు! పదేళ్ళ క్రితం చనిపోయిందిట! స్వరూప మీ పిన్నికి దగ్గరవడానికదికూడా కారణం కావచ్చు!"

స్నానంకెళ్ళనప్పుడు సౌభాగ్యరావుకి విసుగు చిరాకూ కలిగించిన సంఘటనే జరిగింది

బాత్రూమ్‌లో రెండు బాల్చీలతో నీళ్ళున్నాయని ఎంతో సంతోషించి, తలుపు లోపల గడియెస్కుని, నీళ్ళుపోసుకుంటుంటే-

తలుపుమీద దబదబా బాదేదెవరో!

"ఎవరు?" అన్నాడు సౌభాగ్యరావు వులిక్కిపడి

"లోపలెవరు? ఆ నీళ్ళు నావి!"

స్త్రీ కంఠం విని, అతను తడబడిపో

యాడు.

వాళ్ళంతా సబ్బు సబ్బు!

ఆవిడ అరుస్తోంది! బొత్తిగా సిగ్గూ బిడియం లాంటి స్త్రీ లక్షణాలు లేవల్లే వుందావిడకి!

"నా నీళ్ళు మీరు పోసేస్కుంటున్నారా? ఛీఛీ! ఏం పని? అడ నీళ్ళోసుకుందికి సిగ్గుండాలి! రామరామ!"

అతనికి ఆ మాటలతో దిక్కుచచ్చినట్టయింది.

కోపం, పౌరుషం వచ్చేయి.

"నీళ్లలో ఆడా, మగా అని రాసివుంటాయేమిటండీ? నాకేం తెల్సు యివి మీరు పెట్టుకున్నారని?"

"అడగాలి!"

స్వరూప నవ్వుతోంది దూరంగా.

"వుండండలా?" అని రెండు చెంబుల నీళ్లు తెచ్చి అతని తలమీంచి అవి పోసేసింది.

"అమ్మయ్య! ఫర్వాలా యింక మళ్ళా మీరు శుద్ధి అయిపోయేరు! రండి రండి!"

"అంటే?" సౌభాగ్యరావు అయోమయంగా చూశాడు.

"అవి మణ్ణీళ్లట! ఆవిడగారు మడి మడి!! ఓహ్హాహ్హాహ్హో..." నవ్వాపుకోలేక విరగబడి నవ్వింది స్వరూప.

"ఎంతపనయింది?!" అతను చాలా సేపు సిగ్గయిపోయి, విచారించీ యింకా కొందరాడాళ్లు నవ్వుతోంటే గదిలో వుండిపోయాడు బిడియంగా.



జనారణ్యం

ఊళ్ళో అల్లర్లు జరిగాక
విష ప్రయోగానికి భయపడి
ఇంటి ముందు బావి నీళ్ళు
తాగడానికి భయం!
పక్క పల్లెతో పోరు పడ్డాక
పంట కాలవ నీళ్ళు
పొలాలకు మళ్ళించుకోను
ప్రాణ భయం!
అన్ని వస్తువుల్లో
అతి చవకైంది మనిషి ప్రాణం
అన్ని క్రీడల్లో
అతి సులువైంది మానవ శిరచ్ఛేదం!
నిన్నటి
నరమేధం మిగిల్చిన బూడిద
శ్మశానంలో రాసి పోసి వుంది



అమర జీవుల ఆత్మీయుల్లారా
మృత వీరుల రక్తసంబంధీకుల్లారా
రండి! రండి!
అందరూ వచ్చి పంచుకోండి!
ఈ జనారణ్యంలో
మారణాయుధాలు ధరించి
నరమేధం జరిపి
కారణాలు వెతకడం నేటి పద్ధతి!
పరిస్థితిని ఎదుర్కోను
ప్రజల్ని సమీకరించుకోండి
ప్రాణాలను కాపాడుకోను
పోరాటం నేర్చుకోండి!
అన్ని శిలలూ
అన్ని శిల్పాలకు పనికిరావు
కొన్ని ఉలులు
కొన్ని శిల్పాలకే పరిమితం
అది గుర్తుంచుకోండి!

— అడిగోపుల వెంకటరత్నమ్

పట్టువదలని పతివ్రతలు

"బాత్‌రూము చూపించారుగదా మీరే! ఆ విషయం ఎందుకు ముందే చెప్పలేదు?" అని స్వరూపని కోపంగా అడిగాడు.

"బావుంది! నాకేం తెలుసు? తెలిస్తే చెప్పనూ? అయినా......"

"వూ....ఏంటి? అయినా?"

"ఏంలేదు....." మళ్లా నవ్విందామె.

ఈ అమ్మాయికికూడా బొత్తిగా స్త్రీ లక్షణాలు లేవు అనుకున్నాడు సౌభాగ్యరావు.

"మీరు.... ఆ అద్దంలో పదేపదే చూస్కోడంచూస్తే నాకు, మా కజిన్ సిస్టరు జ్ఞాపకం వొస్తోందండీ!" అంది స్వరూప.

ఉడికిపోయాడు సౌభాగ్యరావా మాటకి.

"అంటే నేను మీ సిస్టర్లాంటి వాడి ననా?" అన్నాడు.

"అంటే నేను ఆడపిల్లకిమల్లే వున్నా ననా?"

"అయ్యో! భగవంతుడా!" మరింతగా నవ్విం దాఅమ్మాయి.

"ఎందుకే అలా అంటావూ? తప్పే! పావం!" అంది ఓ ముప్పయ్యేళ్లామె వచ్చి.

"మీ జాలేమిటి? ఏం టామాటలు? వెళ్లండెళ్లండి!"

"ఆయనకు బొత్తిగా మీసంకూడా లేదే విటే స్వరూపా?"

"రావుడికీ, కృష్ణుడికీ వున్నాయే విటి?" అన్నాడు సౌభాగ్యరావు గయ్యి మంటూ.

"బావుంది! వాళ్ళు పర్వతాలెత్తేరు! పావుల్ని చంపేరు! రాక్షసుల్ని చంపేరు!" అంది స్వరూప నవ్వు దాచుకుంటూ.

"మీరు మహా అయితే దోమల్నీ, నల్లుల్నీ చంపివుంటారు!"

"మీరు చంపుతున్నారు నన్నిప్పుడు!" అక్కసుతో అన్నాడతను.

"చంపడం మా గొప్పదనం!"

"అయితే చావడం మా బీదత నమా?"

"అమ్మో! 'మా' అంటున్నారయితే మొగాళ్ళే!"

"హేయ్! ఏంటి మీ మాటలు?" వెర్రెక్కిపోయాడు.

"ఇందాక 'ఆడనీళ్ళోసు'కున్న దగ్గర్నించి ఆటలు పట్టించాలని అన్పించిం దండీ! ఏవనుకోకండేం?"

ఆకలేసి కాఫీ టిఫినూ తీసుకురమ్మని చెప్పాడు సౌభాగ్యరావు.

"ఇంకో గంటకూడా గడవనీండి!" అంది స్వరూప నవ్వి.

"ఏం?"

"ఉప్మా కాఫీలు ఎప్పుడో అయి పోయేయిసార్! కావలిస్తే హోటలుకి వెళ్ళొచ్చు!' '

"అది మీరు చెప్పేదేంటి?"

నాన్నా, అమ్మా బజార్నించి వచ్చేక "అమ్మా! ఆ అమ్మాయేవిటే అంత మరీ మొగాడికి మొగుళ్ళా వాగుతోంది?" అన్నాడు సౌభాగ్యరావు.

"అయిందా పరిచయం? ఎలావుం దిరా?"

"చెప్పానుగదా?"

"ఏంటి?"

"మొగాడికి మొగుడని!"

"అయితే నీ కిష్టంలేదేవిట్రా? మీ పిన్ని నీకోసం స్వరూపని సిద్ధపరుస్తోంది గదా మరి?"

"చచ్చాను! ఆ పిల్ల విందా ఆ మాట?"

"దానికి దాపరికం ఎక్కడ? స్వరూ పనే అడిగేసింది నా దగ్గరే, చేస్కుం టావా? అని!"

"ఏవందేవిటి?"

"నచ్చితే...." అంది!

"ఏవిటి?! ఆ పిల్లకి నేన్నచ్చాలా? నాకు మొగుడదా? లేక ఆమెకి నేను మొగుడినా?"

"ఏవిట్రా ఆ గుడగుడలూ? స్వరూప గురించా?" అంది నందివర్ధనం పిన్ని వచ్చి.

"ఏవిరా? నచ్చిందిరా నీకు?"

తలాడించాడు అడ్డంగా.

"వెన్నరా అది!"

"ఉహూ! రాయి! ఇనుము!"

"ఊర్కో గాడిదా! నువ్వు మరీనీ! ఇదిగో స్వరూపా! ఇలా రామ్మా!"

"అబ్బబ్బా! ఎందుకుపిన్నీ పిలు స్తావూ?" విసుక్కున్నాడు సౌభాగ్యరావు.

అంతలో పెళ్ళికొడుకు చంద్రం వచ్చా డక్కడికి.

"ఏవిటి? నా పెళ్ళివూసు వొది లేసి, సౌభాగ్యం పెళ్ళి చేసేస్తున్నారంద రూనూ!" అన్నాడు నవ్వుతూ.

"అది! అలా అక్షింతలెయ్యరా

నాయనా!" అన్నాడు సౌభాగ్యరావు.

పిన్ని పెద్ద గొంతుతో "నువ్వు నోర్మూస్కోరా చంద్రం! సౌభాగ్యం ఏవన్నా చిన్నాడా? చితకవాడా? గాడిదకి నవంబరు కప్పుడే ఇరవయ్యేనిమిదేళ్ళు ఒస్తున్నాయి కావూ?" అంది.

సౌభాగ్యం తల పట్టుకున్నాడు.

"నా పరువు తీసేస్తున్నావు పిన్నీ! నాలుగేళ్ళు తగ్గిస్తే నీ సొమ్మేంపోతుంది?" విలవిల్లాడేడు.

చంద్రం పెళ్ళితంతు ప్రారంభం అయిందారోజు ఉదయం.

కొంత తతంగం అయ్యేక విరామం యిచ్చేడు పురోహితుడు. పెళ్ళివారిని మిగిలిన వ్యవహారాలు చక్కబెట్టుకోమని.

"పనిలోపని అని నీ పెళ్ళి ముహూర్తబలంతో సౌభాగ్యం పెళ్ళికూడా అయిపోతే, వాళ్ళమ్మా నాన్నలక్కూడా నిశ్చింత!" అంది నందివర్ధనం పిన్ని.

చంద్రం విసుగు నవ్వు నవ్వి "చాల్లే! అంతా యిందాక ఏం అన్నానో విన్నావా? లేదా? నేనేమో ములక్కాడలా వున్నానుట! నా పెళ్ళాం యేమో గుమ్మడిపండల్లే వుందట! ఇంకా వినలేని వాగుడు వాగేర్లే! ఇదిగో! ఇలాగే వుంటాయి మీ పెద్దాళ్ల కుదర్చడాలు!" ఏడుపుమొహం పెట్టాడు.

"వాళ్ళబొందరా! అదంతా కాఫీ వాగుడులే! పట్టించుకోకమ్మా! ఆడదా మాత్రం బలంగా లేకపోతే ఎలారా? చాకిరీ చెయ్యాలా? పిల్లల్ని కనాలా?" అంది పిన్ని.

సౌభాగ్యం గయ్‌మన్నాడు.

"ఇప్పుడేవయిందిరా? నీ కిష్టంలేకపోతే వదిలేయరా చంద్రం! విడాకులిచ్చి!" అన్నాడు ఆవేశంగా.

"ఛంపేస్తాన్రోయ్!" అరిచింది పిన్ని.

"ఎంతధైర్యంరా మీకు? ఇంత తతంగమూ పెట్టుకుంటే విడాకులిస్తావూ? వాడు చెప్పడమూ, నువ్వు వినడమూనా? ఇద్దరికీ చెరోటీ వాయించేగల్ను జాగర్త గాడిదల్లారా!"

నందివర్ధనం పిన్ని ఆగ్రహంచూసి పెళ్ళివారంతా విస్తుపోయారు.

"ఎవర్రా కూశారూ? మా అబ్బాయి నేదో అన్నార్ట?"

"అబ్బే! మేవేం అన్లేదండోయ్!"

"మా కెందుకూ?"

"ఎవరూ అనకపోతే వాడెందుకు అలా బాధపడ్తాడూ? గోడలూ, తలుపులూ వాగుతాయా?" అంది పిన్ని కోపంతో.

"ఇదిగో! నువ్వూరుకో! ఇది పెళ్ళి ఇల్లుసుమా! కాస్త నీ ధోరణి తగ్గించు!" బతిమాలేడు పిన్ని మొగుడు.

స్వరూప వచ్చి "యేవిటండీ ఆంటీ? పిల్చార్ట నన్ను?" అంది.

పిన్ని స్వరూపని దగ్గరగా పిలిచింది.

"మీ నాన్న నిన్ను నా కప్పగించేడు! నేను నిన్ను యిదిగో! ఈ అబ్బాయి కప్పగిస్తున్నానమ్మా!.... రేపే మనం నిశ్చయతాంబూలాలిచ్చేసుకుందాం! ఏం? ఇంచక్కా! పన్లోపని....."

స్వరూపని చూశాడు సౌభాగ్యరావు నిదానించి.

కాళికలా కనబడింది!!

వొణుకొచ్చిందతడికి.

అమ్మా, నాన్నా.

పెళ్ళి అవకుండానే ఈ పిల్ల తనని చాలా ఘోరంగా హింసలుపెట్టిందే! అయ్యేక యింకెంత క్రూరంగా బాధపెడ్తుందో?! వద్దు వద్దు! అనుకున్నాడు సౌభాగ్యరావు భయంగా.

పురోహితుడు పీటమీదికి రమ్మని అరిచేడు వరుడిని!

చంద్రం సౌభాగ్యరావు దగ్గరకెళ్ళాడు.


"ఒరే! ఆయన రమ్మంటున్నాడ్రా!" అన్నాడు ఏడుపు మొహంతో.

"రమ్మంటే వెళ్ళూ!"

"నే నెళ్ళన్రా! గుమ్మడిపండు నా కొద్దు!"

"అలానా? అయితే యేంచేద్దాం?"

"నువ్వెళ్ళి కూచో పీటమీద! నీక్కుదిర్చేశారుగదా పెళ్ళి?"



"నచ్చేడా తల్లీ వీడు నీకు?" అడిగింది పిన్ని ఎంతో అభిమానంతో.

స్వరూప సౌభాగ్యరావుని కొంటెకొంటెగా చూసింది.

ఆ అమ్మాయి అల్లరిమొహం, కొంటెచూపు, గడుసువాలకమూ సౌభాగ్యరావుకి గుండెదడ కలిగించేయి.

"చెప్పు తల్లీ!"

"మీరే చెప్పారుగదండీ!" అంది స్వరూప.

'చచ్చేన'నుకున్నాడు సౌభాగ్యరావు.

"ఏవిటి చెప్పడం? నాకు నచ్చక్కర్లేదా? నా ఇష్టం ఒకటి వుందా? లేదా? అమ్మా నాన్నా వాళ్ళిష్టపడాలా?" అన్నాడు.

"మీ పిన్ని యిష్టమే మా యిష్టంరా అబ్బాయ్!" అన్నారు సౌభాగ్యరావు

"ఛా వెధవా!" తిట్టాడు సౌభాగ్యరావు.

స్వరూప అవక్కవవుండి వింటోంది వాళ్ళ మాటలు.

గబగబా అక్కడికి వచ్చేసింది.

"మీ మాటలన్నీ విన్నాను! మీ యిద్దరూ ఏదో ప్లానులో వున్నారవునా?" అంది.

సౌభాగ్యరావుకు తిక్కరేగిపోయింది.

"ఆహా! పెద్ద ప్లానులోనే వున్నాం!" అన్నాడు.

"ఇంతదాకా ఒచ్చేకా, ఇప్పుడు ఆ అమ్మాయిని ఒదిలేస్తారా? చాలా పాపం అండీ! అంతా ఏవనుకుంటారు? ఆ అమ్మాయి బ్రతికేమయిపోతుంది?"

"నేనేం పుస్తెకట్టలేదు!" అన్నాడు చంద్రం.



జూహీచావ్లా ఈ మధ్య ఒక ఫ్లాట్ కొనేసింది వేరుగా వుండటం కోసం తన తల్లిదండ్రులు పెట్టే ఆంక్షల నుంచి తప్పించుకొనేందుకు ఈ సాహసం చేసిందట ఈ ఫ్లాట్ గురించి జూహీని అడిగితే స్టూడియోకు దగ్గరగా వుంటుందని తీసుకున్నానందట కాని బాయ్‌ఫ్రెండ్‌తో చెట్టాపట్టా లేసుకొని తిరగడానికి వీలుగా వుంటుందని ఈ ఫ్లాట్ తీసుకుందంటున్నారు కొంతమంది ఇదీ నిజమేనేమో!

పట్టువదలని పతివ్రతలు

"కట్టకపోతే? శుభలేఖలో? అంతా రావడాలో? ఈ తతంగంవో? ఏం బొమ్మలాటగా వుందా మీకు? ఆడపిల్ల జీవితంతో ఆడుకుంటున్నారా? వదండి వదండి!"

"నాకు గుమ్మడిపండేం అఖ్ఖర్లేదు! అప్పుడేదో మా అమ్మనోటికి వెరిచి ఒప్పుకున్నానుగానీ ఇప్పుడు నా కిష్టంలేదు!! జీవితాంతం ఆ వెక్కిరింతలు నేను పడలేను!"

స్వరూప దడదడా అక్కడినించి వెళ్ళింది

చంద్రం పెళ్ళికూతురు పంకజంని కలుసుకుంది

ఇద్దరూ మాట్లాడుకున్నారు

పంకజం కోపంగా "చూద్దాంపద! వీళ్ళనిలా వదిలేస్తే కాదు! అనక విచారించడం తెలివితక్కువ!" అంది

"మనిద్దరం పారిపోదాం!" అని చెప్పాడు చంద్రం

"ఎక్కడికిరా?" అడిగాడు సౌభాగ్యరావు ఆశ్చర్యంగా

"ఇక్కడ్నించి పోదాం! అంతే! ముందీ గండం గడవనియ్యి! వీళ్ళు ఆడపిల్లలు కారు! నాకు గుమ్మడికాయా! నీకు మిరపకాయా?"

"నా ఫ్రెండ్సు ఇద్దరు యిలాగే పెద్దాళ్ళ తెలివితక్కువదనంవల్ల యిష్టంలేని పెళ్ళిళ్ళు చేసెస్కుని, ఇప్పుడు నరకం అనుభవిస్తున్నారు!" అన్నాడు సౌభాగ్యరావు

"ఉష్! మిరపకాయ వింటుంది జాగర్త!" అన్నాడు చంద్రం

"ఈకాలం అమ్మాయిలు వీళ్ళు! చాలా గట్టిపిండాలు! ఎలాగో అలాగా మన చేత తాళ్ళు కట్టించేస్కుని, అనక మనకి ఉరితాళ్ళు వేసేస్తార్రా! నాయినా! నా ఖర్మకాని నీ పెళ్ళి కొచ్చేన్రా బాబూ!" నెత్తిమొత్తుకున్నాడు సౌభాగ్యరావు

"ఇప్పుడేమైందిరా! పద పదా!"

ఇద్దరూ ఓ సంచిలో గబగబా అత్యవసరం అయిన బట్టలవీ వేసేస్కున్నారు "ఇప్పుడు యిక్కడుంటే ఎలాగోలా తాళికట్టించేస్తారు!"

అటుయిటూ చూశారు బెరుగ్గా.

పెరటివైపు తోవగుండా వెళ్ళారు వాళ్ళు వేగంగా.

(ఇంకావుంది)

హల్లో డాక్టర్ నేనేం చేయాలి?



డా. కొత్త రవీంద్రబాబు

ఎం. పంకజ్, ఏలూరు.

నాకు వివాహమై సంవత్సర మైంది. శీఘ్ర స్ఖలనం వలన ఇబ్బంది పడుతున్నాను. నివారణ సూచించండి.

శీఘ్ర స్ఖలనంతో బాధపడే పురుషుడు రతి సమయంలో మొదటి నుండి చివర వరకు తాను ఉద్రేక పడకుండా భార్యలో కామోద్రేకం కల్పించడానికి ఎక్కువ ప్రాధాన్యతను యివ్వాలి.

పరాకాష్ట సమయంలో నిరాసక్తంగా లేదా అన్య మనస్కంగా వున్నట్లు ప్రవర్తించాలి. మనసులో వొంట్లు లెక్క పెట్టడం ఒక మార్గం.

పురుషాంగానికి నిరోధ్ తొడుక్కున్నందు వలన లేదా జైలోకెయిన్ ఆయింట్‌మెంట్ రాసుకున్నందు వలన లేదా సుంతీ ఆపరేషన్ చేయించుకున్నందు వలన అంగ స్తంభన నిలిచే అవకాశం వుంది. పురుషుడు తనను తాను నిగ్రహించుకుని మనస్సులో అసందర్భమైన విషయాల గురించి ఆలోచిస్తూ కదలిక లేకుండా వుండాలి.

స్క్వీజ్ టెక్నిక్ వలన పురుషుడు ఎన్నిమార్లయినా రతి క్రియలో ఎక్కువ సేపు పాల్గొనే అవకాశాలుండొచ్చు. పురుషాయితంలో కూడా సమ తూకం వస్తుంది.

మేనిక్స్ గొట్టాలు రాత్రి భోజనానంతరం రోజు కయిదు చొప్పున 4 నెలల పాటు వాడండి.

పోలోజు వెంకటాచారి, బోడుప్పల్

నేటి యువతకు సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? దాని వలన చెడిపోయే అవకాశ మున్నదా? ఎ సర్టిఫికెట్‌తో వస్తున్న సినిమాలు పిల్లలు చూస్తున్నారు. వాటి ప్రభావం ఆ పసి హృదయాలపై వుండదా?

సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమే. భర్త భార్యతో సహజ పద్ధతిలో ఆనందం పొందటానికి అవసరమైన అవగాహన యువతకు కల్గించటంలో తప్పేమీ లేదు.

అసహజ రీతులు, వివాహేతర రీతులు గురించి చెప్పడం మంచిదిగాదు. పిల్లలు ఎ సర్టిఫికెట్ సినిమాలు చూడకుండా ప్రభుత్వం కఠినంగా ఖచ్చితంగా కట్టడి చేయడం మంచిది.

తల్లితండ్రులు యీ విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపాలి.

శ్రావ్య, రాజమండ్రి

అందంగా వుంటాను కాని లావుగా వున్నాను. పొత్తికడుపు వస్తుంది. ఎన్ని రోజులు వుపవాసం చెయ్యమన్నా చేస్తాను. వ్యాయామం చేస్తున్నాను.

ఆహారంలో కొవ్వు పదార్థాలు తీపి వస్తువులు మాని అన్నం తగ్గించి ఆకుకూరలు ఉడకబెట్టిన కూరలు తినండి. నెయ్యి తగ్గించండి. పెరుగు బదులు మజ్జిగ వాడండి. వ్యాయామం కొనసాగించండి. బత్తాయి కమలా పళ్ళు తినండి.

ఎన్. ఎస్. ప్రసాద్, ఖర్గపూర్

వయసు 22 సంవత్సరములు నేను చీపురుపుల్లంత సన్నగా వుంటాను.

ఆహారంలో కొవ్వు పదార్థాలు తీపి వస్తువులు ఎక్కువ తీసుకోండి. స్ట్రాంబా బిళ్ళ రోజుకొకటి చొప్పున నాలుగు నెలలు వాడండి.

పొడుగు పెరిగే వయసయి పోతున్నది గనుక మీ శరీరం పుష్టిగా తయారవవచ్చు!

కె. ఆర్. కుమార్, బర్హి

కాలి మీద నల్లటి మచ్చ పెరుగుతున్నది నోట్లో ల్యూకోప్లేకియా మచ్చవుంది. అది ఎన్నాళ్ళకు మానుతుంది?

కాలి మీద మచ్చను చర్మవ్యాధి నిపుణులైన డాక్టరుకు చూపించుకుని మందులు వాడండి.

ల్యూకోప్లేకియా తగ్గటానికి చాలా కాలం పడుతుంది. నెలలు, సంవత్సరాలు పట్టవచ్చు.

పి. వి. ఎస్. కుమార్, తిరుపతి

తలంటు కుంటున్నప్పుడు జుట్టు రాలిపోతున్నది.

జెబెక్స్ బిళ్ళ రాత్రి భోజనానంతరం ఒకటి చొప్పున ఆరు నెలలు వాడండి.

O

పాఠకులకు సూచనలు : చాలా సందేహాలకి యీ శీర్షికలో వస్తున్న సమాధానాలు కనీసం నాలుగైదు సంచికలు వెనుక నుంచి తిరగేసి చదవండి. మీ సందేహానికి సమాధానం ఎక్కడో అక్కడ - యేదో ప్రశ్నకి జవాబుగా దొరికితే– యిక అదే ప్రశ్నను త్రిప్పి త్రిప్పి అడగకండి– ఈ విధంగా చేస్తే కొత్త సందేహాలకు కొత్త సమాధానాలకు చోటు యిచ్చిన వారవుతారు. ఆంధ్ర సచిత్ర వారపత్రికకి మీ ప్రశ్నలు పంపండి– పైన హల్లో డాక్టర్ శీర్షికకి అని స్పష్టంగా రాయండి. కార్డు రాస్తేనే మంచిది. డాక్టర్ గారి అమూల్య కాలాన్ని యితర రోగుల కోసం ఆదా చేసిన వారవుతారు.

–ఎడిటర్

(పెద్దకథ)

నరసింహం కధ

(గత సంచిక తరువాయి)

"రాఘవయ్యగారికి నలభై సంవత్సరాలు దాటుతున్నాయి. అప్పటికే బతుకు భారం ఆయన్ని కృంగదీసింది. లావుపాటి కళ్లద్దాల్తో సమాజంకేసి దీనంగా చూసే ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు. ఇద్దరు మొగపిల్లలు. అందరూ చిన్నవాళ్ళే. ఆయన ఓ సారా కాంట్రాక్టర్ దగ్గర ఉద్యోగం చేస్తున్నాడు. ఆ వ్యాపారికి చెందిన లెక్కలు రాయటం, చిల్లర అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును బ్యాంక్‌లో డిపాజిట్ చెయడం లాంటి పనులు చేసేవాడు.

సింహం ఇంట్లో పరిస్థితులు మరీ అధ్వాన్నంగా మారిపోయాయి. తిండి కూడా సరిగ్గా పెట్టేవారు కాదు. అయినా వాడు లెక్క చేయలేదు. వాడికో సర్కిల్ ఏర్పడింది. వారంతా సింహం కోసం డబ్బులు ఖర్చు చేస్తుండేవారు. వారిలో కొందరికి వారి పెద్దలు డబ్బులు ఇస్తున్నా ఎక్కువ భాగం దొంగతనంగా తెచ్చుకొనేవారు. వారంతా సింహాన్ని అభిమానించటానికో కారణం ఉంది

చీకటిపడగానే వారంతా ఊరిమీద పడేవాళ్ళు. ఆ బ్యాచిలో కొంతమంది ఉపయాన ఎక్కడెక్కడ కొబ్బరికాయలు ఉన్నాయో నోట్ వేసుకొనేవారు. ఆ రాత్రికి వాటిని కొయ్యటం, ముంతులు పగలగొట్టుకుని తాగటం, ఆ కార్యక్రమంలో సింహం ఎప్పుడూ ముందుండేవాడు. చక చక చెట్లు ప్రాకటం, కొబ్బరికాయలు మెలితిప్పి తెంచటం... ముప్పట్లోకి మెల్లగా జారవేయటంలో వాడు ఆరితేరాడు. అలాగే తమ అభిమాన నాయకుడి సినిమా విడుదలయితే రాత్రికి రాత్రి అందరి ఇళ్ళలోనూ పూలు కోసుకొచ్చి నేలకు వెళ్ళి నాలుగు ఆటలకూ తెరమీద పూలు విసురుతుండేవాడు రాను రానూ వాళ్ళ బ్యాచ్‌కు డబ్బులు అందటం కష్టమైంది. క్రమక్రమంగా సర్కిల్ సన్నబడటం మొదలైంది. ఆఖరకు సింహంతో వెంకటరమణ అనే ఓ కుర్రాడు మిగిలాడు వాణ్ని 'వెంకూ' అని పిలిచేవారు. వారిద్దరూ కలసి ఏ పనైనా చేసేవారు. వెంకూకు కూడా వాళ్ళింట్లో అంతగా అవకాశాలు లభించేవికావు

వెంకూ వాళ్ల కుటుంబం కూడా చెప్పుకోదగ్గదే. అయితే వారిది మరో రకమైన పరిస్థితి. ఆ ఇంట్లో ఎవరికీ అదుపులేదు. ఎవరిష్టం వచ్చిన రీతిలో వారు ప్రవర్తిస్తుండేవారు ఎవడి కందింది వాడు తీసుకుపోవటంతో ఆ కుటుంబ పరిస్థితులు బాగా దెబ్బతిన్నాయి. కాగా అప్పటికే ఓ తరహా జీవితానికి అలవాటుపడ్డ వారికి ఈ పరిస్థితి ప్రాణాంతకంగా ఉంది.

ఓ రోజు ఇద్దరూ కూర్చుని సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

"మనం డబ్బు సంపాదించాలిరా" అన్నాడు వెంకూ.

"ఏం చేద్దామంటావు" సింహం

"ఏదైనా దొంగతనం చేద్దాం".

"పట్టుకుంటే"

"పట్టుకోకుండా చేయాలి. మనం కొబ్బరికాయలు చేయటంలా"

"అది వేరురా. అందరూ ఇంట్లో నిద్రపోతుంటే కాయలు తెంపుకుపోవటమేముంది. ఓ వేళ పట్టుకున్నా తిట్టి వదిలేస్తారు".

"అయితే ఏం చేద్దామంటావ్?

"మనం చిన్న చిన్న ఇళ్లల్లో దొంగతనం చేసి ఉపయోగంలేదు".

"మరేం చెయ్యాలంటావ్?"

"బ్యాంక్ దోపిడి చేయాలి"

వెంకూ అదిరిపోయాడు.

"నీకు పిచ్చి పట్టలేదు కదా. ఇదేం సినిమా కాదు."

"కాదురా. కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి. నాకు చాలా రోజుల నుండి ఓ ఆలోచన ఉంది. ఎంత కాలం కొబ్బరికాయల్తోనూ, చిల్లర డబ్బుల్తో నెట్టుకొస్తాం. బాగా సంపాదించి ఈ ఊరు విడిచిపోదాం"

"ఊరు విడిచా?"

"అవును. ఈ ఊరంటే, ముఖ్యంగా నా కసహ్యం పుడుతూంది. ఇంత డబ్బుంది. ఏం ఉపయోగం చదువుకోవాలంటే ఏడుపు, తిండానికి ఏడుపు, ఓ సరదాలేదు పాడు లేదు. ఎందుకంటావు" అన్నాడు సింహం.

"నిజమేరా మీ అంత దారుణం ఎక్కడా ఉండదు. మా ఇంట్లో అయితే డబ్బులు లేవుగానీ... ఉంటేనా" అన్నాడు వెంకు.

"నేనో ప్లాన్ ఆలోచిస్తా."

"బ్యాంక్ దొంగతనమేనా?"

"బ్యాంక్‌ను దోచుకోవటం మనవల్లేమౌతుంది గానీ... బ్యాంకుకు వచ్చే వారి నుండి దోచుకోవాలి. అయితే అది ఈ ఊర్లో కాదు. వేరే చోటికి వెళ్లాలి. ఆ ప్రాంతాన్ని మనం కొన్ని రోజులు పరిశీలించాలి" అన్నాడు సింహం.

"డబ్బులు కావద్దా" వెంకూ సందేహం.

"ఎందుకు. ఫోంచేయగానే బండెక్కుదాం. పదిగంటలకు అక్కడకు చేరుకుంటాం. బ్యాంక్ కూడా అప్పుడే తెరుస్తారు. రెండు గంటలు పరిశీలిస్తాం. సాయంకాలం ఇంటికొస్తాం.

"టిక్కెట్టు"

"టిక్కెట్లెందుకు"

"రైల్లో టీ. సీలు పట్టుకుంటే"

"మన రూట్‌లో టీ. సీ. వచ్చి రెండు సంవత్సరాలయింది. మనకు దిగులొద్దు. అంతగా అవసరమైతే ఉండనే ఉన్నాయి" అన్నాడు.

వెంకూ నవ్వాడు.

ఆ రోజు నుండి కార్యక్రమం ప్రారంభమైంది. రోజూ రావటం. వారెన్నుకున్న బ్యాంక్ ప్రాంతాల్లో ఎవరికీ అనుమానం రాకుండా పరిశీలించటం ప్రారంభించారు. అక్కడికి రోజూ వచ్చే కస్టమర్స్‌ను వారు గుర్తించారు. అయితే వారు ఎంత డబ్బు తెస్తారో, ఎంత తీసుకు వెళ్తారో అర్థమయ్యేది కాదు. కొందరు సైకిళ్ళు మీద రావటం జరిగితే, మరికొందరు స్కూటర్ల మీద, ఇంకొందరు రిక్షాల్లో వస్తుండేవారు. ఎందుకో సింహం ఈ మూడిటి మీద వస్తున్న వారిని పట్టించుకోలేదు.

అప్పుడు తగిలాడు రాఘవయ్య!


రాఘవయ్యగారు రోజూ బ్యాంకుకు నడిచొస్తాడు. ఆయన చేతుల్లో పెద్ద బ్యాగ్ ఉంటుంది. దాన్నిండా పాత నోట్ల కట్టలుంటాయి. సారా ఆఫీసులో వాటన్నింటినీ ఏరి, లెక్కలు పెట్టి, కట్టలు కట్టుకు తెస్తారు. వారి షాపు బ్యాంక్‌కు దగ్గరగా ఉంటుంది. ఆ బ్యాంక్ మంచి రద్దీగా ఉండే ప్రాంతంలో ఉంది. కాబట్టి ఎవరో చేస్తారనే అనుమానం రాలేదు. సైకిల్ తొక్కటం ఆయనకు రాదు. కొద్దిపాటి దూరానికి రిక్షాలో రావటం ఆయనకిష్టం ఉండదు.

బ్యాంక్‌ను ఎన్నుకోవటంలో కూడా సింహం తనదైన పద్ధతి అవలంభించాడు. అక్కడ ఎవరికి వారు హడావుడిగా తిరుగుతుంటారు. ప్రక్కన ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు. చుట్టుప్రక్కల లారీలూ, తోపుడు బండ్లు అడ్డదిడ్డంగా ఆగి ఉంటాయి. కాకా హోటల్స్ రికార్డుల హోరు బీభత్సంగా ఉంటుంది. తమ పనికి ఆ ప్రాంతమైతేనే సులువు అనుకున్నారు. జనం అంతగా లేని ప్రాంతమైతే ఎవరెవరు వస్తున్నారో, గమనించే అవకాశం ఉంది. నేరం చేసి దొరికినా, దొరకకపోయినా తమ వివరాలు అందించే ప్రమాదం ఉంది. అంత జాగ్రత్తగా ప్లాన్ రూపొందించాడు సింహం.

రాఘవయ్య గారిని దృష్టిలో పెట్టుకున్నాక కొంత కాలం ఆయన మీద నిఘా ఏర్పాటు చేశాడు. ఆయన

పి. చంద్రశేఖర అజాద్

అలవాట్లు ఏమిటి? ఆయన డబ్బు తెచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉంటాడా? ఏమైనా ఆలోచిస్తుంటాడా? చేతితో సంచి పట్టుకుంటాడా? చంకలో పెట్టుకుంటాడా? లాక్కుని పారిపోతే ఎలా ఉంటుంది? అరిచి గల్లంతు చేస్తే పట్టుకోవటానికి ఏమైనా అవకాశం ఉందా? ఇవన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు.



ఆ తర్వాత రాఘవయ్యగారు కలెక్షన్స్ ఏవే రోజుల్లో డిపాజిట్ చేస్తారు? రోజూ సేల్స్ ఎంత ఉంటుంది? ఆ తర్వాత పేమెంట్‌కు ఎంత డ్రా చేస్తారు? అన్నీ లెక్కలు చెయ్యటం ప్రారంభించారు. ఆ సారా కంపెనీ వారు లక్షలు దాటితే గాని డ్రాఫ్టులు తియ్యరు. వేలు వారికో లెక్క కాదు.ఏది వేసినా తీసినా వేలల్లోనే ఉంటుంది.

ఆ నిర్ణయానికొచ్చాక తేదీ నిర్ణయించారు.

* * * *

"ముందు మనకో కత్తి కావాలి" అన్నాడు సింహం"

"ఎందుకు?"

"ఎందుకేమిటి? వాడి నుంచి సంచి లాక్కుని మనం పరిగెత్తాలి. ఓ వేళ దాన్ని విడిచి పెట్టకుండా పట్టుకుంటే కత్తి చూపించాలి"

"అప్పటికీ విడిచి పెట్టకపోతే"

"పొడి చెయ్యాలి"

"అమ్మో హత్యా" అన్నాడు భయంగా వెంకూ.

"అవసరమైతేనే. అయినా మనం అన్నిటికీ సిద్ధపడాలి. 'సాహసం సేయరా డింభకా' అన్నాడు రంగారావు పాతాళభైరవిలో గుర్తు లేదా?"

"అయితే వెంటనే మనం కత్తి కొనాలి"

"కొందాం. దానికి రెండు వైపులా పదునుంటే మరీ

మంచిది" అన్నాడు సింహం

ఆ రోజే ఇద్దరూ కలిసి ఆరంగుళాల కత్తి కొన్నారు ఆ కత్తి చివర కొంత వంపు కూడా ఉంది వెంకూ ఆ కత్తిని చూసి దడుసుకున్నాడు అంత భీకరంగా కనిపించిందది అంతా అయ్యాక ప్రోగ్రాం నిర్ణయించుకున్నారు

ఆ రోజు పన్నెండో తారీఖు

రాఘవయ్యగారు లోనికి వెళ్లటం స్పష్టంగా కనిపించింది ఆయన చేతిలో బ్యాగ్ ఖాళీగా వ్రేలాడుతోంది

సింహం వెళ్లి టీ తాగొచ్చాడు వెంటనే సిగరెట్ వెలిగించాడు రాఘవయ్యగారు ఎంత తేగలడనే విషయంలో వారికి సందేహంలేదు అది వేలల్లో ఉంటుంది ఆ బ్యాగ్ విడిచి పెడతాడా లేక దాడి చేయాల్సుంటుందా అనే ఆలోచన అప్పటికే మానసికంగా తయారైపోయాడు అంతకు ముందు సాయంకాలం వెంకూతో కలిసి తాగాడు

రేపటితో నూతన జీవితంలోకి ప్రవేశిస్తున్నామనే ఊహ వారిద్దర్నీ ఎంతో ఆనందానికి గురి చేస్తుంది ఆ రాత్రే ఆ డబ్బుతో ఎక్కడికి పోవాలో; ఏమేం చేయాలో నిర్ణయించుకున్నారు

ముందు మద్రాసు వెళ్లటం అక్కడ తమ అభిమాన నటుడ్ని చూడటం ఆ తర్వాత తమ దగ్గర డబ్బు ఉందనే విషయాన్ని ఎవరికీ తెలియనివ్వకుండా ఎక్కడైనా చిన్నగా పనిలో కుదరటం కొంత, అనుభవం సంపాదించాక స్వయంగా వ్యాపారాలు నిర్వహించటం

ఆ రాత్రి వారి సంభాషణ వింటే బాలలూ, యువతరం ఎంతగా ప్రక్క దోవలు పడుతుందో అర్థం అవుతుంది కుటుంబ, సామాజిక పరిస్థితులు వారిలో నేర మనస్తత్వాన్ని ఎంతగా ప్రేరేపిస్తున్నాయో, జీవితాన్ని అనుభవించటమనే ఆలోచనకూ, విచ్చలవిడితనానికి పునాదులు ఎక్కడున్నాయో కూడా అత్యంత స్పష్టంగా కనపడుతుంది

సింహం బ్యాంక్ ద్వారంకేసి చూస్తున్నా అతని కళ్ళు పరిసరాల్ని మాస్తున్నాయి ఆ రోజు సోమవారం కావటంతో, అంతకు ముందు రోజు శెలవు కావటంతో మామూలు కంటే హడావుడిగా ఉంది వచ్చే పోయే రిక్షాలు వాటికి అడ్డంపడుతూ తోపుడు బండ్లు చూట్టానికి జనసముద్రంలా ఉంది సింహం సిగరెట్ క్రింద పడేసి నలిపాడు అప్పటికది నాలుగో సిగరెట్ టీస్టాల్ ఓనర్ అది గమనించినా అంతగా పట్టించుకోలేదు రోజూ అనేకమంది అక్కడ కూర్చుని టీలు తాగుతూ సిగరెట్లు కాల్చి పడేస్తుంటారు

వెంకూలో టెన్షన్‌తో కూడిన అనుభూతి కలిగింది

రాఘవయ్యగారు చేతిలో బ్యాగ్‌తో బయటకు అడుగుపెట్టాడు

ఇప్పుడా బ్యాగ్ బరువుగా వుంది సింహం లేచి నిలబడ్డాడు వెంకూ కూడా సింహం వెనకే నడిచాడు కత్తి సింహం దగ్గరుంది వెంకూకు థ్రిల్లింగ్‌గా ఉన్నా ఎందుకో భయం పీడిస్తూనే ఉంది ముందు సింహం నడుస్తున్నా వెనక పిల్లిలా నడుస్తున్నాడు చూసేవారెవరికైనా వారిద్దరూ కలిసి వెళ్తున్నారనే అనుమానం రాదు

వెంకూ భయంతో గాని, అనుమానంతో గాని తన జీవితానికి చెంది ఆ క్షణమే రక్షణ వలయాన్ని నిర్మించుకున్నాడు

రాఘవయ్యగారు నడుస్తున్నారు ఆయన ఆలోచనల్లో ఉన్నా, బ్యాగ్‌ను గట్టిగానే పట్టుకున్నాడు

సింహం విసురుగా ముందుకు నడిచి బ్యాగ్ లాక్కోబోయాడు రాఘవయ్యగారు విడిచిపెట్ట లేదు 'ఎమిటి' అంటూ కంగారుగా వెనక్కు తిరిగాడు ఆసరికే సింహం తల తిరిగిపోయింది ఇప్పుడు కేకలు వేసినాసరే జనం పట్టుకుంటే కొట్టి

> ## నిజం
>
> వ్రాయాలని వ్రాసేది కవితకాదు
> స్పందననుంచి ఒసిగేదే కవిత!
>
> నవ్వాలని నవ్వేది నవ్వుకాదు
> మది జలపాతమునుంచి-
> మోదముతో జాలువారేదేనవ్వు!
>
> ఏడ్వాలని ఏడ్చేది ఏడ్పుకాదు
> గుండెగది గోడల చెమ్మగింపు-
> నుంచొచ్చేదే నిజమైన ఏడ్పు!
>
> బ్రతకాలని బ్రతికేది బ్రతుకుకాదు
> భావిపౌరులకు ఆదర్శంగా నిలచేదే
> నిజమైన బ్రతుకు!!
>
> -బడబాగ్ని అరుణకుమారి

చంపుతారు రాఘవయ్యగారు దిగ్భ్రాంతితో చూస్తుండగానే బొడ్లు నుండి కత్తి తియ్యటం కసుక్కున పొడిచెయ్యటం జరిగింది

"అమ్మో" అంటూ బిగ్గరగా ఆర్తనాదం చేశాడాయన

సినిమా పాటల హోరులో కొందరికే వినపడింది సింహం పొడిచిన వెంటనే కత్తిని వెనక్కు లాగటం, బ్యాగ్ అందుకొని పారిపోవటం క్షణాల్లో జరిగిపోయింది

వెంకుకు వెన్నులో నుండి చలి పుట్టుకొచ్చింది కళ్ల ముందు రక్తం దారలుగా కారుతుండగా రాఘవయ్య కూలిపోయాడు జనం అంతా ఆయన చుట్టూ చేరుతున్నారు మెల్లగా వెనక్కి తిరిగి పక్క గొందిలో నుండి వేగంగా నడిచాడు కొంత దూరం పోయాక ఆ నడక పరుగుగా మారింది సరాసరి రైల్వేస్టేషన్‌కొచ్చి బండెక్కేశాడు

పరిగెత్తుతున్న సింహాన్ని కొందరు గమనించక పోలేదు అయితే చేతిలో కత్తితో భయంకరంగా కనపడుతుంటే వాళ్ళు భయంతో అవాక్కయి పోయారు క్షణాల్లో రాఘవయ్యగారిని రిక్షాలో చేర్పించి, హాస్పిటల్‌కు చేర్పించటానికి పూనుకున్నారు దారిలోనే ఆయన ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి అక్కడి దృశ్యం గురించి కంగారుగా చెప్పుకుంటూనే ఉన్నారు వెంటనే ఎవరో పోలీసులకు ఫోన్ చెయ్యటం, వాళ్ళు రంగప్రవేశం చేయటం జరిగిపోయింది

కొందరు ఇటే పరిగెత్తాడంటూ చూపించారు వేట మొదలైంది సింహం ఊరవతల పార్కులో కెళ్లి ఓ మూలన కూర్చున్నాడు గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి అప్పుడా ప్రాంతం నిర్మానుష్యంగా ఉంది అప్పుడు గమనించాడు "వెంకూ'గాడేడి?" అనుకున్నాడు

కత్తి ఎక్కడ పెట్టి వణుకుతున్న చేతుల్తో బ్యాగ్ తీశాడు దాన్నిండా నోట్ల కట్టలు పది ఇరవై ఏభై వందలు లెక్కపెట్టటం ప్రారంభించాడు పది నిముషాలయ్యాక అతని నోటి నుండి వెలువడిందో ధ్వని

"నలభైవేలు";

అప్పటికి తిరిగి స్పృహలోకొచ్చాడు అన్నీ బ్యాగ్‌లో చకచక సర్దేశాడు బ్యాగ్ జిప్ మూస్తుంటే శబ్దం అయింది

కంగారుగా తలెత్తాడు

పోలీసులు తన చుట్టూ వలయంలా ఏర్పడి దగ్గరకొస్తున్నారు

సింహం అలానే నిలబడి చూస్తున్నాడు వాడు కట్టుకున్న గాలిమేడలు ఒక్కసారిగా కూలిపోతున్నాయి ఓ నిండు ప్రాణాన్ని నడి బజార్లో బలిచేసి తెచ్చుకున్న డబ్బును తన కళ్ల ముందు వాళ్ళు స్వాధీనం చేసుకుంటున్నారు

ఏ కత్తితో రాఘవయ్య కుటుంబం గుండెల్లో పొడిచాడో ఆ కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నారు

ఇంటరాగేషన్‌లో తన ప్లాన్ మొత్తం వివరించి చెప్పాడు ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్న 'వెంకూ' పేరు కూడా బయటకు వచ్చింది టీస్టాల్ ఓనర్ కూడా ఇద్దరున్నారని ధృవీకరించేసరికి 'వెంకూ'ను కూడా అరెస్ట్ చేయటం జరిగింది

* * *

ఈ వార్తను దినపత్రికల్లో మొదట క్లుప్తంగా మొదటి పేజీలోనే ప్రచురించారు మరుసటి రోజు అన్ని విశేషాల్తో ప్రచురించారు రాఘవయ్యగారి కుటుంబ వివరాలు, విలపిస్తున్న వారి భార్యా బిడ్డలు, సింహం ఫోటోలు వచ్చాయి ఆయన అంతిమ యాత్రలో ఎందరో పాల్గొన్నారు దేశంలో ఇలాంటి అరాచకాలు పెరగటం పట్ల అందరూ ఆందోళన వ్యక్తం చేశారు 'సింహం' లాంటి వారికి వెంటనే 'మరణశిక్ష' అమలు చేయాలని ఒకే

కంఠంతో ఘోషించారు.

అవన్నీ చదువుతుంటే నాకు తెలియకుండానే అంతరాంతరాల్లో బాధ, దుఃఖం కలిగాయి. సింహం దారుణమైన నేరం చేశాడు. ఓ మనిషి ప్రాణాన్ని బలి చేయటానికి సిద్ధమయ్యాడంటే ఎంత రాక్షసంగా మారిపోయాడో తెలుస్తూనే ఉంది మొదటిసారిగా నేను వాణ్ని అసహ్యించుకున్నాను. అమూల్యమైన మానవ ప్రాణాన్ని అంత చులకన చేయటం నేను భరించలేకపోయాను

రాఘవయ్య గారి కుటుంబం దిక్కులేనిదై పోయింది సింహం హత్య చేసింది ఒక్క రాఘవయ్య గారినే కాదు, ఆ కుటుంబంలో ప్రతీ ఒక్కరినీ కోర్టులో కేసు ఆరంభమైంది. అప్పటి నుండే సింహంలో పరివర్తన ఆరంభ మయిందను కుంటాను. వాడికి మరిన్ని చేదు అనుభవాలు అప్పటి నుండే తటస్థపడ్డాయి

సుబ్బిగాడూ, వాడిబాబు సింహం విషయమే పట్టించుకోలేదు వాణ్ని ఎప్పుడో వదిలేశాం. వాడితో మాకేం సంబంధం లేదంటూ 'చెప్పారు, అదలా ఉంచితే 'వెంకూ' తరఫున వాళ్ల కుటుంబం ఓ లాయర్‌ను నియమించింది కోర్టులో వెంకూ సాక్ష్యం చెబుతూ, సింహం తన మిత్రుడు మాత్రమేననీ, అంతకుమించి వాడితో తనకేం సంబంధం లేదంటూ చెప్పాడు ఆ రోజు తాను తన బంధువులింట్లో ఉన్నానని, తనను అరెస్ట్ చేసింది కూడా అక్కడేననీ, ఈ హత్యకూ, తనకూ ఎలాంటి సంబంధం లేదని చెప్పాడు 'వెంకూ'కు బలమైన ఎలిబిని వారు సృష్టించ గలిగారు

'సింహం' ఈ సాక్ష్యంతో చలించి పోయాడు నిజంగా హత్య చేసింది తానే అయినా, అందుకు మొదట నుండీ భాగస్వామ్యం ఇద్దరిదీ ప్రణాళిక వేయటంలోనూ, కత్తి కొనటంలోనూ, భవిష్యత్‌ను ఊహించుకోవటంలోనూ అలాంటిది శిక్షకు భయపడి ఇలా మారటం వాడికి అంతులేని జుగుప్స కలిగించింది

"ఉరి శిక్షపడ్డా నేను బాధపడేవాణ్ని కాదు కానీ వెంకూ మాటలే నన్ను గుండెల్లో పొడిచాయి అన్నాడు ఆ తర్వాత

సింహానికి శిక్ష పడుతుందని తేలిసి పోయింది కొందరు సుబ్బిగాడికి సలహా ఇచ్చారు

"తోటివాళ్లను చూసయినా నేర్చుకోండయ్యా వాళ్లు చూడు కుర్రాడికోసం ఎన్ని తిప్పలు పడుతున్నారో . ఈ రోజు ఎన్ని హత్యలు జరగటం లేదు ఎంత మంది మా రాజుల్లా తిరగటం లేదు. వాళ్లతో రాజీ చేసుకోండి ఎంతో కొంత ఖర్చుపెడితే వాడు బయటకొస్తాడు అందులో పెద్ద వింతేముంది అన్నారు

దానికి సుబ్బిగాడి సమాధానం ఏమిటంటే

"ఇంకా నయం సొంత తమ్ముడయితే మాత్రం తప్పు కాదంటామా? మా వంశం అలాంటిది కాదు తప్పుకు శిక్ష పడాల్సిందే ఇప్పుడు 'మేం వాణ్ని విడిపించి తీసుకొస్తే రేపిట్లాగే దేశం మీదపడి

నర 'సింహం' కథ

జనాన్నంతా పొడుస్తుంటే అప్పుడేం చేయాలి. వాడు చేసే వెధవ పనులు సమర్థించుకోవటానికి ఇక్కడ గుట్టలేం లేవు'

అది మాత్రం నిజమే సుబ్బిగాడి దగ్గర గుట్టలు లేవు ఇప్పుడు వాడి మనసులో సింహానికి ఉరిశిక్ష వేస్తే హాయిగా మొత్తం సంపాదన అనుభవించ వచ్చునని కూడా ఉండొచ్చు. సుబ్బిగాడు నేరాల గురించి, తమ వంశం గురించి ఎంత మాట్లాడినా, రాఘవయ్య గారి కుటుంబానికి సహాయం చేసే విషయం గురించి ఊసేలేదు

సుబ్బిగాడి సంగతి తెలుసు కాబట్టి వాళ్ళు మరో సలహా ఇచ్చారు

"కనీసం వాడి ఏజ్ సర్టిఫికెట్ అయినా ప్రొడ్యూస్ చేయండి. బాల నేరస్థుడిగా క్షమించమని కోర్టు

వారిని కోరుకుంటే కనీసం బోర్స్టన్ స్కూల్‌లో నయినా చదువుకుంటాడు

సుబ్బిగాడు ఈ విషయంలో కూడా ఏం మాట్లాడలేదు జైల్లోని సింహానికి ఈ విషయం తెలిసింది మధ్యవర్తుల ద్వారా కబురు పంపేడు

"నా అడ్డు తొలిగిపోయిందని భావిస్తున్నారేమో జైలు నుండి తిరిగొచ్చాక ఎవడ్నీ వదిలి పెట్టను నా బతుకే నాశనమయ్యాక ఇంక నాకు లెక్కేమిటి.

ఈసారి భయపడ్డాడు సుబ్బిగాడు తన కిష్టం లేకపోయినా కొన్ని పనులు చేయక తప్పలేదు

తీర్పు వచ్చింది

వెంకూని నిర్దోషిగా భావించి విడుదల చేశారు.

సింహానికి జీవిత ఖైదు పడింది. బాల నేరస్థుడుగా పరిగణించి బోర్స్టన్ స్కూల్లో చదువుకోవటానికి అనుమతించారు

ఆ విధంగా సింహం జైలుగోడల వెనక్కి వెళ్లిపోయాడు

సింహం గురించి ఈ వివరాలన్నీ నేను తెలుసుకుంటూనే ఉన్నాను

ఓసారి 'పెరోల్' మీద బయటికొచ్చాడు అప్పుడే నన్ను కలుసుకుంటానికి వచ్చాడు

నిజంగా నా జీవితంలో మరపురాని రోజది వాడితో నాకున్న అనుబంధం మానసికపరమైనదే చాలా తక్కువ సందర్భాలలో మాత్రమే వాడితో మాట్లాడాను అయినా వాడునన్ను గుర్తుపెట్టుకున్నాడు నా ముద్ర ఏదో వాడిమీద పడుంటుంది

ఓ హంతకుడు నా దగ్గరకు రావటం అనే విషయం సభ్య ప్రపంచానికి అంత ప్రాముఖ్యమైన విషయం కాకపోవచ్చుగానీ నాకు మాత్రం అదో విశేషమే!

"రా" అంటూ లోపలకు ఆహ్వానించాను

"మీరు రమ్మంటారో, పొమ్మంటారోననే అనుమానంతో నే వచ్చాను" అన్నాడు సింహం

"అలా ఎందుకనుకున్నావ్?"

"ఇప్పుడు నేను హంతకుణ్ని కదా"

కొంచెంసేపు మానడుమ నిశ్శబ్దం

"నిన్ను గురించి నేను చాలా ఊహించుకున్నాను "

"నిజమే చిన్నప్పుడు నా నాటకం చూసి మీకు చెప్పిన మాటలు నాకింకా గుర్తున్నాయి చదువుకోవటానికి ఏమైనా చేయమని చెప్పిన విషయం కూడా గుర్తుంది అప్పట్లో చదువుకుంటానని ఎదురు తిరిగాను ఇంట్లో గొడవ అయిపోయింది ఆ తర్వాతే నా జీవితంలో మార్పులు మొదలైనాయి ఆఖరుకు నేను నాలుగువేల రూపాయలు దొంగతనంగా తెచ్చినప్పుడు కూడా మీరు నన్ను హెచ్చరించారు మీ ; మాటలు నేను వినలేదు నేను నిజంగా దుర్మార్గుడ్నే అన్నా" అన్నాడు వాడి కంఠం వణికింది

క్రమంగా అది ఏడుపుగా మారింది

వాడికి ఆత్మీయుల్ని చూసిన అనుభూతి కలిగి ఉండవచ్చు.

"ఊరుకో ఊరుకో" అన్నాను

"చూడు సింహం ఏ మనిషీ దుర్మార్గుడిగానో, గొప్పవాడిగానో పుట్టడు తర్వాత వాడు పెరిగే సమాజంలో పరిస్థితులబట్టి ఏదో రకంగా తయారవుతాడు' ఆ సందర్భంలోనే వ్యక్తుల ప్రత్యేకతలుంటాయి నీకున్న అవకాశాలు చాలా తక్కువ అయినా నువ్వు ఉపయోగించుకోలేదు ఆఖరుకు ఓ హత్య చేయటానికి తయారయ్యావు అదెంతనేరమో, నువ్వెంత పతనమయ్యావో నువ్వు తెలుసుకోగలిగితే, పశ్చాత్తాపపడితే కొత్త జీవితంలోకి అడుగు పెట్టగలవు నీకో విషయం చెప్పాలి ప్రపంచంలో మహనీయులుగా పేర్కొనబడుతున్నవారు నీకంటే దారుణమైన పరిస్థితుల్లో జీవించినా దొంగతనాలూ, హత్యలూ చేయలేదు"

సింహం తలవంచుకున్నాడు.

"ఇప్పటికైనా మించిపోయిందిలేదు నువ్వు బాగా చదువుకో నువ్వు జైలు జీవితం నుండి బయటకు వచ్చేటప్పటికి నువ్వు మారిపోవాలి ప్రతిఒక్కరూ చిన్నవో, పెద్దవో నేరాలు చేస్తారు వాటని అంగీకరించటంలోనూ, సరిదిద్దుకోవటంలోనూ, గొప్పతనం ఉంది నువ్వు హత్య చేశావన్న రోజున మొదటిసారిగా నిన్ను అసహ్యించుకున్నాను దాన్ని పోగొట్టాల్సింది నువ్వే నువ్వు ఎక్కడ ఉన్నా ఓ విషయం గుర్తుపెట్టుకో నువ్వు మామూలు మనిషిని కాగలవనీ జీవితంలో నువ్వేదో సాధించగలవనీ ఆశించే వ్యక్తి ఒకడున్నాడని"

సింహం ప్రశాంతంగా వింటున్నాడు నా ప్రతి అక్షరం వాడు రికార్డ్ చేసుకుంటున్నాడని నాకు తెలుస్తూనే ఉంది. రాజీకి వాడ్ని పరిచయం చేశాను అమె కూడా వాడిపట్ల ఎంతో సానుభూతిని వ్యక్తం చేసింది ఆ రోజంతా మాతో సంతోషంగా గడిపాడు తాను నేరం చేయటం వెనక ఎలా పతనమైందీ

నర 'సింహం' కథ

వివరంగా చెప్పుకొచ్చాడు 'వెంకూ విషయం వచ్చేసరికి అప్పుడు కూడా కదిలిపోయాడు

"అన్నా. అనుబంధాలు మోసం అనుకున్నాను. కానీ స్నేహంలో కూడా మోసం ఉంటుందనుకోలేదు. వెంకూగాడు చేసిన పనికి ఆవేశంలో ఎప్పటికైనా వాడ్ని చంపాలనుకున్నాను నాకిప్పుడు అంత ఆవేశంలేదు. మనుషుల గురించి తెలుసుకుంటున్నాను ఈసారి మాత్రం ఓ హామీ ఇవ్వాలనుకుంటున్నాను నువ్వన్నట్లు నా మీద అసహ్యం కలగకపోతే నేను ఆశ్చర్య పడేవాడ్ని ప్రేమకు షరతులు లేకపోవటం మంచిదికాదు నేను నీ ప్రతి మాటా గుర్తుపెట్టుకుంటున్నాను ఇంక నా గమ్యం చదువు నేను మారటం ఏదో రోజు మారిన మనిషిగా నువ్వు ఆశించిన విధంగా కనపడటానికి ప్రయత్నిస్తాను" అన్నాడు

వాడు మాట నిలుపుకున్నాడు!

ఈ రోజు పత్రికల్లో అనేక వార్తలు చూస్తున్నాం జైలు జీవితం వారిని మార్చకపోగా మరింత రాక్షసులుగా మారుస్తున్న సంఘటనలున్నాయి

అలాంటి దుర్భర పరిస్థితుల్ని తట్టుకొని 'సింహం' సమగ్రమైన వ్యక్తిగా రూపొందే దశకు పయనించటం వ్యక్తిగతంగా నాకు సంతోషం కలిగించటమేకాదు. గర్వకారణం కూడా!

★ ★ ★ ★ ★ ★

"డాడీ... ఎవరా అంకుల్" మా పెద్దబ్బాయి అడుగుతున్నాడు

ఈ ప్రపంచంలో పడ్డాను

సింహం ఇంకా ఆదమరిచి నిద్రపోతున్నాడు

"గొడవ చెయ్యకు పద" అన్నాను ప్రక్కకు తీసుకెళ్తూ

'ఆయన నీకు బాబాయవుతాడు"

"పేరేంటి డాడీ"

"సింహం" అన్నాడు

"సింహమా?" అన్నాడు అదోరకంగా మొఖంపెట్టి

"నరసింహం సింహం అంటారులే"

"ఒహో" అన్నాడు

"అంటే మనుషుల్లో సింహంలాంటి వాడన్నమాట జనాన్ని తింటాడు"

గుమ్మంలోంచి వినపడ్డాయా మాటలు

ఉలిక్కిపడి చూశాను

సింహం అక్కడ నిలబడి ఉన్నాడు

'ఆ మొఖంలో నిష్కల్మషమైన చిరునవ్వు తప్పించి మరేం లేదు

తమ మీద తాము విమర్శలు చేసుకునేస్థాయి అందరికీ రాదు

"రా బాబూ" అంటూ పిలిచాడు

మా వాడు దగ్గరకెళ్ళాడు 'సింహం వాడ్ని ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు

★ ★ ★ ★ ★

"నువ్వు నేనూహించిన మార్గంలోకి ప్రవేశించావ్

ఈ మార్పు నన్ను చాలా ఆనందపరిచింది

ఇప్పుడు నిన్ను చూసి నేను గర్వపడుతున్నాను సింహం రాఘవయ్యగారి కుటుంబానికి నీ వల్ల జరిగిన అన్యాయం కొంతవరకైనా పూడ్చటం నీ బాధ్యత అందుకు నువ్వు పూనుకోవటం బాగుంది నువ్వెప్పుడు వచ్చినా మేం స్వాగతం చెబుతాం అన్నాను వెళ్ళేటప్పుడు

నీళ్ళునిండిన కళ్ళతో వీడ్కోలు చెప్పాడు నేనూ, రాజీ పిల్లలు చేతులూపుతుండగా సింహం విడవలేక ముందుకెళ్ళాడు.

సింహాన్ని చూస్తుంటే మరోసారి అనిపించింది తిరిగి వాడేదో సెన్సేషన్ క్రియేట్ చేస్తాడు! అయితే ఈ సారి బ్యాడ్ సెన్సేషన్ మాత్రం కాదు

అంతవరకు నేను హామీ ఇవ్వగలను!!

(అయిపోయింది)

పన్నెండుమంది అశ్వారూఢుల ప్రపంచయాత్ర


12 మంది అశ్వారూఢులు ప్రపంచ పర్యటన జరపనున్నారు. సోవియెట్ ఉత్తరాదిన గల ద్వినానదీ తీరాన ఆరంభమయ్యే యీ పర్యటన మూడేళ్ళపాటు కొనసాగుతుంది. ఈ యాత్రీకులు యూరపు, ఆసియా, అమెరికా, ఆఫ్రికాల గుండా పయనించి 1993లో తాము బయలుదేరిన చోటికి తిరిగి చేరుకుంటారు. తమ పర్యటన సందర్భంగా వారు సోవియెట్ దేశమందలి వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులు, జీవ్యావరణ మండల తీరుతెన్నులు, మూలపడిన స్మారక చిహ్నాలు, చర్చిలు, పాడుపడ్డ గ్రామాలు, అత్యంత వైవిధ్యయుత పరిస్థితులలో గుర్రాల ప్రవర్తనా సరళి, వగైరా అంశాలపై వారు అధ్యయనాలు జరుపుతారు. ఈ పర్యటనను సోవియెట్ భూగోళ శాస్త్ర అధ్యయనాల సంస్థ మరికొన్ని పరిశోధనాలయాలు, పరిశ్రమల్లు కలిసి ఏర్పాటు చేశాయి.

ఈ పర్యటనలో పాల్గొనే 24 గుర్రాలు శీతాకాల విశ్రాంతి సమయాల్లో గుర్రప్పందేలలో పాల్గొంటాయి. ఇందువల్ల లభించే ఆదాయంతో వాటి కవసరమైన మేతను కొనుగోలు చేస్తారు. ఈ సంవత్సరం హిమపాతం ఆరంభమయ్యేలోగా వీరు సోవియెట్ ఉత్తర అమెరికా ప్రాంతాలను పూర్తి చేయాలని ఉద్దేశిస్తున్నారు. వీరు తమ యాత్రనంతటిని పూర్తి నిడివి టి. వి. చిత్రంగా తీస్తారు. 1991 మేలో మంచు కరిగాక వీరి యాత్ర ఆగ్నేయ దిశగా సాగుతుంది.

కార్టూనిస్టులు



అబూ అబ్రహం



సంతకం అక్కర్లేని ఆర్టిస్ట్ 'బాపు'

మన దేశంలోని ఇంగ్లీషు మేగజైన్లలో కార్టూన్లూ- ఇల్లస్ట్రేషన్లూ వేస్తున్న ఇతర ముఖ్య కార్టూనిస్టుల్లో మేరియో మిరాండా, అబూ అబ్రహాం, ఒకప్పుడు హిందూ, పేట్రియాట్ పత్రికలలో కార్టూన్లు గీసిన ఓ వి విజయన్‌లకు అంతర్జాతీయ ఖ్యాతి కూడా వుంది. వీరు ఎన్నో విదేశీ పత్రికలకు కూడా కార్టూన్స్ ఇచ్చిన సమర్థులు

ఇంకా ఈ రంగంలోని సిద్ధహస్తులలో 'శంకర్'గా పరిచితుడైన శంకర్ పిళ్లేను గురించి ముందుగా చెప్పుకోవాలి ఈయన ప్రత్యేకంగా కార్టూన్లు, హాస్య- వ్యంగ్య రచనల కోసం 'శంకర్స్ వీక్లీ' అనే పత్రిక కూడా నడిపాడు. ఈ రంగంలో దాదాపు 40 ఏళ్లు కృషి చేసి ఎందరో కార్టూనిస్టులకు అవకాశం కల్పించినవాడు శంకర్ వేసిన సాంఘిక వాతావరణ వ్యంగ్య చిత్రాలు అనేకం కాని, రాజకీయ వ్యంగ్య చిత్రాలకూ తన పత్రికలో సముచితస్థానమే కల్పించాడు

బ్రిటిష్ అధికార్ల తర్వాత, అంతటి రాజ్యజ్ఞత ఉన్నవాళ్లు మన గాంధీ నెహ్రూలేనని శంకర్ అభిప్రాయం రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ టైంలో గాంధీగారిపై శంకర్ వేసిన కార్టూన్లు లండన్‌లో చాలా ప్రచారం పొందాయి అప్పటి ప్రముఖ రాజకీయ నాయకులందరితోనూ శంకర్‌కి మంచి స్నేహ సంబంధాలుండేవి కాని కార్టూన్‌లలో



అతడెప్పుడూ రాజీ పడడంగాని, పక్షపాత వైఖరి ప్రదర్శించడంగాని చెయలేదు. నెహ్రూను వదిలిపెట్టకుండా, ఆయన మీద శంకర్ వేసినన్ని కార్టూన్లు ఇంకెవరూ వేయలేదు

ఎమర్జెన్సీ రోజులలో శంకర్స్ వీక్లీని ఆపేస్తే (తనకు తానే) దాన్ని కొనసాగించమని ఇందిరాగాంధీ కోరారట అయినా తన నిర్ణయం మార్చుకోలేదతడు. నొప్పించే కార్టూన్లు అసలు వేయకూడదన్న సదాశయంతో, హాయిగా నవ్వుకోగలిగే కార్టూన్లే వెయ్యాలనుకొనే శంకర్ వర్క్స్ అన్నీ కళాఖండాలే!

శేషజీవితాన్ని పిల్లలతో, పిల్లల్లాగే గడిపేయాలనే అభిలాష వున్న శంకర్‌పిళ్లే, నేషనల్ ఛిల్డ్రన్స్ బుక్‌ట్రస్ట్ పేరిట బాలసాహిత్యానికి ప్రస్తుతం సేవ చేస్తున్నారు


సుప్రసిద్ధ తెలుగు వ్యంగ్య (చలన కూడా) చిత్రకారుడు 'బాపు'గారు కూడా ఒకప్పుడు శంకర్స్ వీక్లీలో బొమ్మలు గీసినవారే శంకర్స్ వీక్లీలోని బాపు వేసిన కార్టూన్‌లో ఒక రాజకీయ నాయకుడు ఎవరికో కప్ ఇస్తుంటాడు ఇద్దరూ కెమెరా కాన్షస్‌నెస్‌తో కెమెరావంకే చూస్తుంటారు దీనికి పారితోషికంగా ఓ ఆర్నెల్లపాటు వీక్లీ పంపించారట కాని బాపుగారు గీసిన పొలిటికల్ కార్టూన్లు చాలా తక్కువ గీతల్లో- రాతల్లో, రాతలేకుండా ఉత్తగీతల్లో తమ ప్రతిభ చూపిస్తున్న ప్రస్తుత కార్టూనిస్టుల గురించి కూడా ఎంతో రాయవచ్చు' కాని అసంఖ్యాకంగా వున్న కార్టూనిస్టుల గురించీ ఇల్లస్ట్రేషనిస్టుల గురించి ఒక ప్రత్యేక పుస్తకమే అవుతుంది ఆ ప్రయత్నాన్ని విరమించుకొని, వారందరినీ అభినందిస్తూ, ఈ రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా.

–బి. హెచ్. ఎస్.



'బాపు' అసంఖ్యాక కార్టూన్లలో మచ్చుకొకటిది

శంకర్ పిళ్లే పొలిటికల్ కార్టూన్



సీరియల్

సాగరమథనం

ఆడివి సూర్యకుమారి

రాత్రి 11 గం.లు కావస్తోంది. దట్టంగా ఉన్న ఆ అడవిలో ఒక మారు మూల నెగడు మండుతోంది. దాని వెలుతురులో ఆ ప్రదేశం బాగా కన్పడుతోంది. అక్కడ అనేక వాహనా లాగివున్నాయి.

అన్నీ జీపులు, లారీలు, ట్రక్కులు.

భోజనం అయ్యాక ఆ రోజటి కార్యక్రమాల్ని సమీక్షించి మర్నాటి కార్యక్రమాల్ని డిసైడ్ చేస్తాడు కర్నల్ పరంజ్యోతి. అతని అనుచరులంతా అక్కడికి చేరుకొన్నారు.

అంతా ఒక్కసారిగా "సిలన్ స్ప్రింగ్ జిందాబాద్, పరంజ్యోతి జిందాబాద్" అంటూ మూడు సార్లు అన్నాక పరంజ్యోతి చేయెత్తి ఆపమన్నట్లు సూచించాడు.

(గత సంచిక తరువాయి)

అంతా నిశ్శబ్దంగా ఉన్నారు.

ఆ అర్ధరాత్రి

అమావాస్య

ఆకాశం కాటుకనివర్షిస్తోంది.

వెలుతురులో పక్క మనిషిని గుర్తించాల్సిందే తప్ప, నల్లటి ఆ దుస్తుల్లో వారంతా చీకట్లో కొచ్చారంటే ఎవరూ కనుక్కోలేరు.

ఆ నిశీధిలో పరంజ్యోతి కంఠం ఖంగుమని మోగుతోంది.

"డియర్ ఫ్రెండ్స్, మనం ఈ అడవిలో మారుమూల క్రూర మృగాలతో సమానంగా పోరాడుతూ, క్షణ క్షణం మృత్యువు ఏ వైపు నుండి పొంచి వుందోనని పరిశీలించుకుంటూ, భార్యా పిల్లలు ఏమై పోయారో, ఎక్కడున్నారో, అసలు బతికున్నారో లేదో తెలీని స్థితిలో బతుకుతున్నాం. ఎందుకు?

ఇది మన జన్మభూమి. మన మాతృ భూమిని మనం రక్షించుకోవాలి. స్వార్థపూరితులైన కామందుల నుండి, కుటిల రాజకీయాల నుండి, సింహాళులంటూ, తమిళులంటూ, ఒకరిపై ఒకరు ద్వేషాలు పెంచుకొని, కొన్ని శతాబ్దాలుగా ఇక్కడ స్థిరపడి పోయిన రెండు తెగల ఉన్మాదులు జరిపే మారణ కాండలకు బలైపోతున్న అమాయక ప్రజలను కాపాడ్డానికే మనం జీవించి ఉన్నాం. మనం ఇలా అడవిలోకి వచ్చిన మొదటి రోజు చేసిన ప్రతిజ్ఞను అందరూ ప్రతిక్షణం పునశ్చరణ చేసుకోండి. దేశంలో అమాయక ప్రజలకు హాని జరగరాదు. అలా హాని తలపెట్టిన వాడెవడైనా సరె 24 గంటల లోపుగా వాడి చరిత్ర సమాప్తం చేయండి.

మనమంతా నిజాయితీగా ఉద్యోగాలు చేసుకుంటూ ఎవరి మానాన వాళ్ళం రాజకీయాల జోలికి పోకుండా బ్రతుకుతున్న మనల్ని కేవలం సింహళ తమిళులని, తమిళ సపోర్టర్స్ మనీ, చేయని నేరాలకి మనల్ని శిక్షించి, ఉద్యోగాల్లో నుండి తీసేసి, ఇంటరాగేషన్స్ జరిపి నానా బాధలు పెట్టి హింసించారు.

ఎయిర్‌ఫోర్స్, పోలీసు, నావీ, ప్లానింగ్ మొదలైన శాఖల్లోని కొందరు ఆఫీసర్లను అనుమానించి, అరెస్ట్ చేసి, కనీసం వాళ్ళు చెప్పేదైనా విన్పించుకోక చిత్రహింసలపాల్చేశారు. ఎందరో

ఇంతవరకూ సాగిన కథ-5: శ్రీలంక ఉగ్రవాదులను అరికట్టడంలో తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చి స్వదేశం తిరిగివెళ్తున్న భారత శాంతి సేనకు వీడ్కోలిచ్చేందుకు వచ్చిన ముగ్గురు అధికారులు దుండగుల బుల్లెట్లకు బలిఅవుతారు. జాఫ్నా ప్రాంతంలో శాంతిని నెలకొల్పిన ఎ.ఎస్.పి. ఉగ్రవాదుల తూటాలకు నేలకొరుగుతాడు. ట్రింకోమలిలో శక్తి సేవాగ్రామం నడుపుతుంటుంది. ఈ సేవాగ్రామం సమీపంలోవున్న బౌద్ధారామం ప్రమాదానికి కారకుడిగా అనుమానించి సమరసింహని పోలీసులు అరెస్టు చేస్తారు.

ఉరేశారు. అలా బాధింపబడ్డ వాళ్ళల్లో కొందరు తప్పించుకొని బైటపడ్డారు. మీలో చాలామంది అలా వచ్చిన వాళ్ళే. మిరు బ్రతికుంది లేనిదీ మి భార్యా పిల్లలకి తెలీదు. ఇంత దుస్థితిలో మనం ఉంటూ కూడా దేశక్షేమం, ప్రజా క్షేమం



సాగర మథనం

ప్రశ్నావళి:

రచయిత్రి జవాబులు

శ్రీలంకలో ప్రస్తుత రాజకీయ పరిణామాల మీద, జాతి విద్వేషాలమీద పాఠకులు అడిగే ప్రశ్నలకు రచయిత్రి శ్రీమతి అడివి సూర్యకుమారి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో జవాబులు యిస్తారు. పాఠకులు తమ ప్రశ్నలను కార్డుమీద వ్రాసి -

"సాగర మథనం ప్రశ్నావళి", ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3 అన్న చిరునామాకు పంపాలి: వ్యక్తిగత ప్రశ్నలు, చొప్పదంటు ప్రశ్నలు వద్దని మనవి.

- ఎడిటర్



కోరుతుంటే ప్రభుత్వం.. మనకి టెర్రరిస్టులని పేరు పెట్టి ఎవరో చేస్తున్న ఘాతుకాల్ని మన నెత్తికి రుద్దుతోంది. ఆ నేరాలు చేస్తుందెవరో మనం తెలుసుకోవాలి.

నిజానికి తమిళ సింహళ సమస్య పరిష్కారం తేయదల్చుకుంటే అది ప్రభుత్వానికి అరపూటలో పని. కాని కొన్ని దుష్ట శక్తులు అడ్డుపడుతున్నాయి. భారత్, యునైటెడ్ స్టేట్స్, ఆస్ట్రేలియా, కెనడా మొదలైన దేశాల్లో కేంద్ర ప్రభుత్వం అధికార వికేంద్రీకరణ చేసి పరిపాలన సాగిస్తోంది. రెవెన్యూ కలెక్షన్, ఫారెస్ట్స్, స్కూల్స్, కోర్ట్స్, వెల్ఫేర్ యాక్టివిటీస్ (సంక్షేమ కార్యక్రమాలు) డీసెంట్రలైజ్ చేయబడ్డ ఆ యూనిట్స్ పరిపాలనా పరిధిలోకొస్తాయి. కేంద్రప్రభుత్వం కేవలం విదేశీ వ్యవహారాలు, అంతర్జాతీయ వ్యాపారం, రక్షణ, కరెన్సీ, పన్నులు, ఇమిగ్రేషన్, ప్రాథమిక హక్కుల పరిరక్షణ మొదలైన శాఖలు మాత్రం నిర్వహిస్తుంది. రాష్ట్రాలకి స్వయం పరిపాలనా ప్రతిపత్తి ఉంటుంది. ఎవరెన్నుకోబడితే వాళ్లే ఆ యూనిట్‌కి లేదా ఆ రాష్ట్రానికి ప్రతినిధై పరిపాలన సాగిస్తారు. అప్పుడసలు ఈ సమస్యలెందుకుంటాయి!

అవన్నీ చాలా పెద్ద దేశాలు. శ్రీలంక చాలా చిన్నది కదా. అడిగారొకరు.

'అమలు చేయటం ఇంకా తేలిక. స్విట్జర్లాండు కంటే మనదేశం ఏమి చిన్నది కాదు కదా!' భారత్‌లో ఎన్నో జాతుల వాళ్లు నివసిస్తున్నారు.

సాగర మథనం

మరెన్నో మతాలవారు, ఇంకెన్నో భాషలు మాట్లాడే వారు, రకరకాల శీతోష్ణస్థితులున్నాయి. అయినా వారిలో ఎంతో సామరస్యం వుంది. భిన్నత్వంలో ఏకత్వం వుంది. కేవలం రెండు జాతుల వాళ్లం మనం కలిసి ఉండలేక పోతున్నామంటే ఎంత సిగ్గులేని తనం! ఈ సిస్టమ్ వాళ్ల దేశంలోనే విజయవంతం కాగా లేంది మనక్కాదా! మనం యథాతథంగా దాన్ని అమలు జరపాల్సిన అవసరం లేకపోయినా అవసరమైన మార్పులు చేసుకుని ఈ సిస్టమ్ ద్వారా పొందవచ్చు'. అన్నారు కర్నల్.

ఇంతలో ఏదో జీప్ వస్తున్న చప్పుడు. కర్నల్, మిగతా అందరి దృష్టి అటు తిరిగింది.

జీప్ వచ్చి ఆగింది.

ఆగీ ఆగటంతో డ్రైవింగ్ సీటులో ఉన్నతను దిగి వస్తూనే కర్నల్‌కి విష్ చేసి 'సార్! శక్తి సేవాగ్రామంని ప్రజా విముక్తి సమూహాలు ఎటాక్ చేశారట. పెద్ద గొడవే అవుతోందిట'.

కర్నల్ నోట్లోని పైప్ జారి పడబోయింది.

'వ్వాట్! నువ్వు.... నువ్వు సరిగా విన్నావా? అది సేవాగ్రామం. వాళ్లతో.... మైగాడ్.... అంతా ఆడపిల్లలే కదూ!'

'ఔను సార్'

'క్విక్. త్వరగా ఏంలో పదిమంది ఫైటర్లని వెళ్లి ఆడపిల్లల్ని రక్షించండి. వాళ్లంతా మనవాళ్లు. మన దేశపు స్త్రీలు. కాపాడుకోవటం మన తక్షణ కర్తవ్యం. వెళ్లండి. వెళ్లండి. త్వరగా, వాళ్లకే హాని జరక్కముందే చేరుకోండి... ఏం జరిగిందీ నాకు వెంటనే ఒకళ్లొచ్చి చెప్పండి.'

'ఎస్. సర్' అంటూనే పదిమంది గబగబ రెండు జీపుల్లో వెళ్లిపోయారు.

కర్నల్ ఉపన్యాసం మధ్యలోనే ఆగిపోయింది. ఆయన అశాంతిగా చేతులు వెనక్కి కట్టుకొని అటు ఇటు తిరగసాగాడక్కడే.

కూర్చున్న వారిలో నుండి జయసూర్య లేచాడు. కర్నల్ దగ్గరగా వచ్చి 'కర్నల్. ఈ ఎడ్వర్‌టైజ్‌మెంటు చూశారా! శక్తి సేవాగ్రాం వారిది. వాళ్లకి సేవా భావం, మంచితనం కల డాక్టరు కావాలిట. నేను వెళ్దామనుకుంటున్నాను. నాకెందుకో మొదటి నుండి ఈ సేవాగ్రాం మీద సదభిప్రాయంలేదు. వీళ్లేదో విదేశీ గూఢచారులన్న అనుమానం వుంది. దాన్ని బలపరుస్తూ ఇప్పుడు పి.వి.పి. వాళ్ల దాడి కూడా జరిగింది. నేను అక్కడికి వెళ్తాను కర్నల్'.

కర్నల్ డాక్టర్ భుజం తట్టి నవ్వి 'నువ్వు సేవాభావంతో అక్కడికి డాక్టరుగా వెళతానంటే కాదనను, కానీ... అదేదో విదేశీ గూఢాచారి సంస్థ అనుకోనక్కర్లేదు. అది నడుపుతోంది శక్తి అని నలంద యూనివర్శిటీ స్టూడెంట్. చాకులాంటమ్మాయి. గుండె ధైర్యం, తెగింపు, తెగువ, యుక్తి,

తెలివితేటలలో ఆ పిల్ల కాపిత్నే సాటి ఆమె సార్థక నామధేయురాలు. ఆ అమ్మాయి మీద నాకు భరోసా వుంది కాని' మిగతా ఆడపిల్లలంతా శక్తిలాంటివాళ్ళు కాదు వెళ్ళిందేమో స్త్రీజా విముక్తి మనుషులు వాళ్ళకేమి అన్యాయం జరగలేదు గదా!శక్తి ఒక్కర్తి అందరిని ఎలా ఎదిరిస్తుంది?

ఆయన ఆలోచనలు మాటలు మళ్ళీ సేవాగ్రాం కొచ్చిన ఆపద' గురించే వస్తున్నాయి.

అక్కడ కూర్చున్న వాళ్ళు కొంచెం ఆశ్చర్యంగా ఆయనకేసి చూస్తున్నారు

ఏదో ఓ అనాధ బాలికల శరణాలయంపై ఈయనకింత ఆసక్తి ఏమిటి?

కర్నల్ వెంటనే తనని తాను నిలువరించుకుంటూ "డాక్టర్, మీరు వెంటనే వెళ్ళండి అది నిజంగా సేవాగ్రాం అయితే మీరు సాయం చేయండి కాదూ అది గూఢాచారి సంస్థే అయితే ఎప్పటి విషయాలప్పుడు మాకు అంద చేస్తుండండి. నువ్వక్కడ ఉండటం వలన ఇతర విశేషాలు కూడా సేకరించొచ్చు నీ ప్రొఫెషనలో నిన్నెవ్వరూ అనుమానించరు మీరిప్పుడే సిటీకెళ్ళిపోండి విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్' అన్నాడు కర్నల్.

డాక్టర్ జయసూర్య డెన్ లోపలి కెళ్ళాడు పది నిముషాల తర్వాత అతనో సూట్‌కేసు, మెడికల్ కిట్‌తో బైటికొచ్చాడు.

కర్నల్ దూరంగా కూర్చున్న ఓ యువకుణ్ణి చూసి 'కైలాష్! డాక్టర్ని ఫారెస్ట్ కవతల దించిరా' అన్నాడు.

కైలాష్ వెళ్ళి జీపులో కూర్చున్నాడు

డాక్టర్ అక్కడ కూర్చున్న అందరికీ చెయ్యి ఊపుతూ 'గుడ్‌బై ఫ్రెండ్స్' అన్నాడు.

'లక్కీ ఫెలో!' అన్నారు గుంపులో నుండి

డాక్టరు చిరునవ్వుతో వెళ్ళి జీప్‌లో కూర్చున్నాడు జీప్ వేగంగా కదిలింది

అంత వేగంగానూ కర్నల్ మెదడు పని చేస్తోంది

మర్నాడు ఉదయం తొమ్మిది దాటుతుండగా జయసూర్య తన సూట్‌కేస్ పుచ్చుకొని సేవాగ్రాం కొచ్చాడు తీతూ అతణ్ని చూస్తూనే 'ఎవరు కావాలి సర్!' అడిగాడు

'ఇక్కడ 'శక్తి' అనే ఆవిడ ఉన్నారా! డాక్టర్ కావాలని అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చారు కదా' అన్నాడు

'మీరు డాక్టరా సర్!'

'ఔను'

'అయితే రండి సర్ అక్క హాస్పిటల్‌లో వుంది' అంటూ డాక్టర్ని సేవాగ్రాం పక్కనున్న హాస్పిటల్ బిల్డింగ్‌లోకి తీసికెళ్ళాడు తీతూ

రామేశ్వరం నుండి తను తెప్పించుకొన్న పరికరాలని లిస్టుని సరిచూసుకొంటోంది శక్తి

'అక్కా! డాక్టరు గారొచ్చారు' అన్నాడు తీతూ

శక్తి వెనక్కి తిరిగి అక్కడ నిలబడ్డ జయసూర్యని చూసి 'నమస్తే- రండి అలా కూర్చోండి' అంది అక్కడే వున్న కుర్చీ చూపుతూ.

జయసూర్య కుర్చీలో కూర్చుని, సూట్‌కేసు తెరిచి తన సర్టిఫికెట్స్ ఉన్న ఫైల్ ఆమెకందించాడు.

"నా పేరు జయసూర్య. జాఫ్నాలో ఉంటాను. మీ ఎడ్వర్‌టైజ్‌మెంటు నిన్ననే చూశాను. అప్లికేషన్ పంపటం మీరు ఇంటర్వ్యూకి రమ్మని లెటర్ వ్రాయటం ఇదంతా ఆలస్యం ఎందుకని నేనే బైలుదేరి వచ్చేశాను పోతే నా క్వాలిఫికేషన్స్ అవి మీరు ముఖ్యంగా అడిగిన నా కాండక్టు సర్టిఫికెట్టు ఫైల్లోనే వుంది తర్వాత నా గురించి- మీరుద్యోగం యిస్తే సిన్సియర్‌గా పనిచేస్తాను అంతేగాదు నాకెవరూ లేరు. మీరుండమంటే ఈ హాస్పిటల్‌లోనే ఉండిపోతాను అంటే మీ సేవాగ్రాంలో నేనూ మెంబర్నే అనుకోవాలి. కాని మీ సేవాగ్రాం కేవలం ఆడవాళ్ళకి, పిల్లలకి, వృద్ధులకి పరిమితం అని విన్నాను. మరీ ' అని ఆగాడు

శక్తి చిన్నగానవ్వి 'మీరుబుద్ధిగావుంటే ఇక్కడే వుండొచ్చు జీతం కోసం పని చేస్తున్నట్లుగా గాకుండా, మీలో సేవాభావం వుండాలి'.

'ఆ విషయంలో మీరు నిస్సంకోచంగా వుండొచ్చు'. అన్నాడు జయసూర్య

'ఆ! ఇవన్నీ నేను ఆర్డర్ చేసి తెప్పించిన ఎక్విప్‌మెంట్స్ చూసుకోండి.. ఇంకా మీకేం కావాలో లిస్టు రాసివ్వండి తెప్పిస్తాను. ఒక్కసారి హాస్పిటల్ అంతా చూద్దురు గాని పదండి' అంది లేస్తూ



ఆయనే ఒక "జ్ఞానపీఠం"

ప్రతిభా వ్యుత్పత్తులు రెండూ ఆయనకి రెండు కనులు- కనుకనే డా నారాయణాచార్యుల వారు సరస్వతీ పుత్రుని గా సార్థక బిరుదాంకితుడైనారు పది భాషలను పదివ్రేళ్ల మీద నాట్యమాడించిన దిట్ట పుట్టపర్తి వారు సంగీతం- నాట్యం కూడా అభ్యసించి అనితర సాధ్యమైన సాహితీ శిఖరాగ్రాన 150 గ్రంథాల కీర్తి కిరీటం ధరించి కూర్చున్నారు వారిని సత్కరించటమే తమ మహాభాగ్యంగా భావించే వారే కాని రెండు వందలకు పైగా సన్మానా లందుకున్న నారాయణాచార్యుల వారికి యిది పెద్ద సత్కారం అనిపించగల సన్మానమే లేదు సంస్కృతం మీద బాల్యం నుంచే అధికారం సంపాదించిన వారి బాల్యం నాటి రచనలే పాఠ్యగ్రంథా లవటమే గాక- విద్యార్థిగా తన పెనుగొండలక్ష్మి ని తానే సమాధాన పత్రాలలో సాక్షాత్కరింప జేసుకోడం అరుదైన అంశమని సాహితీవేత్త లంతా యిప్పటికి అబ్బురంగా చెప్పుకుంటారు మహనీయుడు 'శివతాండవం' రచన ద్వారా- ఒక సాహితీ విరాట్ స్వరూపాన్ని తరతరాల పాఠకుల కోసం ఆవిష్కరించాడు డా పుట్టపర్తి వారి నిరంతర నిర్విరామ కృషిలో వోలలాడిన 'సరస్వతీ మాత' సెప్టెంబర్ నెల మొదటి రోజున- కడుపు శోకంతో రోదించింది డా నారాయణాచార్యుల వారు ప్రాచీన ఆధునిక ధోరణులను సమన్వయం చేసిన దొడ్డ శక్తి సంస్కృత తెలుగు భాషలలోనే గాక మళయాళం యింగ్లీషు భాషలలో కూడా వారి రచనలు అనువాదాలు పీఠాధిపతుల మన్నన లందుకున్నాయి నారాయణాచార్యుల వారు భౌతికంగా లేరు కాని వారి శివతాండవం' మాత్రం ఆచంద్రార్కం- నిలుస్తుంది ఇటు వంటి మహాపురుషులు ఎప్పుడో గాని యీ భూమ్మీద జన్మించరు- వారు తెనుగువాడు కావడమే మనం చేసుకున్న పుణ్యం- పద్మశ్రీ కళాప్రపూర్ణ సరస్వతీ పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు గారి కుటుంబం దు ఖాన్ని ఆంధ్రసాహితీ లోకమంతా పంచుకుంటున్నది-

సాగర మథనం

శక్తి

నా సర్టిఫికెట్స్ సరిగ్గా చూడలేదు మీరు

చూశాను అయినా నాక్కావల్సింది నిజాయితీగా వృత్తి నిప్రాణంగా భావించి పనిచేసే వ్యక్తి సర్టిఫికెట్స్ కాదు

థాంక్స్ మీ నమ్మకాన్ని వమ్ము చేయను నా శాయశక్తులా కృషి చేస్తాను అన్నాడు అతనూ లేచి

శక్తి అతనూ హాస్పిటల్ అంతా తిరిగి చూశారు శక్తి అతణ్ణి సేవాగ్రాంకి కూడా తీసికెళ్లి చూపించింది

అక్కడ ఆడపిల్లలు వారి పని తీరు ఆ పనిపిల్లలు వృద్ధులు గాయపడిన వాళ్లు జబ్బుపడ్డ వాళ్లని అందరినీ చూశాడు

జబ్బు మనుషులని గాయాలు తగిలిన వాళ్లని అప్పటికప్పుడు హాస్పటల్‌కి చేర్చారు ఆ క్షణం నుండి అతని డ్యూటీ ప్రారంభమైంది

శక్తి తన గది పక్కనున్న గదిలోకి దారితీసింది అక్కడ మంచంలో ఓ స్త్రీ పడుకొని వుంది

ఆమె కళ్లు తెరిచి పైకి చూస్తోంది ఆ చూపు అలాగే వుంది జుట్టు విరబోసుకొని వుంది వయసు 35 40కి మధ్య వుంటుంది వాడిన మందారపువ్వులా వుందామె డాక్టర్ ఆమె వైపు పరీక్షగా చూశాడు

ఈమె ఇలా ఎంత కాలం నుండి వుంది? అని శక్తి నడుగుతూనే-

ఆమె పల్స్ చూడ్డానికి చెయ్యి పట్టుకున్నాడు చటుక్కున కళ్లు తిప్పి చంపేస్తాను నన్ను తాకావంటే జాగ్రత్త పో ఇక్కణ్ణుంచి అని అరిచింది

ఆ తర్వాత బిగ్గరగా ఏడ్చి నా పాపనేం చేయకు నీకు దణ్ణం పెడతాను అంటూ రోదించసాగింది

అతనికర్థమైంది ఆమె పరిస్థితి

ఆమెనలా చూస్తుండగానే డాక్టర్ కనుబొమలు ముడిపడ్డాయి

(ఇంకా వుంది)

నిన్న పెళ్ళి


ఉత్పల వరద రాజు

పైకి మా నాన్న యేమీ అనకపోయినా, లోలోపల యేదో మథన పడుతున్నట్లు అని పించింది.

ఒకరోజు నేను యింట్లోకి వస్తుండగా నౌకరుతో "ఏరా వెంకాయ్! ప్రేమించటం తప్పు అని నేను అనను. కాని అందులో తనేమిటి? తన జీవితం యేమిటి అన్న ముందు చూపు వుండాలి. వాళ్ళు చూస్తే అంతగా స్థితిమంతులు- కానట్టుంది. పిల్ల సౌందర్య రాశే కాని మనకూ కాస్త అంతస్తు వుంది గదా" అంటున్నాడు

ఆయన భావం నాకు అర్థమయింది. ఆ సంభాషణ ముగిశాక నేను యింట్లోకి వచ్చాను. యీ విషయంపై మా నాన్న తిరిగి ప్రస్తావించలేదు. వాస్తవానికి మామూలు సందర్భాలలో ఆడవాళ్ళు కనపరిచే హావభావాలు, సిగ్గుతో ముఖం కంది పోవటం, అనవసరంగా పైట సవరించు కోవటం లాంటి గమ్మత్తులు ...నా చేయటం నాకు కనిపించలేదు. ...చ్ఛమయిన మల్లెపువ్వు లాంటి మాధవి. పొందిక, నిదానం.... గుడ్ గర్ల్.

ఒక రోజు మా నాన్న మాధవిని, ఆమె తల్లి శమంతను బంగళా అంతా తిప్పి చూపించాడు. మా నాన్న ముచ్చటపడే





జీవితం

గడిచింది నిన్న
నడుస్తున్నది నేడు
ముందున్నది భవితవ్యం!
యీ మూడింటితో
ముడి వడింది జీవితం
ఆశ నిరాశల జీవనం!
అంతులేని సంద్రపు పయనం!
నావికుడిలా సాగించాలి జీవనయానం!

—కంకటి శంకర్‌రావు



నాన్న పెళ్ళి

చిత్రాలను; పూల మొక్కల్ని, అభిరుచుల్ని మాధవి ప్రశంసించింది.

మా నాన్న ధోరణి వింతగా అనిపించింది.

పదే పదే శమంతతో మాట్లాడడం కనిపించింది. ఆమెకు, తనకు యేదో సన్నిహిత సంబంధం వున్నట్లు ఫీలవటం, ఆమె విషయంలో క్యూరియాసిటీ చూపించటం నాకు యిబ్బందిగా వుంది

ఒక రోజు "కిరణ్" పిలిచాడు మా నాన్న.

ఆఫీసు ఫైలు చూసుకుంటూ తలెత్తి "ఏం నాన్నా" అన్నాను సౌమ్యంగా. ఎదురుగా కూర్చుంటూ, ఏదో చెప్పటానికి బిడియ పడుతున్నట్లున్నాడు.

"ఏమిటి డాడి?" ఆఫీసు ఫైలు మూసి ఆయన ముఖంలోకి చూశాను.

"మాధవిని ప్రేమించావా?" ఆయన ప్రశ్న.

నేను షాక్ అయ్యాను. వూహించని ప్రశ్న యిది.

"ఎందుకలా అనుకున్నారు? అనవసరంగా మీ రేదో వూహించు కున్నట్లున్నారు. ఆ అమ్మాయి ఒక మంచి స్నేహితురాలు అంత వరకే, ప్రేమ కాదు. యిప్పట్లో నేను పెళ్ళి చేసుకోవాలని కూడా అనుకోవటం లేదు" అన్నాను.

ఆయన ముఖం వికసించటం స్పష్టంగా కనిపించింది.

నవ్వుతూ వెళ్ళిపోయారు.

నేను ఆలోచనలో పడ్డాను. యీయన ఉద్దేశం ఏమయి వుంటుంది? ఎందుకు యిలా అడిగినట్లు? శమంతతో సంబంధం కల్పించు కుంటున్నాడా?

వూహించటానికి చిరాకుగా వుంది. మా నాన్న ప్రవర్తన కంటె శమంత విషయంలో తీవ్రమయిన అసహ్యం కలిగింది. పెళ్ళీడుకు వచ్చిన కూతురు వుంటే శమంతకు యిదేం పని. యీ వయసులో అక్రమ సంబంధమా?

శమంతను మందలిస్తే....!

ఏమని మందలించాలి?

పోని మా నాన్ననే అడిగివేస్తే

సమాధానం ఎలా వుంటుంది?

ఒక రోజు వుదయం మాధవి వచ్చింది "గుడ్ మార్నింగ్"

"గుడ్ మార్నింగ్... కూర్చో మాధవి" అన్నాను.

ఆమెలో యేవిధ మయిన మార్పు లేదు. అప్పుడు ఎలా వుందో, యిప్పుడూ అలాగే వుంది.

"ఏమిటీ యిలా వచ్చావ్?"

"యీ వేళ మా యింటికి పెళ్ళి చూపులకు పెళ్ళి వారు వస్తున్నారు."

"ఎవరికి పెళ్ళి?"

పక పక నవ్వింది "మా అమ్మకి అనుకున్నారా? నాకే.... మీరు తప్పక రావాలి... మీ డాడి వస్తారనుకో" అంది.

—అంటే మాధవికి కూడా యీ విషయం తెలుసు అన్నమాట... ఛీ....ఛీ.... ఎందుకో నా చుట్టూ వున్న మనుష్యులంటే నాకు అసహ్యం కలిగింది.

మాధవి యింటికి పెళ్ళి వారొచ్చారు.

మాటల సందర్భంలో పెళ్ళి చూపులకి వచ్చిన వారిలో ఒకరు నన్ను "మాధవి మీ కేమవుతుంది?" అడిగాడు.

"దూరపు బంధువు... సోదరి అవుతుం దన్నాను"

పెళ్ళి కొడుకు అందంగా వున్నాడు. మాధవికి తగిన వాడు అనుకున్నాను. మాధవి క్కూడా అతను నచ్చాడు.

లాంఛనాల విషయంలో మా నాన్న స్వంతంగా తన యిష్ట ప్రకారం చెప్పాడు. అంతే కాదు, మాధవి తన కూతురని, ఆ యింటి బాధ్యత తనదే నని స్పష్టంగా చెప్పాడు.

నా తలలో నరాలన్నీ చిక్కడి పోయాయి.

యిక అక్కడ నిలబడ లేక వచ్చేశాను.

ఒక గంట తరువాత మా నాన్న నా గదిలోకి వచ్చాడు.

"కిరణ్. . ఉగాది నాడు కావాలని చేదు తింటాం. సైన్స్ రీత్యా ఆరోగ్యం కోసం, మరొకటి పండుగ సంబరం."

నేను ఆయన ముఖంలోకి చూశాను.

ఆయన తల దించుకున్నాడు.

"బ్లైండ్ సెంటి మెంట్స్, సమాజం కోసమో, సాంప్రదాయం కోసమో ఏర్పరచు కోవటం జరుగుతుంది. కాని మనసుకు ఆనందాన్ని యిచ్చే కొన్ని సెంటి మెంట్స్‌ను అతిక్రమించవలసి వుంటుంది.... పెళ్ళి అయితే నీవు ఒక యింటి వాడివవుతావ్, నేను మిగిలి పోతాను. మాధవి ఒక యింటిలో యిల్లాలవుతుంది కాబట్టి శమంత మిగిలి పోతుంది.... మేము మంచి స్నేహితులుగా ఒకే యింటిలో వుండాలను కుంటున్నాము. శమంతకు నాకు శరీర వాంఛలు లేవు.... యీ వయసులో హాస్యాస్పదం కూడా. మాకు ఆ లంబన కావాలి. అందుకే..." యింకా చెప్ప లేక పోతున్నాను.

నేను నవ్వాను. ఆయన ఆవేదన అర్థం చేసుకో గలను. ఆలోచించ గలను. "విష్ యు బెస్ట్ ఆఫ్ లక్ డాడి" అన్నాను.

●

పుస్తకాల పేజీ

చినబాబు

నాటిక రచన : శ్రీ ఎ. లక్ష్మీనారాయణ, వెల : 3 రూ. ప్రతులకు : శ్రీ ఆలూరు లక్ష్మీనారాయణ, ఎం.ఏ., సూపర్నెంట్, జిల్లా ప్రజాపరిషత్ ఆఫీసు, గుంటూరు-522004.

జమీందారు కోట

"ఈ కోటలన్నీ కూలి పోతాయి. ఈ తెల్లవారికి ఏదోనాడు ఇక్కడ నీళ్ళు కూడా పుట్ట . నీకేదైనా జరిగితే కృష్ణా! వీరంతా బూడిదై పోతారు" అంటూ ఆవేశంతో, దుఃఖంతో కిష్టయ్యా తల్లి యిచ్చిన శాపం తగిలి మేజర్ నాయుడు వంశానికి చివరికి మిగిలింది ఒక థియేటర్ కట్టుకొనే స్థలం మాత్రమే.

మేజర్ నాయుడు తన భవనాల చుట్టూ నిర్మించుకొన్న గట్టి ప్రహరీనే జమీందారు కోటగా, అక్కడ దెయ్యాలు తిరుగు తుంటాయనేది ఆస్తిని కాపాడుకో డానికి అల్లిన కట్టు కథ అని ప్రజలు దానిని ఆక్రమించి నిరూపించటం బాగుంది. జిజ్ఞాసువులు కోటలు, గుహలు సునిశితంగా పరిశీలించాలని పి. చంద్రశేఖర అజాద్ కోరిక అమ్మ ప్రచురణల 104 పుటలు గల ద్వితీయ పుస్తకం యిది. జమీందారుకోట" వెల: 8-00 రూ.లు.

★ షిరసం కథలు

విశాఖపట్నం పిప్ యార్డ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో వెలువడిన కథల సంపుటి. పుటలు: 155, వెల పదిహేను రూపాయలు, ప్రతులకు: పిప్‌యార్డ్ రచయితల సంఘం, గాంధీగ్రామ్ (పోస్టు), విశాఖపట్నం-5

సుందరి యింట్లో సందడి

(హాస్య నాటిక) రచన: అన్నెపు పరశురామ్‌పాత్రో, పుటలు: 41, వెల: ఐదు రూపాయలు, ప్రతులకు: అన్నెపు పరశురామ్‌పాత్రో, కనిమెట్ట-532402 (శ్రీకాకుళం జిల్లా)

వేశ్యాజీవితం యితివృత్తంగా హాస్యనాటిక రూపొందింపబడింది.

★ కళ్యాణరాఘవము

రచయిత: చిలుకమర్తి రామానుజాచార్యులు, పుటలు. 50, వెల: ఐదు, ప్రతులకు: పింగళి- కాటూరి సాహిత్యపీఠం, కేరాఫ్ మాధవి ప్రింటర్స్, కుత్బిగూడ, హైదరాబాద్- 500027.

★ లైఫ్ పార్ట్‌నర్

రచయిత: కొణిపాకం లింగన్న, పుటలు: 162, వెల: ఇరువది అయిదు రూపాయలు, ప్రతులకు: 'సాహితీ క్షేత్రం', వళ్లియప్పనగర్, చిత్తూరు-2

★ రేపటి వేకువకోసం...

కవితా సంపుటి. రచన: కృష్ణస్వామి, పుటలు: 40, వెల: ఎనిమిది రూపాయలు, ప్రతులకు: శ్రీమతి ఎం. కృష్ణకుమారి, కేరాఫ్ కె హరిహరస్వామి యిల్లు, కాలేజీ రోడ్, అమలాపురం-533201 (తూర్పు గోదావరిజిల్లా)

★ యోగమార్గం

సమగ్ర యోగ విజ్ఞాన పత్రిక గౌరవ సంపాదకులు: శ్రీ శార్వరి, సంవత్సరం చందా: 40 రూపాయలు, ప్రతులకు: మాస్టర్ సి. వి. వి. యోగా స్కూల్, 1-1-581, గాంధీనగర్, హైదరాబాద్-500380.

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

న్యాయం-చట్టం

"దివ్య ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక చాలా బాగుంది. పాఠకులే సెక్స్ కథలు కావాలంటున్నారా? అనే శీర్షికలో నన్ను పాఠకులకు పరిచయం చేసిన ఆంధ్రపత్రికకు నేనెంతో ఋణపడి యున్నాను. "న్యాయం- చట్టం" శీర్షిక వల్ల చాలా సందేహాలు తీరుతున్నాయి. కొత్త పాఠకులకు ఆంధ్రపత్రిక చోటు యిస్తుందనడంలో సందేహంలేదు."

- యర్రా శ్రీనివాసరావు (ఋషి)
పాలకొల్లు

ధన్యవాదాలు

31-8-90 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కథల కాణాచి 1957 ఉగాది సంచికలోని "కాలచక్రం నిలిచింది" అందించి కీ. శే. శ్రీ బుచ్చిబాబు గార్ని మరోసారి పాఠకలోకంలో బ్రతికించారు. ఇందుకు మీకెంతో ధన్యవాదాలు. ఇకపోతే ఆరిపాక సూరిబాబు గారి ద్వారా మధ్యలోనే రాలిపోయిన వెండితెర బంగారు తార "కాంచనమాల"ను మరోసారి ప్రేక్షకలోకంలో బ్రతికించారు. ఇందుకు మీకు మరోమారు నా హార్దికాభినందనలు.

- తురగా సీతారామయ్య,
దానవాయిపేట

కాంచనమాల

కాంచనమాలను గురించిన శ్రీ సూరిబాబుగారి వ్యాసం అలనాటి అందాల తార విశేషాలు అద్భుతంగా వివరించింది. ఆమె గురించి మరి కొన్ని విశేషాలు వ్రాస్తున్నాను.

"కాంచనమాల పాడుతుంది; చక్కగా పాడుతుంది. ఆ పాటకు చెవులు గింగురుమనవు. నిద్ర కూడా రాదు. కాంచనమాల నటిస్తుంది. భావ పూరితంగా నటిస్తుంది. అయినా తన నటన తనకే తృప్తి కలిగించలేదన్నట్టు కనిపిస్తుంది. ఆమె రబ్బరుబంతి. క్రిందికి కొట్టాలంటే పైకి ఎగురుతూంది. ఆమే నా అభిమాన తార" అన్నారు శ్రీ చక్రపాణి. "నల్లవాడే గొల్ల పిల్లవాడే, కల్లగాదే, వానివల్లో జిక్కితినే" అనే మాలపిల్ల లోని పాట (ఆమె పాడినది) అశేష ప్రేక్షక హృదయాల్ని అయస్కాంతంగా ఆకర్షించింది. ఆమె పేరుతో చీరలు, రవికెలు, విక్రయించే ఆచారం కూడా తొలిసారిగా బజారులో మొదలిడింది. ప్రప్రథమంగా 1941లో ఆంధ్రపత్రిక నిర్వహించిన ఫిలిం బ్యాలెట్‌లో ఉత్తమ నటిగా ఆమెను ఆంధ్ర ప్రేక్షకులు ఎన్నుకొన్నారు. అది ఎంతటి ప్రజాభిమానమో?!! చిత్ర నిర్మాణ సమయంలో ఆమెకు, చిత్ర నిర్మాత శ్రీ వాసన్‌కూ మధ్య వైషమ్యాలు పెరిగి ఇద్దరూ న్యాయస్థానాలకు వెళ్లిన కారణంగా ఆ వేదనతో ఆమెకు మతి భ్రమించింది. కారణంగా 1942 నుండి 1963 (నర్తనశాల) వరకూ ఆమె ముఖానికి రంగు పూయలేదు. మామూలు మనిషి కాలేదు. ఆనాడు తెలుగు చిత్రసీమలో ఆమె గ్రీటో గార్బోలా ప్రకాశించింది. ఆమె పరిశ్రమలో వున్నన్ని రోజులూ నిప్పువంటి మనిషి అని పేరు తెచ్చుకొంది. అటువంటి మహోజ్జ్వల తార నభూతో నభవిష్యతి.

- బి. ఆర్. మూర్తి (బందరు)

వూబి

24-8-90 సంచికలో "రిజర్వేషన వ్యతిరేకోద్యమ ఉధృతి" అంటూ సాహసోపేతంగా వెలువర్చిన మీ సంపాదకీయం, ప్రభుత్వ- ప్రతిపక్ష- ప్రజానీకానికి గుణపాఠంగా వుంది. స్వాతంత్ర్యం లభించి, ఐదవ దశాబ్దం నడుస్తున్నా- ఇంకా- కుల- మతాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న మనదేశం ఏ నాటికైనా అభివృద్ధిని సాధిస్తుందా? ప్రగతి పథంలో పయనిస్తుందా? సామాన్యుని మనుగడ సక్రమంగా సాగుతుందా? అంటూ ఎవరు ప్రశ్నించినా జవాబు దొరకదు.

ఎం. ఎ. రావు
ఖరగ్‌పూర్ (ప.బెం.)

ఆణిముత్యం

బంగారు తార కాంచనమాల గురించి విని వున్నాం. కాని ఆమె మోహన చిత్రం యిన్నాళ్ళికి చూశాం. అపూర్వమైన ఆణిముత్యంను యీనాటి తరానికి తెలిపిన మీకు ఎంతయినా కృతజ్ఞతలు. అలాగే కథల కాణాచిలో 1957 ఉగాది సంచికలోని బుచ్చిబాబు గారి కాలచక్రం నిలిచింది పునర్ముద్రించడం కూడా! రావిపల్లి నారాయణరావు గారి 'జోరీగ' ముగింపులో ఓ నగ్నసత్యం వెలికి చూపిన తీరు బాగుంది.

-ఎస్. ఇందిరాదేవి, తుని.

